THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) - MADRAS.

12 పేజీలు వెల 2 అణాలు. హోలీ 0-2-4.

ఆంధ్రపత్రిక

విజయ
ఉగాది
శుభాభివందనములు

Regd. No. M. 1118 సంపుటం 39. సంచిక 341 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. 318493 సోమవారము 16-3-1953

విజయ లక్ష్మి

శ్రీ కన్నెకంటి వీరభద్రాచార్యులు

౧

క్రతువుల్ - శీలముల్ - మహోద్యమ కళాకళ్యాణముల్ - పాడి పం
టలు. యోగ్యంబులు - భోగభాగ్యములు - నానా నూనసౌభాగ్యముల్
పలరాపుల్ - జలదాసు లొప్ప దయల్ - ప్రత్యక్షమై సాక్షిపై
వెలుపుం గుల్కెండి తల్లి: మా విజయలక్ష్మి: వీక జోహారుపుర్

౨

మలయాళీ స్వమవర్ధభారలితు మమ్మా: శివ సంగ్రామ పీ
మలలో సిద్ధిలు వాయి: తెంచెదరు సమ్యక్ స్వాతంత్ర్య సిద్ధాంతరే
ఖలతో నిల్పుము భారతావనిని - దీక్షాదీక్షపై యుక్తిలా
జలముం గూర్పుము: విశ్వశాంతి నెలకొల్పగా - సర్వరంగమ్ములన్

౩

కలసమ్మా! తెలుగమ్మలో కుదుర గంగావాహినుల్ పండరం
బులతో నిండిన పండురేగడి పొలంబుల్ - మూడుపూ లాయుతా
యలుగాయించి ఫలప్రపద్మనమును జేయుంగల్గు భాగ్యంబు నీ
దయవలా మాకు లభించుగాక - సుమ పూజాద్రవ్యమున్ గాంచుమా:

౪

[illegible]

౫

[illegible]

విజయ వినోద పంచాంగ శ్రవణం

శ్రీ దాసు వామనరావు

విజయవర్ష ఫలితప్రసంగకలిత వినోద భరిత పంచాంగ శ్రవణము, ఆంధ్ర జన హర్షకారణమై, సర్వజన సంశయ నివారణమై, భాషారాష్ట్ర నిర్మాణ ప్రతివాద హృదయ విదారణమై, విజయతోరణమై, జయశంకణ నిక్వణమై, ఆంధ్రమహీమండల బహుకాయకల్ప లక్ష్మణరూపలక్షణంబా నింబకుసుమ ప్రతింబిత సుదిభిక్ష ణమై, పొట్టి శ్రీరాములతో మంత్రయుతి రక్షణమై, క్షణ మైన ఉగాది ఫల మచ్చుపడంగ జాపు. నిఖిలాంధ్రులు మెచ్చినమెచ్చు లిచ్చుటకై.

విజయ సంవత్సరంతో ప్రారంభమైన "వి"కారములు కొన్ని యీ విజయ సంవత్సరాంతమువరకు విడ వాడక విధిగా నంటాడుచుండగలవను విశేషం ఆరంభవిషయంగా ఆంధ్ర పంచాంగంలో వివరంగా విశదమవుతోంది. "విజయ నామ" - "విశాఖ [illegible]

[illegible]

న్నవారికే గాని ప్రజలకు కాదు.

ఆంధ్రకౌరవం యీ సంవత్సరం మంచీ కావ్యధోరణిలో నుంచి కార్య ధోరణిలోనికి దిగవలసి వస్తుంది.

ఆంధ్రవిజయ విలాసం అనే ప్రబంధమును ప్రశస్తంగా వ్రాయించి "ఆంధ్ర ప్రశస్తిని" విస్తరింప జేస్తారు. (ఆయాస్థానాలకు అష్టదిగ్గజాలు తయారవుతాయిగాని ఈ విసుపలకు మేలిపిట్ట తాహాతు ఆంధ్రప్రభుత్వానికి లేక బలివాద పోరాదు కోటానికి నిరంతకలుగా నే వి చి చి [illegible]

పెట్టవలెనంటుంది. అష్టావకవులకు కవులు [illegible] కితాబు లివ్వడమే సాధ్యమవుతుందిగాని సువర్ణదానం సుసాధ్యం కాదు. కవులకుకూడా కాంచన దానాలు చేసే పతకంలో కల్ల. దుకాణాలు తెరువవలసి వస్తుందని వాంఛా సిద్ధాంతి గణితంవల్ల విదితం అవుతోంది.)

ఈ సంవత్సరము ప్రకాశమానుడైన సూర్యుడు అర్ధాధిపతియైనందున ధరలు పెరుగును. అమ్మేవారికి ఆనందం.

అమ్మబాబో! అనేవారికి విచారం. అశేషవస్తువులకు విశేషంగా విలువ హెచ్చుటవల్ల, ఆంధ్రులకు కూడా విలువ హెచ్చునని నిశ్చయమవుతోంది. ఆంధ్రులమాట అరణ్యరోదనం అనే ప్రచారంపోయి, ఆంధ్రులమాటఆకాశవాణి అవుతుంది. కనుక యికముందు ఆంధ్రులు ఏది పల్కినా వారి వాణి నిర్భయంగా ప్రకాశంగా పలుకు తుంది.

ఈ సంవత్సరము చంద్రుడే రాజు. చంద్రుడే మంత్రి. చంద్రుణ్ని ఆశ్రయించినవారికి అమావాస్యకు పౌర్ణమికి [illegible]

(4 వ పేజీ చూడుడు)

కుసుమసంపుల్ల నవ్య వసంతం.

శుభాకాంక్షలు

శ్రీ పాతాళభేది సుబ్రహ్మణ్యకవి

శ్లో॥ విజయరథ సారథి శ్రీ
విజయాబ్దే సర్వభక్త లోకానాం
విజయం దదాతు సర్వత్ర
ప్రజాయమాన భూరికరుణయా దృష్ట్యా॥

ఉగాది సందేశం

"శ్రీ అత్తలూరి వీరభద్రరావు"

'విజయ' నామ సంవత్సరం
విస్తవాభి వందనములతో
స్వాగతమిస్తూంది!
స్వాతంత్ర్య సమరయాగం!
సవ్యాంధ్ర ప్రజానీకం!

కలగన్నాం ఆశలనెన్నో
గడిపేశాం కరువులనెన్నో
బలిచేశాం సోదర శ్రేణి
చవిచూచాం సమస్యలెన్నో
గడచిన 'నందన' వర్షంలో!

బహుకాల సమరఫలితం
కలలుగన్న అమరస్వర్గం
దరిజేరనున్న దడిగో
చిరవాంఛితాంధ్రరాష్ట్రం
వెలిగించు ఆంధ్రతేజం!

వసంతం

శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి

కొమ్మలపైనను కోవరి దల్లిరి ముద్దు
లొలుకు వసంతాలు పులకరింప!
లేనె వసంతాల లేటజల్లిరి వన
ప్రియులను ఎంతో కవ్వించివాంచి!
పూబోడులకు గుండెపై బోసినారు వసం
తాలు రంగుల సరసముబ్బ!
విసిగించి పోసిరి ప్రేమ వసంతాలు
చిగురు చిన్నారిపై వగరుపొంగ!
మధుర కోమల కాంతిసమ్మద పదాల
పథములకో రథమెక్కెనో ప్రణయ దేవి!
ఈ వసంత మహోత్సవ భావరక్తి
రండురండోయి సఖులు కైదండలూని!!
లతలకు పూలను అతికించి రెవ్వరో
గట్టిపట్టునుబట్టి కదలి రాక!
పూలకు భ్రమరులకో పొత్తు గల్పిరదేరో
గడియ సేపైనను విడువకుండు
భ్రమరులకుకో గీతలకును ఏ బంధమో
వినుగక పాడును మధుర వీణ!
గీతాలకుకో భావజాతికి జతయేమొ
తెగ పంపు లేకుండ లేసెగుడియు!
ఈ యభేదసంబంధా లపెట్టినగునో
తీగె కదలింప దొంకయు సాగి కదలు!
ఈ మహాచిత్రి సిద్ధాంతమేమొయేమొ
ప్రకృతి మూలాలపై విన్న సుప్రణయకిరణమొ!
మనకై మొగ్గలు విచ్చి కల్లోలములు జెప్ప
మదన సుకీపతి హృదయముననుము
చింత చిగుర్లలో దేపులించి ముఖాలు

[4 వ పేజీ చూడుడు]

ఉగాది ప్రశ్నలు

"శ్రీ చదలవాడ"

౧

విజయుడన: శాస్త్రిరినామా!
"విజయ" వర్షం మొచ్చిందంటి
[illegible]

తెలుగు ఉగాది

"గోపీనాథ్"

[illegible]

(4-వ పేజీ చూడుడు)

కల్లికోట కాలేజి రెండవ లాటరీ

మా ఏజెంట్లు ఎక్కువగా కోరుటచే, ఈ లాటరీయొక్క ముగింపు తేదీ 7-6-53 వరకుపొడిగింపబడినది మరియు 31-6-53 తేదీని లాటరీ తీయుదురు. కనుక ఏజెంట్లందరును ఎక్కువగా టిక్కెట్లు అమ్ముటకు ప్రయత్నించవలెను. ఇందుకుగాను క్రొత్త ఏజెంట్లనుకూడ నియమించెదరు. వలయువారు దరఖాస్తు చేసుకొనవచ్చును. వారు ఈదిగువవిరునామాకు వ్రాయవలెను.

ప్రిన్సిపాల్,
కల్లికోటకాలేజి, బరంపురం, గంజాం.

— పెద్దకథ — సీరియల్ —

చంద్రిక

— శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం —

ప్రొంగలి నాటను చూడవలసిన తీర్థాలలో పేట తిరణాల గొప్పది. ఆవూరు పెద్ద క్షేత్రమేమీ కాదు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయం మాత్రం వుంది. చిన్నది. షష్ఠికి మాత్రం వాళ్ళింతా స్వామి దర్శనార్థం విరిగారు. ఆది యంనుండి సంప్రదాయపు స్నానాదులు, దర్శనాలు, పూజలు సంతర్పణలు, ఇతోధికంగా వుంటాయి. అక్కడ ప్రత్యేకత నాటిరాత్రి జరిగే ఉత్సవం. దానిలో బాణాసంచా కాలుపు. ఇసుక వేస్తే రాలకుండా జనం మూగుతారు ముందు కాలుపు చూడ్డానికి. ప్రత్యేకం దీనికి ఏటా నాలుగు వేల రూపాయలదాకా ఖర్చు పెడతారు. నేను ఎక్కడున్నా సుబ్బారాయుడు షష్ఠికి మాత్రం కనీసం రాత్రి వేళకైనా అక్కడికి చేరుకుంటాను.

మేం భోజనాలు ముగించుకుని ఎనిమిదింటికిబయలుదేరాం. పేటచేరుకునే సరికి తొమ్మిదయింది. దారిపొడుగునా పోటాపోటీని తెగులు తొక్కే సవారీబళ్ళ హుషారు, కుర్రకారు సైకిలు అదలింపులు, కోడెదూడల హుటాహుటలు చురుకుగా సాగాయి. పొలిమేరలోనికి అడుగుపెట్టేసరికి ఎక్కడ చూసినాబళ్ళే, పొలాల నిండుగా విప్పేసి మందుకుండు పొనూను ప్రేలుడుకు పాడలిపోకుండా ఎడ్ల జతలను తల్లితాళ్ళతో పోలు గ్రలకు బిగించి కట్టేశారు. వొక్క బండి దగ్గరైనా కాపలా అన్నదిలేదు. తీర్థం మూడా లన్న ఉత్సాహంలో దొంగతనం మాట సూడా మరిచిపోవాలి అధవా ఎవడైనా ఆ తెల్వంవాడు బయలు దేరితే పక్కలెగరేసుకుంటూ కొన్ని, పాడుతూ కొన్ని గుండెల విలుచుకుని పరుగులెత్తుకొచ్చిన గిత్తలు తాపీగా పరకలు నములుతున్నాయి. పెందలకడనే బయలుదేరి పెన్నదిగా చేరుకున్న పెద్ద యెద్దు సాఫీగా పడుకుని నెమరేసుకుంటున్నాయి. మోటబళ్ళు, నాటుబళ్ళు, గూడుబళ్ళు, వొట్టిబళ్ళు, సవారీ బళ్ళు అన్నీ బళ్ళే ఎటుచూచినా-

బండి దింపిన మరుక్షణంలో దానిలోని జనం అంతా వలదప్పించుకున్న పావురాలవలె క్రుటిలో మాయమై జనప్రవాహంలో లీనమయ్యారు. నా మటుక్కు నేను వొంటిగాడైపోయాను. విలాయి క్రరబుడ్డి పెట్టుకురులలో క్రొత్త తాటియాకుల పాకలలో దుకాణాల దగ్గరనుండి తీర్థంలో ప్రతి వింతను చూసుకుంటూ సంపులుసంపులుగావున్న ప్రజను త్రోసుకుంటూ ముందుకు పోవడానికి ప్రయత్నించాను. అంతా జనమే - చాలామంది అలగాజనం. ఆడ, మగ, క్రిందుమీదు తెలీకుండా వొకళ్ళనొకళ్ళు వొరుసుకు పోతున్నారు త్రొక్కిసలాటవరి నీరువలె. జాతి, మత, వర్ణ, వర్గ వైషమ్యాలను మరిచిపోయిన మనుష్య సముదాయం. ఖర్జూరపుపండు ముద్ద వద్దమూగి చేరాలతో కొనుక్కుంటున్న పనిలేలు కొందరూ వాళ్ళ చుట్టూచేరి వొలికేక లేస్తూ తిరిగే తాలుకొక్కే యువకులు కొందరూ - కాఫీ హోటళ్ళనిండా జనమే. రంగుల రాట్నం దగ్గర ఇరవై నాలుగు గంటలూ దొమ్మీయే. మా తీర్థాలలో ఆదొక వినోదం తెగియెగబడుతారు రాట్నం ఎక్కడానికి. గిరగిర తిరుగుతూంటే రంగురంగుల చీరకొంగుల హాయిగ్లు గిలిగింతలు పెట్టే కలకల నవ్వుల చిమ్ము తెలుసు పడుచుల సొబగులు, పూవుల చుట్టూ తిరుగుతూ రొదచేసే దండుకుమ్మెదల రోదల జస్తి తెచ్చే పురుషకంఠాలకలకలం-ఈ వినోదాన్ని చూసి విసుపోతూ విసుగు అనేది మరిచిపోయి ఆ రాత్రిలో దీన్ని చూపించే విలాయి క్రరలూ సైత కర్త పర్వంగా కొత్త స్తాయి.

ఇంతలోనే వొక మూలనుంచి తాశాలచప్పుడు "కాశీపట్నం చూడరబాబూ! గంగానదినీ చూడరబాబూ" అంటూ బండిలోలుకొస్తాను చలనచిత్ర ప్రదర్శకుడు. రోజూ సినిమాలు చూస్తున్నా ఈ చిత్రానికి తీర్థాంలో గిరాకీని తగ్గించేరుగారు మన తెలుగుప్రజ. గొంతు తెంపులు చాలుగా పాగిపోయివుండాలి మూకేవాడికి. తాళాలు మ్రోగిస్తూ ప్రదర్శిస్తూనే వుంటాడు వచ్చే పోయేవారికి తెలికొక అర్థకాపాళ్యాన పుచ్చుకుంటూ. పక్కెలు అమ్మే వాళ్ళు, గాలిపూలవర్తకులు, పేలిపోయిన వద్దు బుడగల్ని లెక్కించుకుండా కొల్లి పెలున్ని వింటి వింటి ఆకాశాలలో దూసికొట్టి తెగబ్రాలిపోయే వాళ్ళు ఆటూ యిటూ రాత్రీ పగలూ తిడ్డా నాయిగానే వుంటారు. ఇంకొక ప్రక్క సంబరువెందలనాడు పిప్పా వాయిస్తుంటారు. వాటికి పోటీగా ఎదురుగానే మూడుముక్కల ఆటవాడు సిద్ధం "కొయ్ రాజా! కొయ్-కొయ్ లక్కీ-ఛాన్స్" అంటూ చెవికోసిన మేకలాగ అరుస్తుంటాడు.

మందుకాల్చే సమయం కొవచ్చింది. జనంలో అలజడి అధికమైంది. నలుమూలలనుండి నిర్దిష్ట స్థలానికి చేరుకుంటున్నారు. వలయుల దిండిపోయేవంటి కొండలు తీరిన కొడుకు కొలుస్తున్నారు. సెంటరు పువ్వులు ప్రారంభించారు. చివాలున అన్నివస్ఫులింగాలను ఇద జల్లుకుంటూ నక్షత్ర మండలానికి హుటాహుటిని యెగబ్రాకి అమాంతంగా గుండెలవియించే ధ్వనితో పేలి పగిలిపోయి పువ్వులను రాలుస్తున్నాయి. ఓహో! ఏం పువ్వులు! రంగురంగులపూలు. వైఢూర్యాలలా మెరిసేటి ముత్యాలను పేసలుగా చల్లుతున్నాయి జనాలపై. ప్రజాపల్లవ నుండి హర్షం మిన్నుముట్టుతూంది. బయలుదేరే ప్రతిమతాబా చివాలున పైకెగస్తూ తిరిగి మా దృక్కులను లాక్కుంటూ నక్షత్రాలమధ్య నభోమండలంలో కథాని కాలిమ్ఫులింగం వలె విచ్చిన్నతాల మణిప్రకృతులను మిరిమిరిగా ఆకర్షిస్తూ, ప్రదర్శిస్తూ జిలుగుజాడలు వెళ్ళిపోతాంది. పువ్వులూ ముత్యాలేనా? రకరకాల బొట్లు. వాటిలో పనివాడు యేలా పొదిగి కూర్చాడో-రంగురంగుల - ముత్యాల తర్వాతి బొమ్మలు బయలుదేరడం ఆ కొల్పులలో ఇంకొక ప్రత్యేకత. చిమ్మచీకటి ఆవరించిన నూన్యాకాశంలో వెలుగులు చల్లుతూ క్రిందికి జారిపోడుగులు. గొడుగులు వేసుకొని నృత్యం చేసే దొరలూ దొరసానులూ - విటిటూర్పు ఆంగ్రులలో వొక తెగను చెందినవర్ణానికి పుట్టుకలో అబ్బినకళ. పూర్వ కాలంనుండి జమీందారులు పోషించే వారు దీన్ని. కాలగర్భంలోపడి ధూపదీప నైవేద్యాలను మరచి కొనరాకుండాపోతూంది.

కొల్పులలో మార్పులెన్ని గాని బుట్టలు కాగితపు మనిషిలో క్రొవ్వొత్తి వెలిగించి తిమాసాగా నిలపెట్టి పొగను పూరించి పెద్ద బెల్లూనును తయారుచేసి ఆకాశంలోకి వదిలిపెడితే తేలియాడుతూపోతుంది. ఈలచెట్లు, సుదర్శన చక్రాలు, బొబ్బిలికోట, లంకాపురి-బొబ్బిలికోటలో ప్రథమ ఘట్టం ఆభరయ్యింది. జనంలో సద్దుమణిగింది. మళ్ళీ విడిపోతున్నారు. నేను యింకొకచోటికి దారితీస్తూంటే మా వూరునుండి వచ్చిన చారిజను డొక డు కనుపించాడు. కృపాదాసు అని పేరెట్టుకున్నాడు మతం మార్చుకుని. వాడి అసలు పేరు వీరేసు. "బాబుగారు తమరుగూడా వచ్చారు తీర్థానికి" అన్నాడు. "జొనురా" జేబులో చెయ్యి పెట్టి నాలుగణాలుతీసి వాడికిస్తూ "పిల్లలను విమన్నా కొనిపెట్టుకుపో" అంటూ "ఇంకా ఎవరెవరు వచ్చారురా?" అని ప్రశ్నించాను.

కృపాదాసు వంగి నమస్కరిస్తూ ఆ డబ్బులు అప్యాయనంగా అందుకున్నాడు. "మనూరువాళ్ళంతా వచ్చారండి. ప్రక్క పూళ్ళ వాళ్ళుగూడా మనోళ్ళమట్టాలూ" అంటూంటే నాకు చంద్రి గుర్తుకు వచ్చి దానిమాట అడిగాను. "అదీ వచ్చిందండి. తండ్రిని వొదిలేసిన కాడనుంచీ కింగారంటో దానిపాటు బాగా నేవుండండి. పెళ్లి చేసుకుంది గూడా" అంటున్నాడు. "అహో-అలాగా? చంద్రి పెళ్లి చేసుకున్నదీ? అయితే మళ్ళీ మనవూరు రాలేదేంరా?" నాప్రశ్న. "వాడూటం చేతమదికి కోపమొస్తుందిగాని మనవూరిలో అంతా మర్యాదస్తులూ, పెద్దకాపులూ వుండగా చంద్రిలాంటి వాళ్ళకి ఎలా అడుగడుతుందండి?" తొరత్వంగా హేళనగా నాలుగు ముక్కలు మిమరి బడిలో పెట్టుకున్న కృపాదాసు విమర్శనాడు నవ్వు పుట్టించింది. సెమ్మదిగా వాడ్లజనంలో నుండి మళ్ళించి చెరువుగట్టువారన వున్న రావిచెట్టుక్రిందికి తీసుకెళ్ళి మాట్ చెట్టే జరిగినసంగతులు అడిగాను. ఊళ్లో అభాయిత్యాలూ, చంద్రికలానికి సంబంధించిన ఘట్టాలు విన వేడుక పుట్టింది. నా ఉత్సుకతను గ్రహించి కృపాదాసు నిర్భయంగా చెప్పసాగాడు.

"అయ్యా! తమతోంట్లనగా, పెద్దలనగా గొప్పవారి బిడ్డలుగనుక వింటే సినా చెల్లుతుంది. అజేదూ అలగా జనం కొనియండి. - వొడ్డికిమళ్ళించి రెక్కలు విరిచికట్టి నేరం చేసినా చెయ్యకపోయినా వేళె తొక్క తీలుస్తారు. మా మూరాలింటే మూరాజువుండేడు. పరిగదా - గొడ్డును మోదినట్లు బాదుతూ రావంటే "అయ్యో" అనేఅయ్యగాలైనా కనబడరు. విహాపనూ లెందుకని చంద్రికా ముప్పయిరూపాయలు జరిమానా? తొంగుసరాగాలకు రమ్మన్నాంగదా-రాలేదు దీనికింత పొగరా? అది అబద్ధం సాక్ష్యం యిచ్చినవాడి నాటల్లానమ్మి ప్రాణం పెద్దలు అది ప్రాణం విడిచేటట్టు చేశారు. ఇది చాలా అన్యాయం." అన్నాడు సద్దికంఠంతో.

"కులం తక్కువైనా, కూలిమనిషైనా ఆడదాన్ని-సిగ్గుతో వచ్చిపోయేదాన్ని-పెద్దమనుషులవాడు అలాచించక-అర్ధరాత్రివేళ పడికిడికి దిలిచి తిరుపు పరిష్కరిస్తామని దాన్ని బట్టుకు ఆటులాగి ఇటులాగి - ముఖంమీద, వొంటిమీద పైకైసి - పకపకలు నికవికలతో దాన్ని వదుచాలు చెయ్యడం న్యాయమేనా?" అంటున్న కృపాదాసుతో "నిజమేరాఆర్లీ! రోజులు ఏమీ బాగులేవు, పేదవానికి పెద్దలౌరున్నారు ప్రతినాన్యా" అని వోదార్చ ప్రయత్నిస్తూంటే "చాల్లెండి. మేమా కొంకెం ఇవాచా జెప్పటూ వున్న వాళ్ళమే మూనా ఛిలాలు వికేంతో నాకా అంతే. మా వర్ణంలో ఎవరికైనా మనోకరు కన్నెత్తిచూస్తే పూరుకుంటారా? చెప్పచ్చుకుకొడితేరు.. మరి మా ఆడాళ్ళు అలా కొడితే ఏమవుతుంది? చేసింది తప్పయినప్పుడు శిక్షపడినందుకు పౌరుషం ఎందుకు రావాలండి? తగవునాడు చంద్రిని యీడ్చుకెళతానని బయలుదేరిన పెద్దమనిషి గౌరవం ఎంతకాలమూ నిలచింది దానిచేతిలో-" కృపాదాసుని ఆత్రుతతో ప్రశ్నించాడు. "ఏం-ఏంజరిగిందేమిటి?" "చాలా గ్రంథంవుంది లెండి. కావాలని కేపటికి కలుపుతికుతీసుకెళ్ళాడు తిరుగునుమ్మ కొప్పుదనానికని. ప్రొద్దోయిందాకా నడుము వెత్తనీకండా పనిచేయించుకున్నాడు తినయిచ్చే నాలుగేసిఅణాల డబ్బులికి, "చంటిపిల్లలు పాలకేడుస్తా" రని మూలముందలు గోలపెడితే పంజచీకటి సమీపించేవేళకు మళ్ళించాడు, దారిలో చంద్రి వెనకనే బయలుదేరాడు నెరాకోరాలు మొదలేసి. దానికి వొళ్ళు రిమ్మెత్తింది. ఆసలే నల్లత్రాచులాంటిది. దానిముజా ఇంకా ఆ బాబుకు ఉచితగ్గలేదు. హాలాలు దాటి పుంతలను నడుస్తూ పరాకుగా వున్నట్లు సెమ్మదిగా నటిస్తూ కాలితో దాని మెత్తని పాదం మట్టాడు. తోకత్రొక్కిన త్రాచువలె వెనక్కి తిరిగి చేతిలోని దబ్బుమీద ఒక్క వేసింది. కూలిజనం అప్పటికే చాలా దూరమయ్యారు. చెంపపెట్టుతో గూబ తేడుమకుంటూ చోరికలుగట్టిన బుగ్గలు నిమురుకుంటూ నిర్ఘాంతపోయాడు. వెంటనే ఈ గాయించి వొక్క గంటలో కంచెదాక మాలపల్లెలో పడింది "నీకూ లెంత పస్వంతిపోరా వెధవా" అని చీవాట్లు పెట్టి. ఆనాటినుండి కారాలు మిరియాలు నూరుతున్న ఆసామీకి నాటికి నేటికి-ఆతిగవునాడు దొరికింది అవకాశం. చంద్రముఖంలోనికి, పచ్చిమాదిక్కి లైటు వేసి "మాడుసానా! ఆ సుందరాంగి ముఖారవిందం". అని ఎటకారం ఆడేదుట పెద్దకాపుతో యీ చెంపపెట్టు చిన్న చిన్న కాపు, అది వొప్పేసుకుంది గనక మెంచచ్చినట్టు తక్కిన పేనులవలె ఊరుకోక తిప్పింది గాదు. లేకపోతే ఈపాటికి యెన్ని గొడవలు జరిగిపోయేవో." కృపాదాసు తుది వాక్యం నన్ను మళ్ళీ ఆలోచనలోకి పడ్రోసింది. చంద్రి అమాయకత్వం నన్ను కోయడం మొదలు పెట్టింది గుండెలో. నేను దాన్ని వెంటాడకపోయినా బాపుంబేది. అంత గుండె నిబ్బరంగల చంద్రి "నేనేమీ ఎరగను" అంటే గొడవే వుండేదికాదు. అక్కే-అదేలా పడుతుంటుంది? అలగా జనం అంతా ఒకటి, ఊరంతా వొకటి, నేనునిలబడిన చీవాట్లు పెట్టేముగా దూకి అలాంటప్పుడు అబద్ధాలవల్ల దాని పైకోపం అధికంకావడమే జరుగుతుంది. ఇంతటి పౌరుషమూ, సౌశీల్యమూ నిండివున్న చంద్రిలో నిజాయితీ గూడా పొందుపరచుకువుంటుంది. పూవునకు తావి అబ్బినట్లు.

"మరొకటి మనవిచేస్తా. మరో గొప్పోరి అబ్బాయి వొకాయనట! ఎవరోగానీ మహానుభావుడు. "సందిటపట్టుకుని చంద్రిని వాటేసుకువస్తా" నని కేరాటుట. తర్వాతి తెలిసింది ఆయనబాగుగా తిన్నరకమేనని-గొడవకు నాలుగు రోజులక్రితమే సంజచీకటిలో అతిగాకు మిరపతోటలోంచి యింటికి వస్తున్నాట్ట. చంద్రి బయటకువెళ్లి మళ్లీ వస్తూంది. చీకటిగదా-చుట్టూ ఎవరూ లేరనుకుని, హీనజాతి, వొంటరి అనేలోకువతో, తాను చేసేది నీచపుపని, మూర్ఖత్వం, పశుత్వం, టుచ్చం, అని ఆలోచించక వెనుకపాటున పిల్లిలాగ చప్పుడు చేయకుండావచ్చి రెండు చేతులతోనూ అమాంతంగా చంద్రిని వీపుదగ్గరనుండి ఆనుకుని గట్టిగా పొదవి పట్టుకున్నాడు. గుండె ఝల్లుమంది కూలికూతురికి. రెండోదారి కనబడలేదు. "నాన్నగారూ-వొదులుండి మీ పెద్దింటోరికిది మరియాదగాదు" అని ప్రతిమాలింది. ఆ పసువు వింటేగా? ఉచ్చనీచాలు తెలీనివాడు. ఏదో ఉలడం మొదలెట్టాడు మైకంలో. ఆ పిచ్చివిమదోన్మాదాన్ని ఒదులుద్దామని చంద్రి తనచేతిలో దుక్కలాగవున్న పెద్ద యిత్తడి చెంబును కొక్కిలోలది. పైకెత్తి రెండు చేతులతోనూ బలంగా పట్టుకుని వొక్కటే మొత్తు మొగంమీద మొత్తే సరికి ఎదుటి మనిషికి కళతిలు సగిలి కళ్లు చీకట్లు గమ్మి చీకట్లో వాళ్లు విరిగి చదికిలబడ్డాడు-ఆ అవకాశంతో నిలువెల్లా ముండిపోయి మూడురోజులు దాకా నుదుటిమీద బొప్పివుంటే అడిగినవాళ్లతో "చీకట్లో చేవట్లూ ఘుమ్మ చెట్టు తిగిలింద" ని నాడు చెప్పుకున్నాడు. మేమూ నిజమే వనుకున్నాం. నాలుగోనాటిరాత్రి మాలపల్లి పెద్దలదగ్గర చంద్రి ఫిర్యాదు చేసేదాకా. ఆపెద్దగారు నేను చేసేక్కాయ దొంగిలించిందని చంద్రిని వాటేసుకుని రచ్చపు లాక్కుపోదామని బయలుదేరాడు.

ఇంకెందుకండీ-"చెక్కలు విరిచి బండికెక్కట్టి వొళ్ళు చీరంద్రా" అని ఆ రాత్రి కిసడిరాం బలికిన కాపుగారి చిన్నకొడుకు చంద్రి వెంటబడితే నే గాదండి గూడెంలో తురాయిపెట్టుకు రెక్కలు విరిచికట్టి తావకొట్టడానికి సిద్ధమైతే ఆ కాపుగారు అర్ధరాత్రివేళ మా పెద్దలను బతిమాలుకుని పాలిక రూపాయలు జరిమానా కొట్టించి "రెండోకంటివాడికి తెలీనీకండిరా" అని కోపాకుని తీసుకెళ్లాడు. ఆ డబ్బులో నేనాదండి బాయుకోసెట్టు లేలపులూ, కమ్మలూ కొన్నాను మా పెద్దలు." అని కృపాదాసు చెబుతోంటే నాలో చంద్రి స్పష్టంగా మెలసింది.

ఆంకొన్ని కాలుస్తారని గోల
(4 వ పేజీ చూడుడు)

పురుషుడు స్త్రీగామారిన విచిత్రగాథ

మిస్ క్రిస్టినీ జార్గిన్సన్ స్వీయచరిత్ర

1952 డిసెంబరు 1 వ తేదీ కోపెన్‌హాగన్ నగరంలోవున్న రిగ్స్ హాస్పిటల్ లో పక్కమీద పడుకుని, నా చరిత్రను నేనే విస్తువాతో ఆలోచిస్తున్నాను.

ఒకటి రెండు వారాల్లో హాస్పిటల్ నుంచి విడుదలై, మా యింటికి (న్యూయార్క్) తిరిగి వెళ్ళవలసిన రోజయివుంది. నా తల్లిదండ్రులు తమ రెండోకొడుకు పుత్రునకు దూరుగా, 26 సంవత్సరాల వయసుగల కుమార్తెను నన్ను ఏ విధంగా స్వీకరిస్తారో అని ఆశ్చర్యపడుతున్నాను. ఒకే ఒక మగబిడ్డగా తాము ఎంతో ఆప్యాయంగా పెంచుకున్న ఆ కుమారుడు శాశ్వతంగా అదృశ్యమై ఆస్థానే యీ ఆడపిల్లను నేను తయారైకూర్చుంటిని.

మగవాయుడు జార్జిగా బతికటం దుర్భరమై, 1950 లో నేను డెన్మార్క్ చేరుకున్నాను.

ఇప్పుడు, రెండు సంవత్సరాలపాటు, హార్మోన్-శాస్త్ర చికిత్సల అనంతరం, మగవాడుగా కనుపిస్తూవుండే నేను, సంపూర్ణంగా స్త్రీగా మారిపోయాను.

చిత్రతీరిని నా వ్యక్తిత్వాన్ని ఇలా మార్చివేసిన ప్రతిభావంతుల నామధేయాలు యిక్కడ ఉగ్గడించటం అప్రస్తుతం కాదనుకుంటాను. వారు: డాక్టర్ క్రిస్టియన్ హాంబర్గర్ (హార్మోన్ స్పెషలిస్టు), డాక్టర్ జార్జ్ స్టరూప్ (మానసిక చికిత్సా ప్రవీణులు) ప్రొఫెసర్ డాహర్ ఐవర్‌సన్, డాక్టర్ పాల్ ఫాగ్ అండర్‌సన్ (ప్లాస్టిక్ సర్జన్స్) అలా ఆలోచించుతూ పడుకున్నాను. దాదాపు 10 గంటలు కావస్తోంది. ఇంతలోనే ఒక అమ్మాయి లోపలికి వచ్చి, ఒక టెలిగ్రాం చేతికిచ్చింది. ఇంటికాడ మా కుటుంబంలో యెవరికినా యేదేనా ప్రమాదం సంభవించిందేమోనని కలవరపడ్డాను. టెలిగ్రాం విప్పి చూసేసరికి మరింత మతిపోయింది. క్రిస్ టెలిగ్రాం; నా రహస్యమంతా అమెరికాలో పత్రికల కెక్కిపోయినట్టు వార్త. 'స్త్రీగా మారిపోయిన మాజీసైనికుడు' వగైరా బ్రాతురమాలా శీర్షికలలో,అమెరికా పత్రికలన్నీ నాచరిత్రతో భోరుకాలిగిపోతున్నయ్.

చూస్తుండగానే యీకల్లోలం మరింతజోరైంది. అట్లాంటిక్ మహాసముద్రంమీదుగా ఎగిరివచ్చి యిక్కడ హాస్పిటల్‌లోవున్న నా నెత్తిమీద రంతమీదరంతి కురిసిపోతున్నయ్. 'మంచి ముద్దులగుమ్మవయ్యావా?' రాత్రివేళ పైజామాలు తొడుక్కుంటున్నావా?-గౌను వేసుకు పడుకుంటున్నావా?' ఈరకంగా ఊవచ్చే ప్రశ్నలన్నీ నూటికి 90 పాళ్లు కృతిమించిన అసభ్యధోరణిలో వున్నయ్. తరువాత మరికొన్ని ప్రశ్నలు రాసాగినై: నాలాగే స్త్రీపురుషుడూ కాని అస్తవ్యస్తావస్థలోవుండి వ్యాకులపడుతున్న వారు కొందరు ఈవిషయాన్ని సమగ్రంగా తెలుసుకోవాలని ఆశించారు. ఈదుర్గాన తాముమన్న దుస్థితిలో నుంచి బయటపడటానికి మార్గమేదేనా దొరుకుతుందేమోనని వారిఆశ. అందుచేత నాపరజాతుగాధ జగత్తుకు వెల్లడికావలసిన అవసరం వున్నదిని గుర్తించాను. ఈకథలో కొంతమంది వ్యక్తులపేరులూ, ప్రదేశాల పేరులూ కొంత మార్చి చేయవలసి వచ్చింది. యథాతథంగా వారి పేరులు ఉల్లేఖించితే, ఆయా మిత్రులకు కొంత చిక్కుగా వుండవచ్చు.

నేను 1926 సంవత్సరం మే 30 వ తేదీన జన్మించాను. నేను పుట్టినప్పుడు నా లైంగిక వ్యక్తిత్వంలో తేడా వున్నట్లు యెవరూ యేమీ గుర్తించలేదు. నా తల్లిదండ్రులు నాకు జార్జి అని నామకరణం చేశారు.

"బాల్యదశలో, నేను యే కారణం చేతనో తక్కిన మగపిల్లలందరికిమల్లే గందరగోళంగా వుండేవాణ్ణి గాదు. మా అక్క డరోతీ అలాంటి అందమైన ఫ్రాకులు వేసుకుంటుంటే, నాకు నోటలాగాలూ తొడుగుతో రెండు కాలని బెంగగా వుండేది.

మగపిల్లల లాగూలన్నా, వాళ్లు ఆడే మొరటు ఆటలన్నా నాకు చిరాకుగా వుండేవి.

నేను డరోతీతోనూ, దానిస్నేహితురాండ్రతోనూ కలిసి, ఆడపిల్ల లాడుకునే ఆటలాడుతుంటే, మగపిల్లలంతా "సిస్సీ, సిస్సీ" అంటూ నా చుట్టూచేరి పరిహాసం చేస్తూ వుండేవారు.

వేసవి కాలం సెలవుల్లో ఆడపిల్లలంతా సర్దాగా యెక్కడో ఒక్కచోట 'క్యాంపు' యేర్పాటు చేసుకునేవాళ్లు. ఆక్యాంపులో నాకు ఎంతో ఉల్లాసంగావుండేది. కాని, మా అక్కయ్యను చూట్టానికంటే ఒకసారో అదసారో రానిచ్చేవారుగాని, ఆ క్యాంపులో నన్ను చేర్చుకునేవారు కారు.

మగపిల్లల క్యాంపులలో నాకు సర్వచికాకుగా వుండేది, వాళ్ళంతా ఏదో ఏదో అడవిలో తిరుగుతున్న మొరటు జంతువులలా కనుపించేవాళ్లు.

అప్పుడప్పుడు పల్లెపట్టుల్లో వున్న మా చుట్టాలను చూట్టానికి వెళ్ళేవాళ్ళం. అక్కడ పిల్లలంతా కలిసి చెరువుల్లో చేపలు పట్టుకుంటూ వుండేవాళ్లు. మగపిల్లలంతా కప్పలనూ చేపల్నీ చేతుల్లో పట్టుకొస్తోంటే నాకు పొలొక్కా తప్పటమంతే సిగ్గుగావుండేది. కంపుపుట్టి లేని పనే విషయం అప్పుడు నాకు అర్థమైంది. అతన్ని యేదో ఆకర్షించలేని ప్రమాదాలలోకి పంపించుతున్నట్టు మానసికంగా క్షోభపడ్డాను. ఈ నాడు స్త్రీగా మారిన అనంతరం, ఆక్షోభంతా యెందుకు పడ్డానో యిప్పుడు సరిగా అర్థం చేసుకోగలుగుతున్నాను.

పాపా నాకు శరీరం చూచి వాళ్లు యేం క్కడ నవ్విపోతారో అని భయంగా వుండేది.

ప్రాథమిక పాఠశాల రోజుల్లో నా ప్రవర్తనలో ప్రత్యేకత యేమీ లేదు. కొంతమంది ఆడపిల్లలూ మగపిల్లలూ కలిసి ఒక మూటలుగా తిరుగుతూవుండే వాళ్లం.

నాలోవున్న స్త్రీ స్వభావాన్ని మొట్టమొదటగు ర్తించిందిమాఅక్కడరోతీ. ఒకనాడు యిద్దరం బడినుంచి యింటికి తిరిగివస్తున్నాం; నేను పుస్తకాల దొంతర అతి జాగ్రత్తగా గుండెలకు హత్తుకునడుస్తున్నాను - మాఅక్కయ్య చూమనే 'ఆడపిల్లలాగు పుస్తకాలు అలా పట్టుకున్నావేమిటి?'—అంది. తిరా చూస్తే మగపిల్లలంతా చేతిలో పుచ్చుకుని ఊపుకుంటూ హుషారుగా నడుస్తున్నారు.

తరవాత, మాఅక్కయ్య కాలేజీలో చదువుతూ, బిడ్డలమీద పరిసరాల ప్రభావం అని ఒకవ్యాసం వ్రాసింది. అప్పటికి నాకు 14 వ యేళ్లు. చిన్నప్పుడు ఆడపిల్లలలో ఎక్కువగా తిరగటంచేత నాలో ఆడస్వభావం పెరిగిందని అనుకుంది గాబోలు. ఆ అభిప్రాయాన్ని ఆధారంగా తీసుకుని పెద్ద సిద్ధాంతంగా అవ్యాసాన్ని తయారుచేసింది. దాన్ని చాలామంది మెచ్చారు.

అప్పట్లో, చిల్లరఖర్చుల సంపాదన కోసం, స్థానికంగా వున్న ఒకగ్రంథాలయంలో సాయంత్రింపూట కొంత పని చేస్తూ వుండేదాన్ని. వారాంతాలు పర్దాగా వాకింగ్‌కు వెళుతూ వుండేదాన్ని. అక్కడ కాంగ్రెసు లైబ్రరీకి వస్తూపోతూ వుండేదాన్ని. ఆప్రయాణ సమయాల్లో నాలో యేదో ఒక విచిత్రమైన అందోళనగా వుండేది. ఇతర మగపిల్లలకూ నాకూ యేదో పెద్దతేడా వున్నట్టు అనిపించేది. కాని ఆ తేడా యేమిటో, మాత్రం అర్థమయేది గాదు.

ఆ రోజుల్లోనే నాకు టామీతో పరిచయం కలిగింది. అతను నాకంటే మూడు నాలుగేళ్లు పెద్దవాడు. మంచి హుషారయిన యువకుడు. అతనికి యౌవనారంభ దినాలు; ఆడపిల్లలంటే మోజు చూపటం ప్రారంభించుతున్న నవయౌవన తరుణం. అతను ఆడపిల్లల పట్ల మోజుచూపటంవల్ల నాలో ఈర్ష్య లాంటి దేదో కలుగుతున్నట్టు నాకు నాకే అర్థమయ్యేది. అది చాలా అవకతవక స్వభావమనుకొని, అదహాస్యాన్ని కప్పుకోవటానికి యెంతో ప్రయత్నించాను. తరువాత ఈ స్వభావం నాలో వేదనగా పరిణమించి నా మెదడును యెంత దహించివేసిందో మీరుఊహించలేరు. ఆ బాధ నుంచి బయట పడటానికి మృత్యువు సంభవించినా బాగుండునని మనుకున్న క్షణాలున్నయ్. తరువాత డాక్టర్లు ఈ విషయమంతా వివరించి చెప్పారు. నాశరీర తత్వమును, నాలోవుండే జీవకణాలూ, స్త్రీ స్వభావం కలవి కావటంచేత నా అనురాగ వికారాలన్నీ ఆ స్వభావాన్ని పురస్కరించుకుని నడుస్తూ వుంటాయన్నారు.

రానురాను ఈ సంక్షోభం నాలో మిక్కుటమై పోయింది. మనస్సును స్థాయిలో పెట్టుకోవటమే దుర్ఘటంగా పరిణమించింది.

న్యూయార్కులోని డేనిష్-అమెరికన్ క్లబ్, అస్‌కొబ్ హాల్లో ప్రతి శనివారంరాత్రి జల్సా చేస్తూవుండే వాళ్లం. అక్కడికి ప్రతి శనివారం తప్పకుండా వెడుతూనే వుండేవాణ్ణి. గాని, ఆ వాతావరణంలో హాయిగా వుండలేకపోయేవాణ్ణి. మగవాడు వ్యవహరించే ధీమాతో వ్యవహరించలేక కంగారుగా వుండేది. ఆడపిల్లలు మగపిల్లలను కావిలించుకుని ఉల్లాసంగా నాట్యం చేస్తుంటే, వాళ్ళను చూసి నాకు ఎదో బెంగగా వుండేది. ఆ బాధ భరించలేక, అక్కడినుంచి తప్పుకుని బయటికి పారిపోయివచ్చేవాణ్ణి. ఆ రోజులు తలుచుకుంటే నాకు యిప్పుడు కూడా ఎలాగో వుంటుంది. ఆడపిల్లలంతా నా చుట్టూ చేరి, నన్ను కళ్లు మూసుకోమనేవారు. 'అబ్బా! నీ కనుబొమ్మలు యెంత బాగుగా వున్నయ్!-నిజంగా ఆడపిల్లవై పుట్టాలిసింది' అనేవాళ్లు; నానాళ్ళలాగా కదలిపోయేవి.

పదహారుపద్రాళ్లు వయసుకు కూర్చుని బాతాఖానీ కొడుతుంటే అక్కడ వుండలేకపోయేవాణ్ణి. వాళ్లధోరణి అటు ఆడపిల్లలప్రసంగాలపై పుసుళ్లితే అసలు భరించలేకపోయేవాణ్ణి; అదేదో నేను వినగూడని సంగతైనట్టు తోచేది.

యౌవనం అంకురించుతున్న ఈ ప్రథమదశలో టామీతో నా పరిచయం, ఇంకా సన్నిహితమైంది. అతను ఈఆస్కోప్ బృందానికి చెందినవాడుగాదు. నగరానికి చేరువలో వున్న ఒక ఊళ్లో వుంటూ వుండేవాడు. మేము తరుచు కలుసుకుంటూ వుండకపోయినా, ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తూవుండేవి. అతనంటే నాకు ఎంతో అనురాగంగా వుంటూ వుండేది.

ఇలా వుండగా, ఒకనాడు అతని దగ్గరనుంచి ఒక వుత్తరం వచ్చింది. తాను సైన్యంలో చేరినట్లూ, ప్రాథమిక శిక్షణ పూర్తికాగానే దక్షిణ పసిఫిక్, రంగానికి వెళ్లిపోతున్నట్లూ వ్రాశాడు.

నేను అతణ్ణి కేవలం ఒక మిత్రుడుగా గాక, స్త్రీగా ప్రేమించుతున్నా నసే విషయం అప్పుడు నాకు అర్థమైంది. అతన్ని యేదో ఆకర్షించలేని ప్రమాదాలలోకి పంపించుతున్నట్టు మానసికంగా క్షోభపడ్డాను. ఈ నాడు స్త్రీగా మారిన అనంతరం, ఆక్షోభంతా యెందుకు పడ్డానో యిప్పుడు సరిగా అర్థం చేసుకోగలుగుతున్నాను.

ఈ రకం మానసిక వ్యథలన్నీ వదలిపోవాలంటే యేదో ఒక కృత్రిమ ప్రదేశంనుంచి దనిలోంచి. 'వటిమ్యాన్' ఫీలింలో చేరాను. అక్కడ పనిచేస్తుండగా నాకు సైన్యంలో చేరవలసిందిగా పిలుపువచ్చింది. అలా అదివరకు రెండు దఫాలు పిలుపురావటమూ, బరువు చాలదని రెండుసార్లు త్రోసివేయడమూ జరిగింది. ఈసారికూడా అలాగే జరుగుతుందేమోనని అనుమానపడింది. తను బిడ్డ దేహసౌష్ఠవం లేనివాడని బాధపడుతారేమోనని సందేహంతోచి ఈ విషయం మావాళ్లకు తెలియచేయలేదు.

(సశేషం)

కాపీరైట్: పి.జి.కృష్ణయ్యసర్వీస్

విజయసంవత్సర ఫలం

నక్యతే వారి ధారాభిః పూర్వసస్యమ్యఖిలంఫలం । రాజభిశ్చ పరంసస్యం విజయా తేజయేఫ్సుభిః॥ బార్హస్పత్యే మాసాబ్ద ఫలం॥ పరాభవా ఖ్యే రాజానః ప్రాప్నువంతి పరాభవం । అమయః శూద్ర ధాన్యాని ప్రభూతాని సువృష్టయః॥ మార్గశీర్షాబ్దఫలం॥ సౌమ్యాఖ్య వర్షే శలభాం జాఖువృ గాదిభిశ్చాఖిల సస్యహానిః । అత్యల్పవృష్టి ర్నృహా రోగపీడా భవంతి భూపాః కలహోత్సుకాస్స్యః॥

తా॥ విజయసంవత్సరమున పూర్వసస్యఫలము వర్షములచే హానిచెందును. జయకాంక్షులగువారి యుద్ధములచే రెండవపంట హానిచెందును. బార్హస్పత్యమానముచే పరాభవనామ ప్రభువులు పరాభవము నందుదురు. రోగములు క్షుద్రధాన్యములు వర్షములు వృద్ధిగ నుండును. మార్గశీర్షాబ్దముగుటచే పస్యములకు మిడతలు ఎలుకలు మృగములు వృద్ధియగును. వర్షములు తక్కువ యగును. వ్యాధులు హెచ్చగును. ప్రభువులు యుద్ధోత్సుకు లయ్యెదరు.

రాజాదినిర్ణయము

రాజా చంద్రః	ధాన్యాధిపతిః కుజః	నీరసాధిపతిర్గురుః
మంత్రీచంద్రః	అర్ఘాధిపతిస్సూర్యః	పురోహితో గురుః
సేనాధిపతిస్సూర్యః	మేఘాధిపతి సూర్యః	పరీక్షకో బుధః
సస్యాధిపతిర్గురుః	రసాధిపతిశ్శనిః	గణకశ్శుక్రః
గ్రామపాలకశ్చంద్రః		జంగమాధిపతిర్గురుః
దైవజ్ఞస్సూర్యః		



తా॥ గురుడు సస్యాధిపతి యగుచో యవలు గోధుములు శనగలు ఫలించును. పచ్చనిభూమి బాగుగ ఫలించును.

ధాన్యాధిపతి కుజుడు, ఫలము.

పీడంతి సస్యనిచయా భువి భౌమేధాన్యపే మహోష్ణ వశాత్ ।
అపరాఖిల ధాన్యచయం క్వచిత్క్వచిద్భవతి శస్త్రభయం॥

తా॥ కుజుడు ధాన్యాధిపతియగుచో ఉడుకువలన సస్యసమూహములు పీడనందును. ఒక్కొకచో రెండవ పంటలన్నియు పండును. ఒక్కొకచో యుద్ధభయము గలుగును.

అర్ఘాధిపతి సూర్యుడు, ఫలము.

అనర్ఘశ్చాల్పవృష్టిశ్చ ప్రజానాంతుద్భయంతథా ।
రాజ్ఞాం పరస్పరక్రోధ స్స్యాత్సూర్యేర్ఘాధిపతౌ యది ॥

తా॥ అర్ఘాధిపతి సూర్యుడగుటచే వర్షములు తక్కువ, ధరలు హెచ్చగును. ప్రజలకు దుర్భిక్షముచే నాకటిభయము. పాలకులకు పరస్పర కలహములు గల్గును.

మేఘాధిపతి సూర్యుడు, ఫలము.

మహద్భయం ఫలం స్వల్పం వర్షం స్యాత్ఖండశో భువి ।
రక్తసస్యం సుఫలితం సూర్యే మేఘాధిపే సతి॥

తా॥ సూర్యుడు మేఘాధిపతియగుటచే ప్రజలకు భయము అధికమగును. భూమియందు ఖండఖండములందు స్వల్పవర్షములు గల్గును. ఎఱ్ఱధాన్యము ఫలించును.

రసాధిపతి శని, ఫలము.

మహార్ఘ్య నిర్ణయము

చైత్ర బ॥ ౫ (8-4-1958) ప్ర॥ అధిక వైశాఖ శు ౧౪ వరకు (15-4-1958) వ॥ శుక్రమౌఢ్యము. అధికవైశాఖ బ ౧౪ మం (12-5-1958) ప్ర॥ నిజవైశాఖ బ ౧౩ సో. (8-6-1958) వ॥ గురుమౌఢ్యము, మార్గశిర బ ౫ మం (29-12-1958) ప్ర॥ మాఘ బ ౫ శ. వ॥ (27-2-1954) శుక్రమౌఢ్యము.

మకరసంక్రాంతి పురుష లక్షణము

అష్టకర్ణో విశాలాక్షో లంభభ్రూ ర్దీర్ఘనాసికః । అష్టబాహు శ్చతుర్వక్త్రః స్సంక్రాంతి పురుషస్స్మృతః॥ శతయోజన మానస్తు త్వం విస్తీర్ణం ద్వాదశ స్మృతం । ఏవంరూపం హి విజ్ఞేయం సంక్రాంతి పురుషాకృతేః ॥



ఈ మకర సంక్రాంతి పురుషునకు మందాకి యని పేరు. బ్రాహ్మణులకు కష్టము । దీనిలో దకముచే స్నానము — పాలకులకు శుభము ! యూపకాంతల ధరించును ...

సంవత్సరఫలము

ఈ సంవత్సరమున కొంతవరకు మొదట సచటచట ఖండఖండములుగ మంచి వర్షములు గురిసినను శ్రావణ భాద్రపదములలో అంతటను అనుకూలములగు వర్షములు గలుగవచ్చును. భాద్రపదాశ్వయుజములలో అప్పుడప్పుడు వాయురోగములు గానవచ్చుచున్నవి. సర్వసస్య సముదాయమున ౧౬ వీసములలో ౧౧ వీసముల పంట ఫలించును.

సర్వేషాం సమస్త శుభాని భవన్తు.



వసంతం

[1 వ పేజీ తరువాత]

పథికుల మనములు మథనపెట్టి
మామిడిపిందెల ప్రేమచూపులు దస్సె
ప్రణయుల మధుర స్వభావములను
సెనపూవులు చాలకై పెక్కురాలిన
జంపతీ స్వాంతాలజాలిపుట్టి!
తేనె దచ్చితి నందను తేనుగు కొమ్మ
పల్లవింపరాగో ద్వేగ పదమునాడె
కోకిలస్వామి; నందనోకులమునందు
మువ్వగోపాలు పెదవుల మురళివోలె!!—
కూయనే కూయదు కూసెనో కోయిల
గొంతులో వంతా లెక్రొల్పివేయు!
పూయనే పూయదు పూసెనో వాయిలి
గుండెలో ఎంత లే గ్రుచ్చివేయు!
చూడనే చూడదు చూసెనో ప్రియురాలు
నవ్వులో మువ్వ లేవలిపిపోయు!
ఆడనే ఆడదు ఆడెనో భృంగము
పూలలో మూల లే పుణికిపోయు!
వలెను వలెనన్న ఎండలువచ్చివచ్చి
వచ్చెవచ్చె వసంతము! వనము. వాడ
ఒక్కటే గొడ్డుక్రిందను ఒదిగికడి
కలిసిపోదమురండు ఏకముగ సఖులు!!
అతిముక్త ముగ్ధలతార్ద్రపరీరంభ
ముకుళిత సహకారపులకితమ్ము!
ఆదీప్తవహ్ని సమాచిత సద్రుశకిం
శుకవధూముఖ పరిచుంబితమ్ము!
అశకృద్ద్విరేఫమాలాబద్ధమాధురీ
కుందకవ్యారవాకూజితమ్ము!
ఆలోకనాంతమందాలసకిసలయ
రాగపికీ ప్రౌఢలజ్జితమ్ము!
అరుణ కిరణోపలాలిత తరుణ కరుణ
గానశతపత్ర సుందరీ క్రాంతిమధుర
మత్తభర్తృ ఘుద్ఘాంబు సమ్మార్జితమ్ము
ఒక్క మధువేళ వచ్చె మనోదయముగ!—
చెడిబ్రతికినవారి సిరినిక్కినట్లుగా
ముద్దుకొమ్మలుగూడ మద్దుమీరె!
దేశాలపైబోయి తిరిగివచ్చినప్రియు
తొందరవలె పాడెదురుసుపికము!
వలపుదాంగినవారి తలపులూరిన యట్లు
చెలుకుగ డేకారు సీధువిచ్చె!
దాచుకున్న ధనంబు చూచుకొనెడిలోభి
ఆశగా ముగిలొల్చె జలిపి ఉడుత!
కట్టుగట్టుక క్రానికల్ పొట్టకొలకు
పయన మైనట్లు చీమలబారుసాగె!
ఉట్టి పుణ్యానికే కోపముట్టినడెదు
వానిమోస్తరు గాడుపు వడలు రేగె!!
సజ్జీకృత పునస్సంధాన శోభన
పదె మల్లె జడతోడ వచ్చె ప్రాలె!
విరచిత నవ్యకాషేయందిరా సుందరి
ఫక్కి మొల్లసరాల ప్రాలె వచ్చె!
సాలంకృతి మహోత్సవాలంబి నర్తకి
భంగి మాలతిపూల వంగి వచ్చె
విలిఖిత చిత్రసంవిదనూనరాగిణి
ఫణితి మాధవులతో వచ్చె వంగి!
కుసుమ విస్మయరాగసంకులకలా స
హాస్య సాహస్ర లలితవిన్యాస కాంతి
రెక్క విప్పె మా నేలపై, గ్రుక్కద్రిప్పు
కొంటిమో! వివశంబుగ నుంటిమేము!
విసిరెనా! మలయగవీ హేమ పవమాన
కోష్ణధారల నటుం డుండుమనును
మురిసెనా! దివ్యసుందరరాగ సురభిళ
కాండ మాధురుల నటుండుమనును
కసిరెనా! పాలాశ కుసుమ సంరక్తోగ్ర
హుతవహోష్ముల నటుండుండుమనును!
విరిసెనా! నుదవధూ పరిరంభ కేళించి
తోరచక్కి తృప్తి నటుండుమనును.
ఏమి చేయునో! చేయదో ఏమియైన!
అగు నధ్యస్యుండు! సభిగమ్యు డౌటనిజము!!
వెండి వెన్నెము ఝుళిపించు! పండుద్రాక్ష
రసము లాలికించు ఋతుమహారాజు విడిసె!!—
కొంగుకు నివ్వంటుకున్న మోదుగు గున్న
ఊగులాడెను పెళ్లికొడుకులట్లు!
చెమటతో డిగజారి చెరిగిన శృంగారి
అద్దమందు జూచెను అబలయట్లు!
కడవల నీరెండి కలిలిన కాకమ్మ
కంఠశోషనబడెను కుంతయట్లు!
పాలుచేపుకువచ్చి ప్రతిమాలివిరిబోణి
కిన్నుగా పాడెను అమ్మయట్లు!
అనా ...చుకపోయిన చిన్నమాట
లుంపా లెను పేదనైతు!
...గా ప్రతిబాడుచు దరిసినారు
పచ్చుపూదండ లింప్లను విప్పగాండ్లు!!—
ఒకమల్లెకాంతలో ఒదిగిన సిగ్గుల
హొంతకలో లేనతోణకేనేము!
ఒకపిల్లగొంతులో ఒదిగిన సిగ్గుల
సంతనలో ప్రేమజారెనేము!
ఒకదం నకలికి మకరువెన్నెలమావు
లో వెంచిత్తులు లొంగెనేము!
ఒకతింద్రదవాతకి వేకిలిదాహపు కావు
లో ఎండకుత్తుకరాసెనేము!
ఒకట్రి కాలంబుననను. సుకొక్క కాల
మునకు ఎంతెంత దూరమో! మొనసి ఎంత
పగ్గిరయూ! తెల్పుకట్టి సత్తాగలీన
అనవంత జవ్వనకు నెనంజలింతు!!—

(2-వ పేజీ తరువాయి)

బయలు దేరింది. "పదండి బాబూ! మా నినసినదె తీర్థంలో" అని హెచ్చరించి జనంలో లీనమయ్యాడు వాడు. నేను లేచాను. చంద్రతీర్థం లో నే వుంది. ఎక్కడో! ఇప్పుడెలా వుంటుందో! యీడాలని బలంగా వుంది. కాని ఇన్ని యుగాలలో వివిధ ప్రకృతులలో, వెలుగునీడలలో చంద్రి వెలుగు జిలుగులు పసిగట్టడం చాలాకష్టం. ప్రతి కిటుకీ చంద్రిలో కనుపిస్తుంది గాని చంద్రి ప్రతి టికుధానిలోనూ అపుపడదు. మళ్లీ జనంలో తోపిడి అధికమయింది. అక్కడొవ్వారో పాలో నుండి "హెచ్చరిస్తున్నాము. జటీలు జనాన్ని దూరంగాపొమ్మని. ప్రమాదం సంభవిస్తుందన్న భయమేమో. కొంతగా ప్రజ ముందుకు సాగిపోయింది. చిచ్చుబుడ్లు కొల్చే తీరులో బట్టుకుని "వ్యలు మనుష్యులపై బడేటట్లు విరజిమ్ముతూ అజనప్రవాహంలో లంకాపురికి నిప్పంటించడానికి చాలినంత శౌర్యం మాత్రం కలుగచేసుకున్నారు నలుగురు కోడులు. వొక కొనొకళ్లు ముజాలు నొక్కుకుంటూ తూర్పున్న వాళ్లని వలిపివేస్తూ త్రొక్కిసలాడు తున్నారు ప్రజ.

చంద్రిక

6

నలుమూలలా కోట బురుజులవలె వున్న ప్రజలకు అతికింపబడింది అగ్ని. తోలుదోలుతో ఇరుకు గజను దవ్వలు ప్రారంభం. మనస్సూనూ, హృదయమూనూ నేత్రాలు తిమపైపు లాక్కుంటున్నాయి. వెంటనే బయలు దేరింది వెలుగు. కటిక చీకటిని గాలించి

నేటి వీ స్తాన్న జలు సు వెలుగు అంత త్యోం లే. నలువెలుగుల వభ్రాంశిధకి ఎగబ్రాకుతూంది. నాత్రి మర చిపోయింది. వొంటిరినాపుల్లకేసి కళ్లు సర్వోపయా లాపనక్షుమ మరపించి విహారిన్ని తిపు పకంపేసు కుంటున్నాయి. ఒక్కొక్కొక్క వ్యపనం కొక్కొక్క ఇంద్రియం పాలిస్తుంది మన శరీర మాత్రమూ జ్యోత్స్న ఆమయంలో అదిపయింది. విచిత్రంగా జ్ఞానం వుండే అపాలజులో మానవుని ప్రవొమాటం లాక్కొం. ప్రజాలమవ కళ్లకు పండువుపోతున్న నిరొత్రిని చూస్తూ విస్తుపోతూంటే, ఇంతలో నే ఇంకొక మద్దా. ఆ బు సు జరుగుతున్న కొలది తోరణాలు గా ప్రేలాపిలియబట్టి తోట్లు ఒకొక్క టే నెటనెటలాడుతూ పగిలిపోతున్నాయి. కాకాత్తు గా నే ప్రౌలు మూలిపడ్డాయి. వొక అధిపత్యం పైన ఇంకొకరి దురాక్రమణ. ప్రకాశోంద్రియం పనాలు లేపింది. ఆ సు ప్రతిధ్వనులతో దద్దరిల్లుతూ మధ్య మధ్య కంపైను మిరుమిట్లు గొలిపేటూ మానపులను చిత్రవతిమలుగా నిలిచో బెట్టింది. ప్రజలు ఊజకర్తంలో వున్నట్లు తోచదు.

ఇలా వున్న జనసముద్రంలో నుండి ఉబికిన బడబాగ్ని లాగ ఉత్పాతం ఏదో లేచింది. కొడుపుకట్ట మీద కెట్టు పగ్గబడివున్న కో జి దూ డల జతి

తల్లి రాలు తెంచుకుని గాలులుకోటా రొమ్మి పెట్టి సవారీచేసుకుంటూ జనం మీద పడింది. లంకాపురీ దహనంతిలు కిస్తున్న జనాలలో విప్లవం చెలరేగింది. ఎవరి మటుకు వారు ప్రాణం రక్షించుకోవడానికి లాగే ముందు వారిని ఇంకొనుందుకు నెట్టారు. అశేషమలంకా పురవాసులు లేకపోయా లేరన్న కొరతీరిపోయింది. కాలు తూగన్న కోట మధ్యకు దూసుకపోయింది. కొంచెం కొమ్ముని మంటిమా కొక జనులకోప. వొక దరిబడి నొట్ల ఫిరంగి ధ్వనుల తో కెలిపోతున్నాయి. చిటపటలతో నుంటనైన ఫెళ ఫెళార్భటుల లోనికి దిగింది. జ్వాలాతోరణాల అగ్నికొండ గాయాలు తిసులుతూవున్నాయి. కొంచెం దరికి వాళ్లు కాలిపోయింది.

ఇంతటి లంకాదహనమూ అంతటితో ఆగిపోయింది. కుతిగా ప్రజలు మినహా మిగతేమంది భాళీచేశారు రంగస్థలాన్ని క్షణంలో. నేనూ కొందరు మిత్రులూ వారిని ఛ నిసించాం. ముగ్గురు స్త్రీలకు స్పృహ లేదు. ఇద్దరు పురుషులకు చేతులూ కాళ్లూ కాలిపోయాయి. తెలివిలాని స్త్రీలలో వొక ఆమెకు తలపనుక ముచ్చెన నుంటలో పెద్ద దెబ్బతగిలింది. అక్కడ చేరిన వారి సాయంతో అటుకుని మందుతూన్న వారి గుడ్డలమీది జ్వాలలను ఆర్పి ప్రథమ చికిత్స చేసి లోకలు ఫండువారి ధర్మాసుపత్రికి చేరవేశాం. ఒక గంటసేపటికి వారిలో ఇరు పురుషు స్పృహ కలిగింది. యూడిక ఆమెకు మజ్జయందు బలంగా గాయపడడంవల్ల త్వరగా తెలివిరాలేదు.

వినోద పంచాంగం

[1 వ పేజీ తరువాయి]

తప్ప మిగలిన రోజులలో బాగానే ఉంటుంది. చంద్రుడే రాజు, చంద్రుడే మంత్రి అయినందువల్ల ఆ మంత్రిగా కితో పని ఉన్నవారు నీవు చంద్రుడవు యింద్రుడవు అని పొగడవలసిన శ్రమ ఉండదు. చంద్రుడు తారా మనోహరుడగుటవల్ల చంద్రుణ్ణి సరాసరి ఆశ్రయించలేనివారు ఏదైనా తారను ఆశ్రయించి వృద్ధిలోకి రావచ్చు. అప్పుడు వారి వారి తారాబలమునుబట్టి వారు పట్టింది బంగారం, ముట్టింది ముత్యం అవుతుంది. ఇది తెరచాటు మాటకాదు. ఇది వెండి తెరమీద ఖండితంగా పల్లడికొగల విషయం అని ఎల్ల పంచాంగాలు ఏకగ్రీవంగా ఏకరువు పెట్టుతున్నాయి.

మద్రాసునగరంలో నే వుంటూ నే ఆంధ్రరాష్ట్రపీఠం ప్రతిష్ఠించాలనే పలుకులను పలికేవారి సంఖ్య హెచ్చుతుంది.

"మద్రాసునగరే సర్వః ప్రభుత్వం సంస్థాపయామి" అనే వాదం ఆంధ్రజన నినాదంగా ధ్వనించి దానికి ప్రతిధ్వనులు కూడా ప్రబలమౌతాయి.

"మద్రాసునగరే"—"నగరే, నగరే" అనే వాంఛ అసాధ్యమా ? సుసాధ్యమా ? అనే సంశయాత్ముల సంఖ్య సమయానుకూలంగా తగ్గుతుంది.

"నగరే, నగరే" అంటే "నవ్వరే!" అని వ్యాఖ్యానం చేసేవాళ్లు అటూ యిటూ ఉంటారు.

"నగరే? మగవారు విన్నచోన్" అని పరిహాసించేవారి సంఖ్యకూడా ప్రవర్ధమానమవుతుంది.

"మద్రాసు వినా ఆంధ్రరాష్ట్రం" అనే "వినా"యొక్క "వి"కారం విజయ సంవత్సర పంచాంగంలో కన్పించదు. వెనుకటి "జే-వి-పి" నివేదికా పంచాంగంలోనే యీ "వి"కారం నివారించబడింది. వైష్ణవమత విరాజితులైన శ్రీమాన్ రాజగోపాలాచార్యుల వారి విశిష్టాద్వైత "వి"కారమునకు విజయ సంవత్సరములో ఒక విశిష్టరూపము స్పష్టముగా ఏర్పడుతుంది. అదే ఆంధ్రులకు ప్రస్తుతము అదృష్టమువారు ప్రవచించిన విశిష్టాద్వైత పంచాంగమును బట్టి అక్టోబరు మాసములో ఈ విజయ సంవత్సర విజయదశమికి ఆంధ్రరాష్ట్ర మవతరించి ఈ విజయాబ్దములో విజయ శబ్దము సార్థకము కావడం ఆంధ్రుల అదృష్టం.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయ్యేనమార్గేణ మహీం మహీశాః గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాః సమస్తాః సుఖినో భవంతు.

శ్రీరస్తు! శుభమస్తు! ఆంధ్రాభీష్ట సిద్ధిరస్తు! తథాస్తు!

తెలుగు ఉగాది

(1 వ పేజీ తరువాయి)

గోడనం చేశారు. ఆర్చేదవరు తీర్చేదవరికి ఎన్ని ప్రయత్నాలు చేసీ నాలాభం కనపడలేదు. భీష్మద్రోణులాంటి మన నాయకులు అల్లరిచిల్లరిగా అయిందానికీ కానిదానికీ రచ్చకెక్కి దుమ్మెత్తుకున్నారు. ఐక్యత అనే దాన్ని కూరాకులో పురుగునెత్తి పారేసినట్లు పారేశారు. ప్రజలకి నాయకుల మీదా ప్రభుత్వంమీదా ఏవగింపు పుట్టింది. ఇంటా దొమ్మలా పైనా టా దొమ్మలా. అనైక్యతవల్లనే మనం ఎంత ధర్మంగా హక్కుల్ని మాత్రమే అడిగినా ఆలనా లేదు పాలనా లేదు. మనం రాష్ట్రం కోసం ఒకడి నెయ్యటం నరదాకోసం కాదు. అందుకు పబ్లిక్ కారణాలు నాన్నయని లోకవిదితం. భాగస్వామిడ్డకి మధ్య ఒప్పందం కుదిరితే మాకేమీ అభ్యంతరమే లేదన్నది కేంద్రం. ఒకసారి చచ్చి చెడి రాయబారాలు అయ్యాం చేశారు. ఇప్పవన్ను రాయబారం పుచ్చుకోవన్న రాయబారం వరకూ నడిచింది. అక్కడ ముఖ్యాంధ్రుడినోట కనివుండడంవల్ల రాయిదా పడింది రాష్ట్రసమస్య. ఇంట గెలవని నాయకులు రచ్చనెలా గెలుస్తారు? అన్ని విధాలా పరాభవం జరిగింది ఆంధ్రుడికి. నాయకుల అనైక్యత తెగించి తాండవించింది. అయినా రాష్ట్రం కోసం అలజడి తగ్గలేదు. ఇలా వుండుండగా నందన సంవత్సరంలో బ్రహ్మాండమైన స్ఫూర్తితో ఆంధ్ర చరిత్ర కదిలింది. పతాకనికి జరుగుతున్న అవమానాన్ని చూచి నిర్విణ్ణులైపోయారు సత్యశీలుడైన శ్రీ పొట్టి శ్రీరాములుగారు. శ్రీరాములుగారి సంకల్పంతో నే తెలుగుజీవితంలో చేదువిరిగింది. శ్రీరాములుగారు రాష్ట్రంకోసం హారతి అయ్యారు. వెంటనే రాష్ట్రనిర్మాణం కోసం చర్యలు తీసుకున్నది కేంద్రం. మహాపురుషుణ్ణి చేసులారించుకున్నాం ముకుందరూ శోకించారు. సత్యమూ నీతీ అందరి మనసుల్లోనూ తిలకుమున్నది. ఆయన ఆదర్శమూర్తి అమరజీవి. వారిది ఆదర్శజీవితం. ఆదర్శమరణం. శ్రీరాములుగారి వీరస్మరణ చేసుకుని తలెత్తుకో గలుగుతున్నాం. ఇది మనకు తియ్యటిబాధ. గర్వకారణం. సాహసోపేతమైన కార్యంవల్ల వచ్చిన గర్వం బాధా కలసినై. తెలుగులలో విద్యుత్తు ప్రసరించింది. ఒకవైపు ప్రతి తెలుగు మనసులో నూ రాష్ట్రవిషయంలో ఏమి అన్యాయం జరుగుతుందో విధిఎవ ఎలా జరుగుతుందో అని ఆర్తి. ఇంకో ప్రక్కన సర్వతో ముఖంగా అభివృద్ధి చెందటానికి కావలసినంత అవకాశం, ప్రకృతి, నాయకత్వం, మేధస్సూ వనరులూ అనుభవమూ ఆంధ్రుల కున్నవిగదా అని అనంతమైన ఆశ.

ఇలాంటి నైతవ్యంగల వాతావరణంలో విజయం చేసింది శ్రీ విజయ నామ సంవత్సరం. మనకు విజయు మిచ్చి తిప్పక సార్థకమౌతుంది. ఆంధ్ర విజయ సంవత్సరాది. అసలు ఆంధ్ర సంవత్సరాది అనేపదం ఇకమీదనే సార్థకమౌతుంది. ఇంత ప్రత్యేక ప్రాముఖ్యతగల ఉగాది ఇంతవరకూ పుట్టిక ఇప్పుడే పుట్టింది. ఇంతకన్న ఉత్తమమైన పండగ లేదు మనకి. తెలుగు జీవితం నవజీవన కళలతో పాడిపంటలతో కళకళలాడుతుంది, విద్యార్థులకి పరీక్షలు ముగుస్తాయి, సెలవుసాళ్లు వస్తాయి. మల్లెపందిళ్ళు విరబూచి ఘుమఘుమలాడతాయి. మామిడిపిందెలు తెంపకట్టి పీమగట్టి పులుపు విరిగి తియ్యగా ముగ్గుతాయి. ముందులా కొక ప్రజాజీవనం ఇకమీద హృద్యంగా తీపి, పులుపూ చేదూ కలిగివుంటుంది. ఇదీ ఈ ఉగాది విశేషం. ముందూ. యిక పంచాంగ పూజచేసి కొత్తవంత జీవపూపచ్చడి సేవించుదాం.

సేనూ, డాక్టరూ ఉపచారాలు చేయ ప్రారంభించాం. బట్టలు వొదులు చేసి, ముఖాన నీళ్లుచల్లి, ముంగురులు సవరిస్తూ ఆమె ప్రక్కనే రెండుగంటలసేపు కూర్చున్నాను. పాపం! ఎవరో గదా! తీర్థం చూడాలన్న సరదాతో బయలుదేరింది. విధి విధానంవల్ల యీ దుర్గతి పట్టింది. స్పృహ వచ్చినా ఈ మెను కోలుకోవడం చాలా రోజులవగలు జరుగదన్నాడు డాక్టరు. సుమారు మూడుగంటల సేపటికి ఆమె లేచింది. మొహమీదనుండి మెడటి పై దాకా కట్లు కట్టుకట్టాడు డాక్టరు. తెలివిరాగానే బాధతో ప్రక్కమీద పొర్లడం మొదలుపెట్టింది. ఆమెను ఆపుచెయ్యడం మా యిద్దరికీ శక్యంగాలేదు. కంటనేపు విలవిలలాడుతున్న ఆ ప్రాణికి నిద్రపట్టడానికి ఇంజక్షను యిచ్చాడు డాక్టరు. నేను ఆయనదగ్గర శెలవుపుచ్చుకుని "ఎవరో అనాథవలె వున్నది. వీళ్ల తాలూకు వాళ్లు వచ్చేవరకూ భద్రంగా చూడండి" అని ఆయన దగ్గరనుండి బయలుదేరాను.

నాకై మావూరువాళ్లు బండి నిలుపు చేసుకుని వున్నారు. "మనం లంకాదహనం మాడావుడిలో వున్నాం. ఈలోపున ఆగావుకి అగలేక గరువులో బళ్లయెడ్లన్నీ త్రాళ్లు తెంపుకుని గైరయిపోయాయి. వెదకి వెదకి పీటిని పట్టుకు నేసరికి యీ తారలు దిగివచ్చారు. రండిబాబూ! తెల్లారిపోతూంది." అని ప్రకాశరావు తొందరపెట్టి నేను బండి యెక్కి యెక్కడంతో నే గిత్తలను సవారీ చేయించడం మొదలుపెట్టాడు. తెల్లవారుఝాము అందులోనూ ఇంటికి మళ్ళిపోతున్న కోడెలు ఒళ్లునులిచి ఉరక వేసుకుంటూ పరుగెడుతున్నాయి. బండి మైలుదూరం గడిచిందో లేదో ఎవరో వ్యక్తి కోజుకుంటూ మా యెదురయ్యాడు. మా బండిని ఆపమని మణీ మణీ కోరి ప్రశ్నించాడు "ఎక్కడనుండి బాబూ! బండి?" "తీర్థం నుండి" మా సమాధానం. "ఆసుపత్రికి గానా విన్నో రాంజ మీలో ఎవరేనా?" రొప్పుతూ బయలుదేరింది ప్రశ్న. "ఏం?" ప్రశ్నించాను బండిలో వెనుక కూర్చున్న నేను.

ఫ్రుటిలో నా సాదాల కెంతను వచ్చాడు. "మీ దవూరు?" నా ప్రశ్న. "శింగారం" ఆయాసంతో నిన సమాధానం. "శింగారమా" ఆశ్చర్యంగా అడిగాను. "ఔనండి" "మరెలా ఎక్కడికి?" "మా ఆడది తింటాల కొచ్చిందండి. అనుపడ్డంలేదు. తమరు మూశారేమో" అమాయకపు హృదయం పొలకపొయ్యలేక బాధపడుతున్న ఆవేదన దానికి నాలో జాలి. "మీ ఆడపద్రాలే?" చంద్రి దొరా" అ సమాధానంవిన్న నా స్వరం స్తంభించిపోయింది. "ఏం బాబూ! అలా నిలబడిపోయారు? అక్కడ గానా లేదు కండాండి?" మళ్ళీ అడిగాడు భావాల త్రొక్కిడిని అణుచుకుంటూ "ఎలా వుంటుందిరా నీ పెళ్లాం" "పాడుగాటి జడ వుంది. నలుపు ఛాయ. కాళ్లు నలుపు. చేతులకు ఇత్తడి గాజులున్నాయండి" రాత్రి పూట ఎవరేనా అతిసమీపానవుంటే తప్ప ఈ గుర్తులు ఎలా పసికట్టగలరు? బాకు నాకు బాగా గుర్తుంది. గాజులుకూడా పసరించాను. ఆమె క్రింద బడిపోవడంలో అవి చేతిని నొక్కి పేశాయి వంగిపోయి. "ఏం దొర గారూ" రొప్పుతూ అడిగాడు. "ఉందిరా" నామాట సగం వింటూనే ఉడాయించాడు వొక్క గంతులో మెం బండిలో త్వరత్వరగా తిరిగేసుకు వచ్చిన దారిని మార్గపు తరిమేస్తూ, నాకి పెళ్లాం అంటే ఎంత ప్రేమ! చంద్రివంటి దానికి భర్తయైన ఈ దృఢకాయుడికి ఎంత దాహం. భార్యాభర్తల అన్యోన్యత యిట్టిదా అనుకోనాగాడు. పేదవాళ్ళని చూడా భావాలు, ఉద్రేకాలు, హృదయాలు, కోరికలు, మానాభిమానాలు ఉంటాయి.

ఉన్నవాళ్లు లేనివాళ్ళను అలితేలన్నట్లుగానే ప్రవర్తిస్తారు.

"పోనీయనాండి బండికి గిత్తలు ఆగడంలేదు. కాళ్లు త్రొక్కుకుంటున్నాయి" ప్రకాశరావు అడిగాడు. "ఉఁ" అని "చంద్రి ఊళ్లో లేదేమిటో యీ?" ప్రశ్నించాను బండిలో వాళ్ళను. "అప్పుడే పోయింది" అన్నారు కొందరు. ఒక వ్యక్తిమాత్రం "పడిసేటిముంద-ముందు కాలినట్లుంది. దీనితో చస్తుంది. మన వూరు వెలగజెటి శింగారించుకోవ డానికి శింగారం పిల్లి కట్టుకుంటదో వల్లమొద్దుని గానుగెద్దులా తిన చుట్టూ తిప్పుకుందామని ముద్దుగా" అంటూవుంటే అతన్ని కొరకొర చూసి "ఛీ! నోర్ముయ్" అన్నాను. అతగాడు చంద్రిచేత చెంపదెబ్బ తిన్న గొప్పవారి అల్లాయి.

ఇంటికి చేరుకుని కొనుపావల్సాను ముంచంపై. ఆనాటి ఘట్టమే నన్ను కలవరపెట్టింది. చంద్రి మళ్ళీ కావడం ప్రత్యక్షం. నాతో ఉద్యానవనంలో దాగుడుమూత లాడుతున్న కిన్నెరలాగ వుంది. మేఘమండలంలో ఇమిడిపోయి కనీ కనిపించని నక్షత్రంలా చంద్రికళ. నాకూ చంద్రికీ నిమిత్తం బాదరాయణ సంబంధం కే నేను ఆమెను వొదులుకోడానికి ప్రయత్నించడం లేదు. ఆమెదగ్గరకు రావడం ను అంగీకరించదు హృదయం. లతపైన నే సుకుంటున్న వొక బ్రమరు. తోలుకొలుతే ఆమె నాలో ఏదో విశేషాన్ని అపహరిస్తుందేమో అని భయపడ్డాను. కాని ఇప్పుడు అదికాదు. దానికన్న విలువైన వస్తువును హరించింది. ఇది మాత్రం నిజం. మానవత్వానికి అంటిపెట్టుకుని నా హృదయానికి హత్తుకుని వున్న వొకానొక భావ లతే చంద్రి, నేను భావనలో, ఉద్రేకంలో ఆమెను విడువలేను. అతి సమీపంగా నిలుచో బూలేను. నా దగ్గరకు రాలేని అమూల్యమైన గౌరవ ప్రదమైన వొక స్త్రీ మూర్తి. మంటిలో గప్పబడ్డ మాణిక్యం దాన్ని గ్రహించడానికి నాకు అర్హత లేదు. దానికి విపుల ప్రచారమూ, ప్రకాశమూ కలుగజేసి దాని విలువను అధికతరం చెయ్యడమే నా విధి.

(సశేషం)

ఆంధ్రరాష్ట్ర భవిష్యత్

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు

నవ్యాంధ్ర రాష్ట్రపు జన సంఖ్య రెండు కోట్ల అయిదు లక్షలు. వైశాల్యము 63629 చదరపు మైళ్లు. ఇది పదకొండు జిల్లాల, యూనుతాలూకాల ప్రాప్తిని. ఇతర రాష్ట్రాలలో నున్న తెలంగాణా, కోలారు, గంజాము, కోరాపుట్టు, బొందావంటి ఆంధ్ర ప్రాంతములను ఆంధ్ర రాష్ట్రములో కలిపే ప్రసక్తిని అటుంచి మద్రాసు రాష్ట్రములోని ఆంధ్ర తాలూకాలను హొస్పేటు, తిరువళ్లూరు, గుడియాత్తం, హోసూరు, బళ్లారి మొదలగు వాటిని ఆంధ్ర రాష్ట్రములో చేర్చే విషయములో కూడ ఇప్పుడు సరిహద్దు నిర్ణయ సంఘాన్ని నియమించినచో ఆంధ్ర రాష్ట్రవతరణము ఆలస్యము గునని యెంచి ప్రస్తుతము అట్టిదేమీ జరుగదని యూథిగా తెలిసినది. నవ్యాంధ్రరాష్ట్ర ప్రభుత్వము, ప్రక్కనున్న ప్రభుత్వములతో సంప్రదింపులు జరిపి గాని అవసర మయినచో సరిహద్దు నిర్ణయ సంఘాన్ని నియమింపజేసి గాని ఆంధ్ర రాష్ట్రములో కలిసే ఆంధ్ర ప్రాంతములను రాబట్టుకోవలసి యుంటుంది.

నది. పిమ్మట కొంత కాలము నను ఎన్నికలైన పిమ్మట రెండు శాసన సభలుండునా లేక ఎసెంబ్లీ (దిగువసభ) మాత్రమే యుండునా అను విషయములో పైసభ యను కౌన్సిలును ప్రతి హొటనూ పీలైనంతవరకు రద్దు పరచే నీయాదయే ఇండియా ప్రధాని మంత్రికి కలిగియున్నట్లు కనపడుచున్నది. బహుశా ఆంధ్రరాష్ట్రములో లెజిస్లేటివు కౌన్సిలుయుండదు. ఏ సంగతి ఆంధ్ర స్టేటు ఏక్టులో స్పష్టము చేయబడును. రెండవది, లెజిస్లేటివు అసెంబ్లీ దీనిలో ప్రస్తుతము ఆంధ్రసభ్యులు 140 మంది కలరు. కనుక 170 వ ఆర్టికల్ ప్రకారము ఆంధ్రస్టేటుకు యీ సంఖ్య చాలును. కాని ఆర్టికల్ 170 (4) ప్రకారము క్రొత్తజనాభా జరుగగానే ఎసెంబ్లీయొక్క నియోజకవర్గాల యొక్కయు, సభ్యుల సంఖ్య యొక్కయూ మార్పులు జర్గి తీరవలెననియూ కాని ఆమార్పులను అసెంబ్లీ రద్దు కాగానే అమలు జరపవలెననియూ చెప్పబడినది. నూతన ఆంధ్ర రాష్ట్ర అవతరణతో పాత మద్రాసు రాష్ట్రములోని ఎసెంబ్లీయొక్క ఆంధ్రభాగము ...

అరుణా వారి 'గుమాస్తా' చిత్రంలో నాగయ్యగారు

సినిమా

నగరంలో సినిమాలు

బ్రాడ్వే	పుట్టిల్లు	(తెలుగు)
పారగన్, ప్రభాత్, లక్ష్మి, కామధేను	మరుమగళ్	(అరవం)
సినిమా సెంట్రల్	'పాతాళభైరవి'	,,
మహారాణి	'పత్తికార మంగళ్'	,,
శ్రీకృష్ణ, చిత్రా, రాజకుమారి	'బాబ్'	,,
సరస్వతి	'కణం'	,,
అశోక్, భారత్	ఆనందమఠ్	,,
గెయిటీ, తంగం	మదనమోహిని	,,
కాసినో	యాత్రిక్	(హిందీ)
వెల్లింగ్టన్	'మిస్టర్ సంపత్'	,,
ప్లాజా	'ఆన్'	,,
స్టార్	'బైజాబావరా'	,,
న్యూఎల్ఫిన్స్టన్	ఝాన్సీకీరాణీ	,,

"గుమాస్తా"

అరుణావారు తీసిన సాంఘిక చిత్రం 'గుమాస్తా' (తెలుగు) యీ 12వ తేదీకలవారికే, సినిమా పెద్దలకే పారగన్ టాకీసులో ప్రత్యేకంగా చూపించారు.

భావాన్ని కలిగించేటంత శక్తివంతంగా తయారైంది. దయమాలిన సంఘం ఒకవ్యక్తి జీవితాన్ని కుంటుకుని దుర్భరం చేస్తూవుంటే, అట్టి నిస్సహాయస్థితిలో అవ్యక్తి ఎంతగా కుమిలిపోతుందో, ఎంతగా కృంగిపోతుందో, అదంతా ఆమె తన కంఠస్వరంలో స్ఫురింప చేయగలిగింది.

నారీవాలని జీతంలో పనుపు ప్రతిష్ఠలు కాపాడుకొంటూ పాపం చెయ్యకుండా బతికేలని ప్రయత్నించి విఫలుడైన వ్యక్తి మానసికస్థితిలో వచ్చే మార్పులు, అవికారాలన్నిటినీ నాగయ్య భావుకుడుగా ప్రకటించగలిగాడు.

విశ్వజీవితంలో ఎన్ని రకాల కష్టాలు వచ్చినా, బ్రతుకుపై విరాళి చేసుకోకుండా, జీవితపువిలువలపై అచంచలమైన విశ్వాసంగల ఒక భారతగృహిణిగా జయమ్మ చక్కగా నటించింది.

అప్పులు పెరిగిపోయి ఆత్మాభిమానం దెబ్బతిన్న రంగనాథం తన బిడ్డలను చంపి, తానూ భార్యకూడా చనిపోవాలన్న నిశ్చయానికి వచ్చి, పాడుబడ్డ భావివద్దకు పరిగెత్తే సందర్భంలో ఆతని మనస్తత్వాన్ని ప్రశ్నించిన ఆ అశరీరవాక్కును, ఆకాశపు టంచుల మించీ, కొండల శిఖరాల పై నుంచీ ధ్వనించి ప్రతిధ్వనించే వాక్కు గానూ అంతరాత్మ అడిగే ప్రశ్నలకు సమాధానాలు యిచ్చే రంగనాథం గొంతుక మధ్యల అల్పత్వాన్ని స్ఫురింపచేసే విధంగానూ రికార్డు చేసిన ఎం. రాధాకృష్ణన్ అభినందనీయులు.

...

విన్న ఉమ్మడి చీఫ్ కమిషనరు రాష్ట్రముగా చేయవలెనని కోరుచున్నాము. తమిళరాష్ట్రమునకు ముఖ్యమైన రాజధాని. మాకోరిక ధర్మమైనది గనుక, ధర్మము జయించి తీరునని విశ్వాసముతో మేము పోరాడుచున్నాము.

క్రొత్త పంచాంగములు

(1) శ్రీయుతులు దూళిపాళ సత్యనారాయణ సిద్ధాంతి వెంకట సుబ్రహ్మణ్య సోమయాజి గార్లచే గుణింపబడినది, ప్రాప్తిస్థానం: గోలి హారథ్యశీ ...

(2) మేడిపల్లి వీరరాఘవ సిద్ధాంతి గారిచే గుణింప బడినది. జగ్గయ్యపేట.

(3) విజయ కంటల పంచాంగం. శ్రీగాలిబండి సత్యనారాయణ సిద్ధాంతిగారిచే గుణియింపబడినది. సార్వభౌమ ... గవర్నర్ పేట, విజయవాడ.

(4) మైసూరు సిద్ధాంత పంచాంగం (కన్నడం) సిద్ధాంతి ఎం. ఎస్. చంద్రశేఖరస్వామి గారిచే గుణియింపబడినది. జ్యోతిర్మందిరం మైసూరు.

రంగూన్‌లో గృహదహనాలు

రంగూన్, మార్చి 18: రంగూన్‌లో ఇటీవల జరిగిన గృహదహనాలలో నష్టపడినవారి పునరుద్ధరణ నిధి కోసం పాన్ (ఫొన్నిసోటా)లోని స్వతంత్ర ఆసియా కమిటీవారు 10 వేల డాలర్లు విరాళం యిచ్చారు.

అమెరికన్ ఇన్ఫర్మేషన్ లైబ్రరీలో మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశగారు పిల్లల పుస్తకమొకటి పరిశీలిస్తున్న దృశ్యం. లైబ్రరీ డైరెక్టర్ రూత్ కోయిను పతి లైబ్రరీ కార్యక్రమాలను గవర్నరుగారికి వివరించింది.



ప్రకటన

మార్చి 16 వ తేదీ తెలుగు సంవత్సరాది యుగుటచే మా కార్యాలయమునకు సెలవు. కాన 17-వ తేదిగల పత్రిక వెలువడదు. — మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ ప్రథమ 1953 సం॥ మార్చి 16 సోమవారం పా॥ ప్రథమ వ 12-50 ఉ భా॥ పా 4-44 వర్జ్యం రా 8-26 ల 4-52వు. తెలుగు సంవత్సరాది

శు॥ ద్వితీయ మార్చి 17 మంగళవారం మం॥ ద్వితీయ వ 9.29 రేవ వ 2-11 వర్జ్యం లేదు

ఆంధ్రపత్రిక

[illegible] (మహాభారతము)

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ ప్రథమ సోమవారం

ఉగాది

ఉగాది వచ్చింది. నూత్న వత్సరానికి స్వాగతం. గడిచిన వత్సరం మన జీవితంలో అంత ర్భాగమే అయిపోయింది స్వాగతం, చెల్లిన్లు, వీడ్కోలు, "కాలా"నికి చెల్లదు.

ఉగాది విశిష్టత ఏమిటి! ఎన్ని పండుగలు లేవు? ఆరంభ ప్రాముఖ్యమేనా? అంతకన్న కూడ విశేషమున్న పండుగ ఉగాది.

ప్రతి వ్యక్తిలోనూ గడిచిన జీవితాన్ని సింహావలోకనం చేసుకొనే స్థిరబుద్ధినీ, భవిష్యత్తుకై ఆశాసౌధాలు, నిర్మాణ పథకాలు నిర్ణయించుకొనే ఉజ్వల మానసిక ప్రవృత్తినీ, ఏక కాలంలో పురిగొల్పే పండగ ఉగాది ఒక్కటే. వరిమితంగానో, సరి వ్యాప్తంగానో, కుటుంబం, బంధువులు, మిత్రులు, రాష్ట్రం, దేశం, ప్రపంచం — ఇన్నిటి కళ్యాణాన్నీ ఆకాంక్షిస్తూ, ఆ శుభాన్ని [illegible] అవలంబించే బుద్ధిని స్థిరపరుచుకొంటూ, సంఘ జీవన సదాశయ సిద్ధికై, యథాశక్తి తన కృషి సల్పించుకోటానికి, ఉగాదినాడు ప్రతివ్యక్తీ సిద్ధపడతాడు. వ్యక్తిగా బంధుమిత్రులను ఆహ్వానిస్తూ అభినందనలు వెలువరుస్తాడు. మానవుని సమిష్టి మానవునిగా అవర్ణవ్యక్తిగా వ్యవహరించమని హెచ్చరించే, కాల పురుషుని జయ ఘంటికా రావాలు ఉగాది పండుగలు.

ఉగాదినాడు తొలిముద్దగా ఆరు రుచులతో చిన్నదైన, వేపపూవు, పచ్చడి తినటం మన సంప్రదాయం మనకు చెప్పింది. [illegible] దీనితో మన వత్సర జీవిత ప్రారంభమవుతుంది. [illegible] కూడా గుణపాఠ మవుతుంది. [illegible]

పుత్తో పాటు, చేదు, వగరు, కారం కూడా మ్రింగక తప్పదు. మ్రింగకపోతే ఆరోగ్యం లేదు. కాని ఆ మ్రింగటం వ్యగ్రం అవకారం లేకుండా చేసుకొటం నేర్చుకోమనే, వేపపూత పచ్చడి తినటంలో మన పూర్వులు మనకు జ్ఞానబోధ చేశారు.

భారతదేశంలో ఈనాడు, ఆంధ్రమూల వ్యవహారికుల కందరికీ ఉగాది. జనసంఖ్యలో అధికసంఖ్యాకం తెలుగువారే. ఈ రోజు తెలుగుపండుగ. నిజానికి ఈ నాటికి సరిగ్గా ఆంధ్ర రాష్ట్రం సిద్ధించి ఉంటే, ఇది తెలుగుదరిత్రలో ప్రముఖ దినంగా వర్ధిల్లేది. ఏమైనా ఆ భాగ్యం విజయ సంవత్సరం తప్పకుండా దక్కించుకోగలదన్న విశ్వాసం ఆంధ్ర ప్రజలకు రూఢి ఐపోయింది. కాని ఈ ఆంధ్రరాష్ట్రావతరణలో ఉగాది నాటిలాగే మనం ఎంతో చేదు మింగటం అలవాటు చేసుకో వలసి ఉంది. మన నాయకులు, ఎంత చేదుగా కనబడ్డానా, ప్రతి నాయకుల భావాలను యథాశక్తి మాత్రంగానైనా స్వీకరించి, సమిష్టి కృషిని, ఫలవంతంగానూ ఆరోగ్యవంతంగానూ నిర్వహించుకొని రావలసిన అవసరం ఎక్కువగా ఉంది.

గత సంవత్సర సింహావలోకనం, ఉచితమైన ఆశల, అడియాసల యథాస్వరూపాలను ఎవరికివారు నిర్ణయించుకొనేందుకు, ఉచితమైన ఆచరణలను, కృషిని, అవలంబించుకొనేందుకు, మనస్సామర్థ్యం ఏర్పరచాలి తప్ప, మన శక్తిలోపం వల్ల కలిగిన వైఫల్యాలను, ఇతరత్రింగా మననం చేసుకొంటూ, పరస్పర ద్వేషాలను పెంపొందించుకోటానికి ప్రాతిపదిక కాకూడదు. శత్రుత్వాలు మరిచిపోయి, పునస్సైత్రీప్రారంభాలకు, సమిష్టి కృషికి, ప్రాతిపదిక కాగలిగినపుడే, గత ఆలోకనం, ప్రయోజనకారి కాగల్గుతుంది. ఆంధ్ర రాష్ట్ర అవతరణ సమయంలో ప్రజలు, నాయకులు, కూడా ఈ దృష్టితో కృషి చేస్తేనే, మన నూత్న రాష్ట్రం బాలారిష్టాలు గడిచి, తెలుగుల ఆశయాలను సిద్ధింప చేస్తుంది. ఆంధ్ర జనావళి అభ్యుదయం పొందాలనే అందరం ఆకాంక్షిద్దాం! ఇవే అందరకు మా శుభాకాంక్షలు.

కాంగ్రెస్ నియమ నిబంధనల మార్పు

ఉపసంఘ సమావేశం: రాష్ట్ర కాంగ్రెసులకు ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 14: కాంగ్రెసు కార్యవర్గం నియమించిన కాన్‌స్టిట్యూషన్ కమిటీ ఈ రోజ ఇక్కడ సమావేశమై, కాంగ్రెసు నిబంధనావళిలో చేయవలసిన మార్పులను గూర్చి చర్చించింది. కమిటీ సమావేశానికి ఖల్వం (?) [illegible], ప్రొ॥ ఎస్. ఎన్. అగర్వాల్, యం. ఎస్. [illegible], లాల్ బహదూర్ శాస్త్రి, [illegible] ఎన్. వి. గాడ్గిల్, డి. క. [illegible] హాజరైనారు.

నిబంధనావళిలో చేయవలసిన మార్పులను గురించి తమ అభిప్రాయాలను పంపవలసిందిగా కోరుతూ సబ్ కమిటీ వారు ప్రదేశ కాంగ్రెసు కమిటీలకు సర్క్యులర్లు జారీచేశారు.

సబ్ కమిటీవారు ఏప్రిలు 15 వ తేదీ లోపల తమ అభిప్రాయాలను తెలియ చేయాలని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు

రిటైర్మెంటు వయస్సు 58 కి హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 15: [illegible]

పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమల పట్ల నిరాదరణ

ఉత్పత్తి యజమానుల వార్షిక సభలో సర్ ఎం. విశ్వేశ్వరయ్యగారి విమర్శ

నాగపూర్, మార్చి 14: "ప్రయివేటు పరిశ్రమలకు తగినంత ప్రోత్సాహం లభించ లేదు. పరిశ్రమలను జాతీయం చేసే అపేక్షను ప్రభుత్వంవారు మొదట వెల్లడించి ప్రతిఘటన తీవ్రంగా వుండడం వల్ల తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. ప్రభుత్వంవారి పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు తగినంత ప్రాముఖ్యము, ప్రాధాన్యము లభించ లేదు" అని సర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారు అ. భా. ఉత్పత్తి దార్ల సంఘం 13 వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ అన్నారు.

భారతదేశ [illegible] వాంఛనీయమైనదే. అవసరమైనదే. కాని అది సిద్ధించడానికి చాలా కాలం పట్టుతుంది. శీఘ్రంగా తెలివి [illegible] లతో పరిశ్రమలను వృద్ధిచేస్తే దారిద్ర్య సమస్య, నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతవి. [illegible] వ్యవసాయ వృద్ధివల్ల భాగ్యవంతమైన దేశాలు పశ్చిమఖండంలో అనేకం వున్నాయి. ఆహార విషయంలో [illegible] కాకపోయినా పారిశ్రామికాభివృద్ధివల్ల భాగ్యవంతమైనవి. ఆహార స్వయం సమృద్ధి విషయమై ఆలోచించకుండా పరిశ్రమలను వృద్ధిచేయాలని నేను చెప్పడంలేదు. భారతదేశ [illegible] పారిశ్రామికాభివృద్ధి చాలా వెనకబడి వుండడంవల్ల పారిశ్రామికాభివృద్ధికి నేను ప్రాధాన్యమిస్తున్నాను.

పరిశ్రమలను అభివృద్ధి చేసే అతురత ప్రభుత్వం వారికి వున్నట్లయితే చాలా వెనకబడివున్న ఇక్కడ కుటీర విద్యా(?) పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి మొదట ప్రభుత్వంవారు పూనుకోవల్సింది. [illegible] స్వతంత్ర దేశ ప్రభుత్వము [illegible] వెనకబడిపోయిన పరిశ్రమలను వృద్ధి చేయడంలోను అప్రమత్తంగా వుండాలి.

మన దేశంలో 100 కి 80 మంది ఇంకా నిరక్షరాస్యులుగా వున్నారు. జనసామాన్యమును విద్యావంతులనుగా చేయడం ముఖ్యమవడంవల్ల పంచవర్ష ప్రణాళిక సామాన్యజనుల విద్యకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాల్సింది. పరిశ్రమలను నిర్వహించే ప్రస్తుత పద్ధతి ప్రాచీనమైనది. [illegible]

ఆంధ్రలో ఎన్నికలు అనివార్యం కాగలవు

ఖర్గపురం సభలో స్వామి సీతారాం ఉద్ఘాటన

ఖర్గపురం మార్చి 12: రాష్ట్రం ఏర్పడిగానే ఆంధ్రుల కష్టాలు గట్టెక్కవు. మిశ్రమ ప్రభుత్వం పటిష్టమైన ప్రభుత్వం కానేరదు కనుక ఆంధ్ర దేశంలో ఎన్నికలు అనివార్యం కాగలవు అంటూ స్వామి సీతారాం యిటీవల యిక్కడ జరిగిన బహిరంగ సభలో వుద్ఘాటించారు. ఈ సభను స్థానిక ఆంధ్రసంఘంవారు యేర్పాటు చేశారు. శ్రీ స్వామి సీతారాంగారు చాందిల్‌లో జరిగిన సర్వోదయ ప్రదర్శనంలో బాబూ జేంద్రప్రసాదును కలుసుకుని తిరిగినడుతూ మార్గమధ్యంలో యిక్కడ [illegible]. రాజేంద్రప్రసాదుతో తాము జరిపిన సంప్రతింపులు గురించి ప్రస్తావిస్తూ స్వామీజీ యిలా అన్నారు.

స్వామీజీ [illegible] ఆంధ్రులకు అనుకూలంగానే వుండగలవు. కేంద్రప్రభుత్వానికి వాంఛనీయాలు అందడం వారు వాటిని పరిశీలించడం పూర్తి అయింది. బహుశా త్వరలోనే ప్రకటన జరగవచ్చు అన్నారు.

ప్రజాస్వామిక వర్గాల కలయిక అవసరం

చీరాల ప్రముఖుల విజ్ఞప్తి

చీరాల, మార్చి 14: త్యాగమూర్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మాహుతి ఫలితంగా ఆంధ్రరాష్ట్రం సిద్ధించనున్నది. ఈ పరిస్థితిలో కొందరు తిరిగి ఎన్నికలు జరిపించాలని కోరుతున్నారు. ఇది చాలా అసమంజసం. ఎన్నికలకు ఎంత ఖర్చు అవుతుందో ఎవరికీ తెలియని విషయం కాదు. ఆంధ్ర నాయకులలో ఐక్యత కుదరనప్పుడు ఎన్ని యెన్నికలు జరిగినా ఫలితం శూన్యమే. కనుక ఈ పరిస్థితిలో ప్రజాస్వామ్య వర్గాలైన కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, కృషికార్ లోక్ పార్టీ కొందరు స్వతంత్రులు కలిస్తేనే గాని సుస్థిర ప్రభుత్వ మేర్పడదు. కనీసం 80 మంది నా కలవాలి. అంతేగాక వైతే తమ కుల వ్యక్తిగత వైఖరి సమసిపోగలదు. అందుచేత నాయకులంతా తమ విభేదాలు విస్మరించి సుస్థిర ప్రభుత్వ నిర్మాణానికై కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము" అంటూ చీరాల ప్రముఖులు శ్రీ జి. ముసలయ్యగారి అధ్యక్షతన 11 వ తేదీన సమావేశమై ఒక ప్రకటన చేశారు. శ్రీ అక్కల కోటయ్య, కట్టు వంకటేశ్వర్లు, జనాబ్ సౌదాగర్ ఉస్మాన్ అలీ బేగ్ సాహెబ్, దామర్ల శ్రీరాములు గార్లు యీ సమావేశంలో పాల్గొన్నారు.

సెల్విన్ లాయిడ్ ప్రసంగం

లండన్, మార్చి 15: ఇటీవల కొంత నీయమైన సంఘటనలు కొన్ని జరిగినప్పటికీ, మొత్తంమీదమాత్రం తృతీయ ప్రపంచ సంగ్రామ ప్రమాదం ఇప్పుడు వెనకబట్టిందని తోస్తున్నదని, బ్రిటిషు విదేశాంగశాఖ స్టేట్ మంత్రి సెల్విన్ లాయిడ్ గత రాత్రి ప్రకటించాడు.

'సిటీబస్ సర్వీస్‌ను పురపాలక సంఘానికి స్వాధీనం చెయ్యాలి'

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థన: 1953-54 బడ్జెట్ వివరాలు

విజయవాడ, మార్చి 13: విజయవాడ పురపాలక సంఘ సమావేశము నిన్న సాయంత్రం డాక్టరు తెన్నేటి చలపతిరావుగారి అధ్యక్షతన జరిగింది. 1952-53 సంవత్సరపు రివైజ్డు బడ్జెటును, 1953-54 సంవత్సరపు బడ్జెటు అంచనాలను పురపాలక సంఘంవారు ఆ సమావేశంలో ఆమోదించారు.

తగిన పరిహారమిచ్చి ప్రస్తుతం పురపాలక సంఘ ఆధ్వర్యములో నడుపబడుచున్న ఉన్నత పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉన్నత విద్యా బాధ్యతను పురపాలక సంఘం నుంచి ప్రభుత్వం స్వీకరించాలని కోరుతూ ఈ సందర్భంలో ఒక తీర్మానం చేశారు. "సిటీ బస్సు సర్వీసును" పురపాలక సంఘానికి యిప్పించాలని, పురపాలకసంఘం తోలూరు రోడ్లపై తిరిగే మోటార్ల సంఖ్య దిన దినానికి ఎక్కువవుతున్నందున మోటారుబండ్ల పన్నుల చట్ట ప్రకారం పురపాలక సంఘానికి రావలసిన గ్రాంటును ఎక్కువ చెయ్యాలని, ప్రభుత్వాన్ని కోరుతూ గూడ తీర్మానం చేశారు.

88 రూపాయలకు తక్కువ అద్దె విలువగల యిండ్లను యింటిపన్నుల నుంచి మినహాయించుటకు అనుమతించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వారొక తీర్మానం చేశారు. పురపాలక సంఘములో తక్కువ జీతం తెచ్చుకొనే ఉద్యోగులకు యింటి అద్దె అలవెన్సునిచ్చుటకు యిదివరలో చేయబడిన తీర్మానమును పునరుద్ఘాటిస్తూ, ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినంటనే, యిందుకు కావలసిన సొమ్మును పురపాలకసంఘ నిధులనుంచి కేటాయించగలమని ప్రభుత్వమునకు హామీనిస్తూ మరొక తీర్మానం చేశారు.

1953-54 సంవత్సరపు బడ్జెటు అంచనాలు

కమీషనరు శ్రీ బి. సూర్యనారాయణరావుగారు ప్రతిపాదించిన బడ్జెటు అంచనాలలో ఈ క్రిందవిధం [illegible]

[illegible]

విద్యాపద్దు క్రింద వ్యయం

ఉన్నతవిద్యపద్దు క్రింద వాదర్తి సుందరమ్మ మిడిల్ స్కూలు భవనములు పెంచుటకు రు 35 వేలు, డాక్టరు చలపతిరావు గాంధీ మునిసిపలు హైస్కూలులో అదనపు వసతులకు రు 35 వేలు, సి. వి. ఆర్. జి. యం. హైస్కూలులో అదనపు వసతులకు రు 35 వేలు, గాంధీజీ మునిసిపలు హైస్కూలులో గాంధీవిగ్రహము నెలకొల్పడానికి రు 4 వేలు, శ్రీ పొట్టి శ్రీరాములు [illegible] కటాయించబడింది.

[illegible]

ఆంధ్రాభ్యున్నతికి ప్రజాస్వామిక శక్తుల కలయిక

అవసరమని విజయవాడ సభలో సత్యనారాయణరాజు, కాశేశ్వరరావు ప్రభృతుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, మార్చి 13: "నూతన ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా కృషి చేస్తే ఆంధ్రులు గొప్ప భవిష్యత్తును సాధించగలుగుతారు. గతంలో జరిగిన పొరపాట్లను మర్చిపోయి, మనమంతా ఏకత్రాటిపై నడిచి మన పురోభివృద్ధికి కృషి చేయాలి" అని నిన్న సాయంత్రం ఆంధ్రప్రదేశ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు యిక్కడ అన్సారీ పార్కులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆంధ్రదేశంలోని ప్రజాస్వామిక శక్తులకు విజ్ఞప్తి చేశారు. సభకు ఆంధ్రప్రదేశ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు తమ ప్రసంగంలో ఆంధ్రరాష్ట్రోద్యమ చరిత్రను సమీక్షిస్తూ యిలా చెప్పారు. "భారత స్వాతంత్ర్య సమరం పార్టీకు ముందు స్వాతంత్ర్యసమరమే ప్రధానంగా ఎంచబడింది. రాష్ట్రోద్యమం దాని తరువాతిదని నిశ్చయించుకొని ఆంధ్రులు ఆడ, మగ, బాల, వృద్ధ తారతమ్యం లేకుండా స్వాతంత్ర్య సమరంలో పాల్గొని స్వాతంత్ర్యోద్యమంలో అందరికంటె ముందంజ వేశారు. స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారతదేశం ఎన్నో సమస్యల నెదుర్కొనవలసివచ్చింది. అందులో శరణార్థుల పునరావాస సమస్య ముఖ్యమైనది. ఈ సమస్యను చక్కగా పరిష్కరించుకొంటున్నాము. కాంగ్రెసు పరిపాలనవలన భారతదేశం అనర్థాల పాలయిందని రాజకీయ శత్రువులు నిందలు వేస్తున్నారు. కాని కాంగ్రెసు ప్రజలకు చేసిన వాగ్దానాలలో జమీందారీ రద్దువిషయం ముఖ్యమయింది. నూటికి 99 పాళ్ళు చెల్లించుకుంది. అన్నిటికంటె ముఖ్యమైనది కాంగ్రెసు పరిపాలనలోనికి వచ్చినవెంటనే దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం యేర్పాటు వాగ్దానం చేసింది. ప్రపంచంలో కనివిని యెరుగని భారీయెత్తున వయోజన వోటింగు పద్ధతిపై ఎన్నికలు జరిపి, రాష్ట్రాలలోను, కేంద్రంలోను ప్రజాస్వామిక ప్రభుత్వాలను యేర్పాటు చేయించింది. దేశంలో భూమిసంస్కరణకు సంబంధించిన శాసనములను తయారుచేయించి, అమలు జరుపుతున్నది. దేశ పురోభివృద్ధికి పంచవర్ష ప్రణాళికను తయారుచేసి, అనుసరించ[illegible]

సమైక్యంగా కృషి చేసినచో మన కష్టాలు గట్టెక్క గలవని నా విశ్వాసం. అందుకే అందరు కృషి చేయాలి."

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ కొండ కూర్మన్న గారు ప్రసంగిస్తూ, ఇలా అన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగినతరువాత ఫలితాలనుబట్టి మిగతా భాషా రాష్ట్రాల స్థాపన విషయం పరిశీలించబడగలదని హైదరాబాదు కాంగ్రెసు మహాసభలో స్పష్టం చెయ్యబడింది.

ఆంధ్రరాష్ట్రంలోని ఫలితాలపై మిగతా భాషా రాష్ట్రాల సమస్య ఆధారపడివున్నది. ఆంధ్రదేశంలోని ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యమై నిజాయితీతో ఆంధ్రదేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు నిద్రావస్థనుంచి మేల్కొని తమకంటే అదృష్టహీనులైన రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల బాధ్యతను గూడా కొంత వహించవలయునని విజ్ఞప్తిచేశారు. ఆంధ్రులు ఐకమత్యం [illegible]

[illegible]

యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ భవిష్యత్తు

ఆదిత్యన్ ప్రకటన

కోయంబత్తూరు, మార్చి 15: శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ గారు యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటు నాయకులు ఆంధ్రరాష్ట్రం ఏర్పడినమీదట తమ పార్టీ సంఖ్యాబలం సగానికి తగ్గిపోయినప్పటికీ అపుడుకూడా వ్యవహరిస్తానే ఉండగలదని చెప్పారు.

ఇక్కడి పత్రికా ప్రతినిధులతో ముచ్చటించిన శ్రీ ఆదిత్యన్ గారు రాష్ట్రఅసెంబ్లీ ఉపఎన్నికలలో యు. డి. యఫ్. పోటీ చేయగలదని అన్నారు. ఆంధ్ర రాజధాని మదరాసు నగరం తాత్కాలికంగానైనా ఉండరాదని యు. డి. ఎఫ్. ఇదివరలనే అభిప్రాయం వెల్లడించి సరిహద్దు నిర్ణాయక సంఘమును నియమించవలసినదని కూడా పార్టీ వారు కోరియున్నారని వారు తెలిపారు.

ఆంధ్రరాష్ట్ర మహిళా సమావేశం

మద్రాసు, మార్చి 14. ఏప్రిల్ 4, 5 తేదీలలో ఘంటసాలలో ఆంధ్రరాష్ట్ర మహిళా సమావేశం జరగగలదని, జిల్లాసంఘాలవారు ప్రతినిధులను ఎన్నుకొని పంపాలని ఆంధ్రరాష్ట్ర మహిళా సభ అధ్యక్షురాలు [illegible] కోరుతున్నారు.

(బి) ఫార్మసీ శిక్షణ

[illegible]

మద్రాసు కౌన్సిల్ ఉప ఎన్నికకు మరి ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు

శాసనసభ కాంగ్రెసు పార్టీ నిర్ణయం

మదరాసు, మార్చి 15: మదరాసు శాసనసభ కాంగ్రెసుపార్టీవారు నిన్న సాయంత్రం సమావేశమై మదరాసు కౌన్సిలుకు తిరిగి జరిగే 24 గురు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెసుతరఫున ఇదివరకు యెంపిక చేయబడిన 10 మందిగాక మరి యిద్దరిని ఎక్కువగా నిలబెట్ట తీర్మానించి యున్నారు. ఇదువరకటి అభ్యర్థులుగాక కొత్తగా శ్రీ యం. భక్తవత్సలం గారిని (మాజీమంత్రి), బళ్ళారినుండి శ్రీ యం. యం. పాటిల్ గారిని నిలుపదలచి యున్నారు. అసెంబ్లీసభ యిప్పుడు కాంగ్రెసు సంఖ్యాబలం కొంత హెచ్చినందున యిద్దరు కొత్త అభ్యర్థులను అదనంగా వారు నిలబెట్టున్నారు. శాసనసభా పార్టీసభ్యులు ఎవరెవరు నిర్ణయ [illegible] వుండవలెననీ, అలా కాకుండా ఉండేవారి పేర్లు తమకు తెలుపవలసిందని పి. ఐ. టి. వి. వారు పంపించుచున్న సర్క్యులరు సభ్య[illegible] లగనున్నదని [illegible] తెలుస్తున్నది.

నిన్న రాత్రి 7 గంటలకు ప్రారంభమైన పార్టీ సమావేశం సుమారు ఒక గంటసేపు జరిగింది. కాంగ్రెసు శాసన సభ్యులు గాక కొందరు ముస్లింలీగు సభ్యులు, ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యీ సమావేశానికి హాజరైనారు.

శ్రీ బి. వెంకటరత్నం దాసుగారి ప్రకటన

విజయవాడ, మార్చి 11: ఈ నెల 16 న మంత్రి శ్రీ పరిటి వయ్యగారు ఇక్కడికు వచ్చు సందర్భంలో వారికి [illegible] సన్మానం జరుగనున్నది. కనుక అందరు పాల్గొనాలని శ్రీ బి. వెంకటరత్నం దాసుగారు ప్రకటిస్తున్నారు.

కర్షక విప్లవ నివారణకు దున్నేవానికే భూమి

కేవలం భూస్వామ్యాన్ని రద్దుచేసినంతమాత్రాన చాలదని జగ్జీవన్ రామ్ అభిప్రాయం

కలకత్తా, మార్చి 14: "కర్షక విప్లవం రాకుండా వుండాలంటే భూమిని దున్నేవారికి మళ్లీదాన్ని పంచడం అవసరము" అని భారత ప్రభుత్వ తపాలా, తంతి శాఖమంత్రి శ్రీ జగజీవన్ రామ్ నిన్న సాయంకాలం యిక్కడ మహాసభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

విప్లవమే వచ్చేటట్లయితే అది [illegible] వుండడవచ్చు [illegible] అని చెప్పుతూ మంత్రి ఇలా అన్నారు: భూస్వామ్యమును రద్దుచేయడం చాలదు. భూమిని పంచడం ముఖ్యము. భూమి కొరకు దేవి [illegible] యున్న దానికి భారతదేశంలో తగినంత [illegible]

ఆధారమైన గ్రామీణ వ్యవస్థా స్థాపనకు కాంగ్రెసు కట్టుబడివున్నది. కాని మహాత్ముని [illegible] గాంధీ మహాత్ముని భావాలననుసరించి మనము గ్రామీణవ్యవస్థ స్థాపించాలి. ఆర్థిక, సాంఘిక విషయములలో [illegible] మనం నిర్మించాలి. అందరు [illegible] వుండే వ్యవస్థను [illegible] కాకం అందరికీ [illegible] వ్యవస్థను మనం నెలకొల్పాలి."

[illegible]

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపై రేపోమాపో కేంద్రప్రభుత్వ నిర్ణయం

జపాన్‌లో యోషిడా మంత్రివర్గ పతనం

అవిశ్వాస తీర్మాన ఫలితం

ఏప్రిల్‌లో 'డయెట్'కు కొత్త ఎన్నికల అవకాశం

టోకియో, మార్చి 14 : జపాను పార్లమెంటు ఈ వేళ షిగేరు యోషిడా ప్రభుత్వం మీద విశ్వాసరాహిత్య తీర్మానం చేసింది. లిబరల్ పార్టీనుంచి 20 మందికిపైగా సభ్యులు చీలిపోవటంతో పార్లమెంటులో యోషిడా సంఖ్యాబలం మెజారిటీనుంచి మైనారిటీలోకి దిగజారింది.

విశ్వాస రాహిత్య తీర్మానానికి అనుకూలంగా 229 మంది సభ్యులున్నూ, వ్యతిరేకంగా 218 మంది సభ్యులున్నూ వోటు చేశారు.

పార్లమెంటు సభ్యులు మొత్తం 466 మంది. యోషిడా అనుయాయులు లిబరల్ పార్టీ సభ్యులు మొదట్లో 245 మంది దాకా వుండేవారు. విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదించబడిన తర్వాత అరగంటకు యోషిడా డయెట్టు (దిగువ సభను) రద్దు చేసినట్లుగా ప్రకటించాడు. కొత్త సభకు (డయెట్) కొత్త ఎన్నికలు ఏప్రిల్ 19వ తేదీన జరుగుతాయి. [illegible]

పెట్రోల్ సమస్య

బ్రిటన్ - పర్షియా చర్చలు భగ్నమైనట్లేనట

న్యూయార్కు, మార్చి 14 : పెట్రోల్ సమస్యా పరిష్కారం సందర్భంలో బ్రిటన్ - పర్షియా లకు జరుగుతున్న సంప్రతింపులు భగ్నమైనట్లేనని అమెరికన్ పత్రికలు వార్తలు ప్రకటించాయి.

చర్చిల్ తర్వాత ప్రధాని ఎవరు?

[illegible] బ్రిటిషు ఆర్థికమంత్రి బట్లర్ [illegible] చర్చిల్ తర్వాత ప్రధాని అవుతారటగా అని పత్రికలవారు ప్రశ్నించగా చర్చిల్ ఎప్పుడు విరమించేది ఆయనకే తెలుసు అన్నారు. ఇంతకీ ప్రధాని ఎవరవుతారో [illegible] అన్నారు.

అధికార ప్రకటనలోనే రాజధానిసంగ తీ పేర్కొనే అవకాశం

గవర్నరుగా చందులాల్ త్రివేదీ నియామకం అత్యంత సంభవం

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 15 : ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించి న్యాయమూర్తి శ్రీ వాంచూ సమర్పించిన నివేదికపై కేంద్రప్రభుత్వనిర్ణయం నేడో, రేపో ప్రకటింపబడవచ్చును.

ఈ ప్రకటనలోనే ఆంధ్రరాజధాని ఎక్కడ ఏర్పడేదీ, హైకోర్టు ఎక్కడవుండేదీ కేంద్రప్రభుత్వం వెల్లడించగలదు. మద్రాసులో తాత్కాలిక రాజధానిని ఏర్పరిచే అవకాశం పూర్తిగా పోయినందున ఆంధ్రరాజధానికి సంబంధించి 'తాత్కాలిక' 'శాశ్వత' అనే విచక్షణను కేంద్రప్రభుత్వం ఈ ప్రకటనలో చేయకపోవచ్చును. నెల్లూరే ఆంధ్రరాజధానిగా ఏర్పడగలదు. శాశ్వతరాజధానికూడా అదే వచ్చును.

కొత్తగా రాష్ట్రం ఏర్పడుతూ వున్నందువల్ల ప్రభుత్వ [illegible] ప్రభుత్వం భావిస్తున్నది. మూర్పుపం జాబ్ గవర్నరుగా వుండిన శ్రీ చందులాల్ త్రివేది ఆంధ్రకు మొదటి గవర్నరు కావచ్చును.

నెల్లూరులో రాజధాని స్థాపనాది కార్యాలను పరిశీలించేందుకు త్వరలో ఒక బయాధికారులను కేంద్రప్రభుత్వ ఇంజనీర్లు నూతన రాజధానికి కావలసిన భవనాల నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించి ఆ భవనాలకు సంబంధించిన అంచనాలుకూడా తయారు చేయవచ్చును. వీరు ఆంధ్రలో ఒక్క నెల్లూరునే కాక మిగతా పట్టణాలను కూడా పరిశీలించవలసి వుంటుందని తెలుస్తున్నది.

టెలిగ్రాఫ్ శాఖ శతవార్షికోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 15 : [illegible] టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు శతవార్షికోత్సవం జరుగుతుంది. యీ సందర్భంలో కలకత్తా, బొంబాయి, మద్రాసు ఢిల్లీవంటి నగరాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేయటమే కాక, టెలికమ్యూనికేషన్ శాస్త్రం [illegible] ఇంజనీర్లు యీ సమావేశం జరుపుతారు.

ఆటంబాంబును మించిన బాంబు

ఉన్నదని అమెరికన్ సెనేటర్ వైలీ ప్రకటన

చికాగో, మార్చి 13 : [illegible] సెనెట్ విదేశాంగ వ్యవహారాల సంఘాధ్యక్షుడు అలెగ్జాండర్ వైలీ నేడు అమెరికన్ల హితోపదేశం చేశారు.

గడచిన కొంచెం రోజులలో జరిగిన సంఘటనలు చూస్తే 'ఇదంతా ఏమిటి?' అనిపించింది. [illegible]

నారిమన్ ఈజిప్టు రాకకు అనుమతి

కైరో, మార్చి 14 : ఈజిప్టు మాజీ రాజు ఫరూక్ భార్య నారిమన్ తిరిగి ఈజిప్టు వచ్చేందుకు స్వదేశానికి రావచ్చునని ప్రధాని నజీబ్ ఆమెకు తెలియచేసినట్లు తెలిసింది.

ఈ సెప్పుకు రద్దునో, అందుకేమైనా విధి నిషేధాలున్నాయో తెలుపవలసిందిగా ఆమె కోరింది. దానికిబదులు ఈ సమాధానం చెప్పబడిందని తెలిసింది.

ఆమెకు రాకకు విదేశాంగశాఖ సమ్మతించిందని నజీబ్ ఈ రాత్రి ప్రకటించారు. వచ్చే మంగళవారం నారిమన్ కైరో రాగలదని కోరుతున్నారు.

సూయెజ్ ప్రాంతంనుంచి బ్రిటిష్ సేనలకు ఉద్వాసన

కైరోలో రాయబారాలు ప్రారంభం

కైరో, మార్చి 13 : సూయెజ్ కాల్వ ప్రాంతంనుంచి బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించటం విషయమై బ్రిటన్ ఈజిప్టు ప్రతినిధుల మధ్య ఈ వేళ యిక్కడ అమెరికన్ రాయబారి జెఫర్సన్ కాఫ్రే సమక్షంలో దర్చలు ప్రారంభమైనవి.

ఈ దర్చలలో ఈజిప్టు ప్రభుత్వం తరఫున విదేశాంగ మంత్రి మహమ్మద్ ఫాజీ, బ్రిటిష్ ప్రభుత్వం తరఫున కైరోలోని బ్రిటిష్ రాయ[illegible]

సార్ రాల్ఫ్ స్టీవెన్సన్ పాల్గొన్నారు

డా॥ ఫాజీని సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ నిన్న కలుసుకొని ఈ విషయమై తొలి సంప్రతింపులు జరిపారు.

బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ విషయమై సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ ఈ వేళ ప్రధానమంత్రి నజీబ్‌తో కూడా 45 నిముషాలసేపు సంప్రతింపులు జరిపారు. [illegible]

'మొరాకోలో ఫ్రాన్సు హోదా మారాలి'

పారిస్, మార్చి 14 : మొరాకోలో ఫ్రాన్సు హోదా మారాలనీ, అయితే విభజనకంటే పరిణామానికే తాము కుతూహులురని మొరాకో సుల్తాన్ వీసీ మహమ్మద్ బెన్‌యూసఫ్ అన్నారు.

పాకిస్తాన్ విమానానికి ఘోరమైన ప్రమాదం

మొత్తం 16 మంది దుర్మరణం

ఢక్కా, మార్చి 14 : కరాచీనుంచి ఇక్కడికి వస్తున్న విమానం ఒకటి ఇవ్వాళ సరిహద్దున భారత యూనియన్‌లోని త్రిపురా సంస్థానంలో కూలిపోయింది. అందులోని 11 గురు ప్రయాణీకులూ, 5 గురు సిబ్బందీ చనిపోయారు.

ప్రయాణీకులలో ఆంగ్లేయుడు ఒకడు ఇండోనీషియాను ఒకడు తప్పితే మిగతా 9 మంది పాకిస్తానీలే.

10 విమానాలు ఈ పడిపోయిన విమానంకోసం మధ్యాహ్నం వరకూ గాలించాయి. కాని దానిజాడ ఏమీ కనిపించలేదు.

దక్షిణాఫ్రికా ఎన్నికలు

పోటీ లేకుండా ప్రధాని మలాన్ ఎన్నిక

జోహాన్స్‌బర్గ్, మార్చి 14 : దక్షిణాఫ్రికా అసెంబ్లీకి ప్రధాని మలాన్ పోటీ లేకుండా ఎన్నికైనాడు.

ఏప్రిల్ 15న జరిగే ఎన్నికలకు నామినేషన్లు వేసే గడువు నేటితో ముగిసింది.

మలాన్ పక్షానికి చెందిన మరో అభ్యర్థీ, ప్రతికూల పక్షమైన యునైటెడ్ పార్టీకి చెందిన 18 మందీ కూడా పోటీ లేకుండా ఎన్నికైనారు.

పాకిస్తాన్ రక్షణవ్యయం 15 కోట్లు తగ్గింపు

కొత్త బడ్జెట్‌లో కొద్ది మిగులు

కరాచీ, మార్చి 14 : పాకిస్తాన్ పార్లమెంటులో ఆర్థికశాఖామంత్రి మహమ్మదాలీ ఈ వేళ 1953-54 వ సంవత్సరపు బడ్జెట్టు ప్రతిపాదించారు. గత ఆరుసంవత్సరాలుగా పాకిస్తాన్ బడ్జెట్లలో మిగులే చూపబడుతోంది. క్రిందటి సంవత్సరపు బడ్జెటు 7.84 కోట్ల రూపాయల మిగులుతోవుండగా, ఈ సంవత్సరం బడ్జెటులో 14 లక్షలు మాత్రమే మిగులు చూపబడింది. రక్షణ వ్యయం 95 కోట్లనుంచి 80 కోట్లకు తగ్గించబడింది.

[illegible] 144.85 కోట్లుగానూ, వ్యయం 144.71 కోట్లుగానూ చూపించబడింది. ఈ 144.85 కోట్లలోను [illegible] 5.88 కోట్లు. [illegible]

[illegible] 150 రూ.లకు పెంచబడింది. [illegible] 1-4-0 నుంచి 2 రూ.కు [illegible]

ఉత్తరప్రదేశ్ ఉపాధ్యాయ మండలి శిబిరంపై పోలీసుల దాడి

అధ్యక్ష కార్యదర్శుల, కార్యకర్తల అరెస్టు

లక్నో, మార్చి 14 : పోలీసులు నేడు ఉత్తరప్రదేశ్ అధ్యాపక మండలివారి తాత్కాలిక శిబిరంపై దాడిచేసి ఆ మండలి అధ్యక్షుని, కార్యదర్శిని, మరి యిద్దరు కార్యకర్తలను అరెస్టుచేశారు. నిషిద్ధ ప్రదేశంలోనికి ప్రవేశించారనే నేరం [illegible] ఆరెస్టు చేశారు. నేటి సాయంకాలం యింకా 28 మంది సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

ఈ మండలి సత్యాగ్రహం ప్రారంభించినప్పటి నుంచీ యిప్పటివరకు 104 మంది అరెస్టయినారు.

జనసంఘ ప్రచారకుల అరెస్టు

[illegible], మార్చి 14 : [illegible] జనసంఘ ప్రచారకులను అరెస్టు చేశారు.

జమ్మూ పోలీసు కాల్పులలో మరణించిన వారి ఆస్తికలను [illegible]

[illegible] ఒక సెంట్రల్ [illegible] వుంటుంది.

జమ్ము, కాశ్మీరులకు విడిగా స్వయంపాలనాధికారం?

జమ్మూ, మార్చి 14 : జమ్ము కాశ్మీరులమధ్య పొరపొచ్చాన్ని సాధించే నిమిత్తం, సంస్థానంలోని ఈ రెండు రాష్ట్రాలకు దేనికి దానికి విడిగా స్వయంపరిపాలనాధికారం యివ్వాలని ప్రభుత్వనాయకులు అభిప్రాయపడుతున్నట్లు సంస్థాన రాజ్యాంగంలో యిందుకు చేయవలసిన ఏర్పాట్ల విషయమై ఉన్నతస్థాయిని సమాలోచనలు జరుగుతున్నట్లు ప్రభుత్వానికి సన్నిహితులైన వారివల్ల తెలియవచ్చింది.

సమితి ప్రధాన కార్యదర్శి పదవి

అందరికీ సమ్మతమయే వ్యక్తికోసం అన్వేషణ

[illegible], మార్చి 15 : సమితి కార్యదర్శి పదవికి అందరికీ సమ్మతమైన [illegible]

ఈ సభ్యులు - ఫ్రాన్సు, [illegible], అమెరికా, రష్యా, జాతీయచైనా [illegible]

150 వేల టన్నుల బర్మాబియ్యం కొనుగోలుకు ఒప్పందం

రంగూన్, మార్చి 14 : భారతప్రభుత్వం బర్మా ప్రభుత్వందగ్గర 150 వేల టన్నుల బియ్యం కొనుగోలు చేయడానికి నేడు ఒప్పందం చేసుకొన్నది. ఈ ఒప్పందంపై భారతప్రభుత్వం తరఫున ఇక్కడి వారి రాయబారి కె. కె. చెట్టూర్ సంతకం చేశారు.

పార్లమెంట్ జులై సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర బిల్లు ప్రతిపాదన

కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి సూచన

విభజన అనంతరం రెండు రాష్ట్రాలు సహకారంతో అభివృద్ధిచెందగలవని రాజాజీ ఆశాభావం

మదరాసు, మార్చి 15 : ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం లెజిస్లేటివు కవున్సిల్లో 1953-54 సంవత్సరపు బడ్జెటును సమర్పిస్తూ జులై నెలలోగాని పార్లమెంటులో ఆంధ్రరాష్ట్ర నిర్మాణబిల్లు ప్రతిపాదించబడకపోవచ్చని సూచించారు.

విభజన ఏర్పాట్లు పూర్తియై ఆయా ప్రభుత్వాలు ఏర్పడేవరకు ఈ బడ్జెటు కేవలం తాత్కాలికమని కూడ ముఖ్యమంత్రి అన్నారు.

ఏర్పడబోయే రెండు ప్రభుత్వాలు [illegible]

"ఆర్థికమంత్రి తరఫున 1953-54 సాలుకు బడ్జెటును నేను సమర్పిస్తున్నాను. ఆర్థికమంత్రి ఉపన్యాసము మీ చేతుల్లోనే వుంది. అందులో అన్నీ స్పష్టంగా చెప్పబడివున్నాయి.

ఇది కేవలం తాత్కాలికమైన బడ్జెటు. సంవత్సరం అంతమయ్యేలోగా [illegible] ఆంధ్రరాష్ట్రం అప్పటికి ఏర్పడివుండవచ్చును. [illegible]

క్షామనివారణ

1952-53 బడ్జెటులో రు. 52 కోట్లు [illegible] 331 [illegible]

పెట్టుబడి వ్యయం

[illegible]

బడ్జెటు కేటాయింపులు

[illegible]

బడ్జెట్ విశేషం

[illegible]

బర్మానుంచి చైనా సేనల నిష్క్రమణ

విమానదాడుల ఫలితం

రంగూన్, మార్చి 14 : [illegible]

క్రీడారంగం:

ఇండియా-వెస్ట్ ఇండీస్ క్రికెట్ టెస్ట్

364 పరుగులతో వె. ఇం. జట్టు మొదటి ఇన్నింగ్సు సమాప్తి

జార్జిటౌన్, మార్చి 14: ఇండియా, వెస్ట్ ఇండీస్ క్రికెట్ 4 వ టెస్టులో 4 వ రోజైన నేడు టీ వేళ అయిన కొంతసేపటికి వెస్టు ఇండీస్ జట్టు 364 పరుగులు తీసి అంతా అవుటైనారు.

తర్వాత ఇండియా జట్టు రెండో ఇన్నింగ్సు ప్రారంభించి ఆట ముగిసే సరికి ఎవ్వరూ అవుటు కాకుండా 28 పరుగులు తీశారు.

వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్సులో సి. ఎల్. వాల్కాట్ 125 పరుగులు తీశాడు. వీక్స్ 86, హోల్ట్ 66 పరుగులు తీశాడు. ఎక్స్ట్రాలు 9 వచ్చాయి.

దక్షిణాఫ్రికా న్యూజీలాండ్ క్రికెట్ టెస్ట్

ఆక్లాండ్, మార్చి 14: దక్షిణాఫ్రికా న్యూజీలాండ్ క్రికెట్ 2 వ టెస్టులో 2 వ రోజైన నేడు దక్షిణాఫ్రికా జట్టు 377 పరుగులతో మొదటి ఇన్నింగ్సు ముగించారు.

తర్వాత న్యూజీలాండ్ జట్టు ఆట ప్రారంభించి ముగింపు వేళకు 2 వికెట్ల నష్టానికి 74 పరుగులు తీశారు. ద. ఆఫ్రికా జట్టులో ఎండీన్ 116 పరుగులు తీశాడు.

బొంబై యులియర్డ్స్

బొంబై, మార్చి 14: ఇండియా క్రికెట్ క్లబ్ వారు నిర్వహించే బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్ నేడు రఫీక్ దీసా 671-481 తో టి. ఎ. సెల్వరాజ్ ను ఓడించారు.

మద్రాస్ చదరంగం

మద్రాసు, మార్చి 15: గ్రేడెడ్ చదరంగం పోటీల ఫైనల్ ఫలితాలు ఇలా వున్నాయి: 'ఎ' గ్రూపు:- గెలిచిన వారు: పి. ఎస్. వైద్యనాథన్, ఓడిన వారు-ఎ.వి. శ్రీరాములు 'బి' గ్రూపు:- గెలిచినవారు: టి. సుబ్రహ్మణ్యశెట్టి, ఓడినవారు ఎస్. మహాదేవన్. 'సి' గ్రూపు:- గెలిచినవారు టి. శ్యామసుందరమూర్తి, ఓడినవారు-పి. సత్యనారాయణ. కె. గోవిందశెట్టి, జె. ఆర్. కృష్ణమూర్తి కాన్సొలేషన్ ప్రైజులకు ఎంచబడినారు.

రంజీట్రాఫీ క్రికెట్

ఇండోర్, మార్చి 14: రంజీట్రాఫీ క్రికెట్ సెమీఫైనల్‌లో నేడు హోల్కార్ జట్టు 469 పరుగులతో మొదటి ఇన్నింగ్సు ముగించారు. అంతేకు మహారాష్ట్ర జట్టు మొదటి ఇన్నింగ్సు స్కోరు కంటే 188 పరుగులు ఎక్కువ తీశారన్నమాట.

అనంతరం మహారాష్ట్ర జట్టు రెండో ఇన్నింగ్సు ప్రారంభించి, ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 162 పరుగులు తీశారు.

హోల్కార్ జట్టులో రంగ్‌నేకర్ 150 పరుగులు తీశాడు. ఇతనూ ... 90 నిమిషాల్లో 111 పరుగులు తీశారు.

"మద్రాసులోనే ఆంధ్ర రాజధాని"

తూర్పు గోదావరిజిల్లా ప్రజాపార్టీ విజ్ఞప్తి

కాకినాడ, మార్చి 13: ...

కేంద్రవేతన నిర్ణయ సంఘం సిఫార్సులు

అమలుపరచాలని ఉపాధ్యాయ మహాసభ అభ్యర్థన

అంగర, మార్చి 13: కేంద్ర వేతన నిర్ణాయక సంఘం వారు సూచించిన రీతిగా జీతాలు యివ్వాలనీ, మేనెల మొదలు గ్రాంటు 25 % పెంచాలనీ, ఉపాధ్యాయుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యాసౌకర్యాలు కలుగ జేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ రామచంద్రపురం లక్ష్మీటాకీసు హాలులో 8 వ తేదీన శ్రీ బలుసు వెంకటాయుడు గారి అధ్యక్షతన జరిగిన రామచంద్రపురం తాలూకా ప్రాథమిక ఉపాధ్యాయ తృతీయ మహాసభలో తీర్మానించారు. ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితులను గురించి, విద్యావిధానంలో రావలసిన మార్పును గురించి అధ్యక్షులు ప్రసంగించారు. శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారు సంఘాభివృద్ధిని గురించి ఉపన్యసించారు. శ్రీ ఎ. ధర్మజగారు, సత్యనారాయణమూర్తి కుదప పట్టాభిగోడబ శ్రీరాములు గార్లు ప్రసంగించిన పిదప తీర్మానములు ఆమోదించారు. ఈ మహాసభకు సుమారు 1000 మంది ఉపాధ్యాయులు హాజరైనారు.

కోలారు జిల్లాకు బియ్యం దొంగరవాణా

పుంగనూరు, మార్చి 12: చిత్తూరు జిల్లాలోని మదనపల్లె, పుంగనూరు, పుల్లను పేరు తాలూకాలకు వర్తకులు కోస్తా ప్రాంతాలనుంచి బియ్యం దిగుమతి చేసుకుని మైసూరులోని కోలారు జిల్లాకు యెగుమతి చేయడం మూలాన బియ్యం ధరలు యిక్కడ విపరీతంగా పెరిగినవనీ ప్రభుత్వంవారు పరిశీలించి ఈ దొంగ రవాణాను అరికట్టి ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం లభించేటట్లు చేయాలనీ, తాలూకా కాంగ్రెసు క్షామనివారణ సంఘ కార్యదర్శి శ్రీ డి. ఎస్. సత్యంగారు ప్రకటిస్తున్నారు.

యువజన వైజ్ఞానిక మహాసభలు

గుడివాడ, మార్చి 12: కృష్ణాజిల్లా యువజన కార్యవర్గ సమావేశం శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారి అధ్యక్షతన 10 వ తేదీన సమావేశమై స్టాలిన్ మృతికి సంతాపం ప్రకటించారు. ఏప్రిల్ 28, 29, 30, తేదీల్లో వక్కలగడ్డలో యువజన వైజ్ఞానిక మహాసభలు జరపాలనీ, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో పాల్గొనేవారు ఏప్రిల్ 20 తేదీలోగా 'కార్యదర్శి, నివియువజనసంఘం, ...కి తెలియపరచాలనీ, తీర్మానించారు.

కాంగ్రెస్ సభ్యుడు ష్రాఫ్ వైఖరి

నిరసనగా పత్రికా ప్రతినిధుల వాకౌట్

హైదరాబాదు, మార్చి 14: ఆర్థికమంత్రి డిమాండ్లపై కోత తీర్మానాలను గురించి మాట్లాడడానికి యల్. కె. ష్రాఫ్‌గారు (కాంగ్రెసు) లేవంగానే నేడు ప్రెస్ గాలరీలోని పత్రికా ప్రతినిధులందరూ 'వాకౌట్' చేశారు. ఇటీవల మంత్రివర్గ ప్రతిపత్తి ఫలవచ్చినప్పుడు జరిగినట్టి కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ సమావేశంలో తమ రిపోర్టుల ప్రాఫ్‌గారు మాటుగా, అమర్యాదగా ప్రవర్తించినందుకు ఆయన ఉపన్యాసాన్ని తాము బహిష్కరింపదలచుకొన్నట్లు పత్రికా విలేఖర్లు చెప్పారు. సభలో జరిగే చర్చలు అప్పుడంగా అంతరంగికమైనవని, వార్తలకోసం విచారించడానికి లేదని ప్రాఫ్‌గారు ఆనాడు వీరిని బంపి వేసినట్లు అంటున్నారు. అసలు పత్రికా ప్రతినిధులలో ఎవరూ ఆయనను వార్తలడిగ లేదనీ, ఆయన ప్రకటన పట్టికారణం లేనిదనీ చెప్పారు.

నిజామునకు మినహాయింపు

హైదరాబాదు మోటారువాహనాల చట్టం క్రింద విధింపబడిన పన్నుల నుండి, రిజిస్ట్రేషన్ రుసుము నుండి రాజప్రముఖ్ నిజాం నవాబును మినహాయించినట్లు హోంమంత్రి బిందూగారు వి. హెచ్. వెంకటరామారావు (ఫంటు) గారి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. యూనియన్‌లో కలిసిపోయిన సంస్థానాల తాలూకు రాజప్రముఖులందరూ ఇలాగే మినహాయింపబడినారని కూడా బిందూగారు చెప్పారు. రాజప్రముఖ్ నిజాముగారికి 20 మోటారు కార్లూ, 8 బస్సులు, ఒక ట్రక్కు, ఒక ఆటోరిక్షా ఉన్నాయి.

కొత్తగూడెంలో నీటి యెద్దడి

కొత్తగూడెం, మార్చి 12: కొత్తగూడెం, రామవరం పట్టణములలో మంచినీటి కరువు నానాటికీ హెచ్చవుతున్నది. వేసంగి ప్రారంభంలోనే ప్రజలు నానాబాధలకు గురియవుతున్నారు. మంచి నడివేసంగిలో యింకా అవస్థపడుట సంభవించునా గదాయని చాల భయపడుతున్నారు. ఈ రెండుపట్టణములలోని ప్రజలు పూర్తిగా 'కాలరీ' నీటిసప్లయిమీదనే ఆధారపడియున్నారు. ఇటీవల చాల పనివారి కాలనీలలో నీటిపంపులను కంపెనీ యజమానులు తీసి వేసినట్లు తెలియుచున్నది.

నూలుబట్టలపై నిర్బంధాల సడలింపు

న్యూఢిల్లీ, మార్చి 13: భారత ప్రభుత్వం నూలుబట్టలపై నిర్బంధాలను ఇంకా సడలించింది. ముతక, మధ్యరకం బట్టలను ఇదివరకు నూటికి 80 వంతులు తమ ఇష్టం వచ్చిన వారికి అమ్ముకొనే అవకాశం. ఇంతవరకూ మిల్లులవారికి వుంది. ఈ సడలింపుతో ఆ పరిమితి నూటికి 85 వంతులకు పెరిగింది.

విద్య, గ్రామ పునర్నిర్మాణం, సహకార శాఖల వ్యయానికి హైద్రాబాద్ అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, మార్చి 14: విద్యా, గ్రామ పునర్నిర్మాణ, సహకార శాఖల మంత్రి జటీసింగ్ చౌహాన్ గారి రు. 5,25,34,200 ల గ్రాంటు డిమాండ్లను హైదరాబాదు శాసన సభవారు నేడు ఆమోదించారు. సభకు స్పీకరు వైద్యాగారు అధ్యక్షత వహించారు. 10 కోత తీర్మానాలు వోటింగులో ఓడిపోయాయి; 11 ఉపసంహరించుకోబడినవి.

చర్చలకు సమాధానమిస్తూ మంత్రి తీవ్రంగా ప్రసంగించారు: "విద్యా ... కృష్ణుల ... సాయపడి ప్రభుత్వ ... విధానమైన ... విషయం ... పూరింపలో ... సంస్థానంలో ... మరి 10 ఏండ్లలో ... రాష్ట్రంలో ... తేవడం ప్రభుత్వ ... పాలీసు ... చర్చలు ... పైగా చేటు ... విముఖంగా ... పైగా చేటు ... కాలలు పెట్టి ... అయితే పరిస్థితి ... ఉత్సాహం ... సెకండరీ, ... ర్థంగా ప్రభుత్వం చేతుల్లోనే ఉంది. బొంబాయిలో అట్లా కాదు. అక్కడి విద్యక్రింద ఖర్చవుతున్న మొత్తం రూ. 21 కోట్లలో 9 కోట్ల రూపాయలు ప్రజలవి.

కళాశాలల్లో విద్యాబోధనకు ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేయాలని కోరడమైతే బాగా నేవుంది కాని ఆచరణలో ఎదురయ్యే చిక్కులను సభ్యులు కాస్త గమనించాలి. విద్యావిధానంలో సెకండరీ దశయందు వ్యవసాయ విజ్ఞానానికి ప్రాముఖ్యమివ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. పైగా చెప్పుకున్నా కసాలాగావుంది. ఇట్టి స్థితిలో ప్రాంతీయభాషలు ప్రవేశపెట్టడానికని అతి వ్యయసాధ్యమైన ప్రయోగాలకు దిగలేకుండా వున్నాము."

"నిర్మాణ కార్యక్రమాలలో ధనవంతుల సహాయం"

హైద్రాబాదు మంత్రి ఉద్బోధ

జనగామ, మార్చి 13: నేడుదయం హైద్రాబాదు ఆహార మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డిగారు యిచ్చట ఒక ప్రసూతిశాల భవనానికి శంకుస్థాపన చేస్తూ, ఇలాంటి నిర్మాణ కార్యక్రమాలలో ధనవంతుల సహాయం నేడెంతో అవసరమన్నారు. ప్రభుత్వం ఇలాంటివి చేయించటానికి తగినంత ఆర్థిక స్తోమత కలిగి లేదన్నారు. ప్రజలనుండి ఏర్పడ్డ ప్రభుత్వం కనుక దాని సంగతంతా తెలిసుండి నిందించటం తప్పన్నారు. ...

జెకోస్లోవాకియా అధ్యక్షుడు గోట్వాల్డ్ మృతి

ప్రజలకు ప్రాగ్ రేడియో విజ్ఞప్తి

లండన్, మార్చి 14: రెండురోజులుగా న్యుమోనియాతో తీసుకుంటున్న జెకోస్లోవాకియా అధ్యక్షుడు క్లెమెంట్ గోట్వాల్డ్ ఇవాళ మరణించినట్లు ప్రాగ్ రేడియో ప్రకటించింది. గోట్వాల్డ్ వయస్సు 56 ఏండ్లు.

...

తూర్పు జర్మనీ అధ్యక్షుడు తీవ్ర అస్వస్థత

బెర్లిన్, మార్చి 14: తూర్పు జర్మనీ అధ్యక్షుడు హెర్ విలియమ్ పీక్ కొంతకాలంనుంచీ తీవ్రంగా వ్యాధితో తీసుకుంటున్నట్లు యిక్కడ వదంతులు వ్యాపించాయి.

కొన్ని నెలలుగా ఈయన బహిరంగ సమావేశాలలో కూడా పాల్గొనటం లేదు.

1949 నుంచి ఈయన విదో గుండె జబ్బుతో బాధపడుతున్నట్లు దేశంలో ఒక కింవదంతి వుంది.

జెక్ అధ్యక్షుని మృతికి కమ్యూనిస్టుల సానుభూతి

జెకోస్లోవకియా అధ్యక్షుడు క్లెమెంట్ గోట్వాల్డుగారి మరణము యెడల విచారం తెలుపుటకు రేపు 16 వ తేదీ సాయంత్రం, తిరువళ్లిక్కేణి సముద్రతీరమున మదరాసు కమ్యూనిస్టుపార్టీ యొక్క ఆధ్వర్యమున బహిరంగసభ జరుగుతుంది.

"కనకాంబరం" విషపుష్పమా?

కౌన్సిలులో ప్రశ్నలు

మదరాసు, మార్చి 14: ...

జాగర్లమూడి రిజర్వాయరుకు ఎక్కువ నీటిసప్లయి ఏర్పాటు

తక్షణమే జరగాలని ప్రభుత్వానికి గుంటూరు మున్సిపల్ ఛైర్మన్ విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 13: "గుంటూరు పట్టణానికి నీటి సప్లయి చేసే రిజర్వాయరులో రెండుకొలుకుల నీళ్లున్నవి. కనీసం ఏడుకొలుకుల నీళ్లయినా రిజర్వాయరులో వుంటేనేగాని ఈ పట్టణానికి వేసవి గండం తప్పదు. ఈనీళ్లు ఆ రిజర్వాయరుకు సప్లయి చెయ్యడానికి వీలుగా బకింగుహాం కాలవకు ఎక్కువ కేసీల నీళ్లతో జే యంత్రాలవల్ల పంటనే వెంటలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను" అని గుంటూరు ఛైర్మన్ శ్రీ ... గారు ఈ వేళ ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా వున్నది.

"గత మూడు సంవత్సరాలనుంచి వర్షాలు లేనందువల్ల జిల్లా కేంద్రము, ఆంధ్రదేశంలోని ముఖ్య పట్టణాల్లో ఒకటి అయిన గుంటూరుకు కావలసినన్ని నీళ్ళు లభించడం లేదు. మదరాసు రాష్ట్ర ప్రభుత్వం సుమారు సంవత్సరం క్రిందట ఈ పట్టణానికి నీళ్లు సప్లయి చెయ్యడానికి ఒక ప్రణాళికను ఆమోదించింది. ఇంతవరకు దానిని అనుసరించటం పూర్తి కాలేదు. ఆ ప్రణాళికకు కావలసిన యంత్రాలను ఇంకా సప్లయి చేయవలసి వున్నది.

"ప్రస్తుతం అధికారంలో వున్న పురపాలక సంఘంవారు వేసవిలో ఈ పట్టణంలోని ప్రజలకు రాగల ఆపదను ముందుగానే గమనించినా నాయకత్వాన మదరాసు ఆరోగ్యశాఖ మంత్రి వద్దకు రాయబారం వెళ్లి ఈ పట్టణానికి నీటిసప్లయి ప్రణాళికను ఆమోదించవలసిన అవసరం వివరించగా ఆయన ఒక పైలట్ ప్రణాళికను ఆమోదించారు. ఆ ప్రణాళిక ననుసరించి వచ్చే నెల 1 వ తేదీనుంచి పట్టణంలో కొంతభాగానికి పరిశుభ్రం చేయబడిన నీళ్లు సప్లయి కాగలవని భావించబడుతున్నది.

"ఈ ప్రణాళికకు కావలసిన హైలెవెల్ రిజర్వాయర్లను కోరిటపాడువద్ద నిర్మించడానికి పురపాలక సంఘంవారు రంగీకరించి తమ వంతుపని పూర్తిచేశారు. ఈలోగా కొమ్మమూరు కాలవనుంచి సంగజాగర్లమూడివద్దనున్న రిజర్వాయరులోకి నీళ్లు పెట్టించడానికి (పబ్లిక్ హెల్తుశాఖ) ప్రజారోగ్యశాఖవారు ఆమోదించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు సంగం జాగర్లమూడి రిజర్వాయరునుంచి స్టోరేజి టాంకులవరకు వాటర్ గొట్టాలు కూడా వేశారు. ఆ నెరవులోనుంచి గుంటూరులోని పల్లెనెరువు, ఎర్రచెరువు పులపర్తినున్న రిజర్వాయర్లకు శుద్ధిచేయబడిన నీళ్లు సరఫరా చేయడానికి కావలసిన యేర్పాట్లు కూడా పూర్తయినవి. ...

సప్లయి చేసిన 80 హె. పి. ఇంజను సక్రమంగా పనిచెయ్యడంలేదు. ప్రస్తుతం రిజర్వాయరులో రెండు కొలుకుల నీళ్లుకూడా లేవు. కనీసం పదుకొలుకుల నీళ్లయినా వుంటేగాని అక్కడినుంచి ఈ పట్టణానికి నీళ్లివచ్చే అవకాశం లేదు. వచ్చే నెల 30 వ తేదీవరకయినా కొమ్మమూరు కాలవ తెరచివుంచవలని ఈ పురపాలక సంఘంవారు ఇరిగేషన్ శాఖ ఇంజనీరును అనేకసార్లు అర్థించారు.

"ఈవిషయం ఆయన సానుభూతితో పరిశీలించారు. మేము కోరినట్లు ఏప్రిల్ 30 వ తేదీవరకు ఆ కాలవను తెరచివుంచడానికి వీలు లేదనీ, ఈ నెలాఖరు వరకు మాత్రం దానిని తెరచివుంచుతామనీ ఆయన చెప్పారు. ఇటీవల కృష్ణ ఆనకట్టకు నష్టం సంభవించినందున బకింగ్ హామ్ కాలువ ఎగువ భాగంలోని రెగ్యులేటర్లను పరిశీలించాలి కనుక ఈ నెలాఖరుకు కొమ్మమూరు కాలవను కట్టివేయక తప్పదని చెప్పుతున్నారు. ఆ విషయం మేము కాదనడం లేదు కాని, ఆ కాలవనుంచి రిజర్వాయరుకు పుష్కలంగా నీళ్ళు సప్లయి చేసే యంత్రాలను సప్లయి చేయించి గుంటూరు ప్రజలను ఈ వేసవి ప్రమాదం నుంచి కాపాడమని మాత్రమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

"ప్రభుత్వం ఈ విషయం గమనించి సకాలంలో చర్యలు తీసుకోనక పోయినట్లయితే ప్రజలందరు గుంటూరు పట్టణం విడిచిపెట్టి వెళ్లిపోయే ప్రమాదమేర్పడగలదని మనవి చేస్తున్నాను.

(స్వ. వి.)

నర్సాపురం తాలుకాలో దాల్వాపంట

నీటి ఎద్దడివల్ల ఎండిపోయే ప్రమాదం

పాలకొల్లు, మార్చి 13: నర్సాపురం తాలూకాలో పదివేల ఎకరాలలో వేయబడిన దాల్వాపంటకు నీళ్ళు పుష్కలంగా సప్లయి కానందున ఎండిపోతున్నదని తెలుస్తున్నది. గోదావరిలో గూడా చాలినన్ని నీళ్ళు లేనందువల్ల గోదావరినుంచి ఆ కాలువకు నీళ్ళు పెట్టినా అంత ప్రయోజనం కనిపించడం లేదు. వ్యవసాయ శాఖవారీ ...

చమురువిత్తుల ఉత్పత్తి

నిర్దిష్టచర్యలు అవసరమని కె. ఆర్. దామ్లే సూచన

న్యూఢిల్లీ, మార్చి 14: మిగతా వాణిజ్యసంబంధ విషయంలోవలెనే చమురు విత్తుల ఉత్పత్తికి కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం అవసరమని భారతీయ వ్యవసాయ పరిశోధక మండలి ఉపాధ్యక్షులును కె. ఆర్. దామ్లే కేంద్ర చమురువిత్తులసంఘ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు. చమురువిత్తుల ఉత్పత్తి పంచవర్ష ప్రణాళికలను ఉద్దేశించిన ప్రకారం హెచ్చు కావాలంటే ఈ సంఘం రాష్ట్రప్రభుత్వాలకు ఇచ్చే గ్రాంట్లను ఎక్కువ చేయాలని దామ్లే అన్నారు. దామ్లే కేంద్ర ఆహారశాఖ అదిషనల్ సెక్రటరీగూడాను.

ఘూపత్ ఇండియాకు తిరిగి రాడట

కరాచీ, మార్చి 14: సౌరాష్ట్రలోని ఘూపత్ ఇండియాకు తిరిగి వెళ్ళదలుచుకోలేదని తెలిసింది. ఇక్కడి గుజరాతిపత్రిక, 1947 నుంచీ ఆతని కార్యకలాపాల గురించి తియా...ల ధారావాహిక ప్రచురింప మొదలుపెట్టింది.

పాకిస్తాన్ రాజధాని నిర్మాణం వాయిదా

కరాచీ, మార్చి 14: పాకిస్తాన్ ఫెడరల్ రాజధానిని ఇక్కడ కట్టడం వాయిదా పడిందని ఆర్థికమంత్రి మహమ్మద్ అలీ నేడు పార్లమెంటులో, బడ్జెట్ ప్రతిపాదిస్తూ వెల్లడించారు.

కరాచీజిల్లా మేజస్ట్రేటు ఇకనుంచీ ఇక్కడి సినిమా హాలులో పొగత్రాగరాదని నిషేధించారు.

సుడాన్‌లో ఈజిప్టు లాయర్లపై నిషేధం

కైరో, మార్చి 14: దక్షిణ సుడానుకు వెళ్లబోయిన ఈజిప్టు లాయర్లపై విధించిన నిషేధం గురించి వెంటనే దర్యాప్తు జరిపించబడిందని ప్రధాని జనరల్ నగీబ్ సుడాన్ గవర్నర్ జనరల్‌ను కోరినట్లు అధికారవర్గాల ద్వారా ఈ రాత్రి తెలిసింది. ఈ లాయర్లు ఈజిప్టు లాయర్ల సంఘం తరఫున, ఇటీవల అక్కడ అరెస్టు చేయబడిన ఈజిప్టులను కూల రాజకీయ వేత్తల తరఫున వాదించడానికిగాను అక్కడికి వెళ్లదలిచారు. ఈనిషేధంవల్ల ఏర్పడిన విషమపరిస్థితిని కూడా నగీబ్ గవర్నర్ జనరల్ దృష్టికి తీసుకువచ్చారట.

ఇళ్లలో విద్యుచ్ఛక్తి వినియోగం తగ్గింపు

మదరాసు, మార్చి 14: మదరాసు రాష్ట్రంలో హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులు ... మార్చి 16 నుంచి ఏప్రిల్ 18 వరకు ...

హైద్రాబాదు ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీలో పనివారి తగ్గింపు

అసెంబ్లీలో మాజీమంత్రి బసవరాజుగారి ప్రశ్న: ప్రస్తుత కార్మిక మంత్రి సమాధానం

హైదరాబాదు, మార్చి 14: ఇటీవలనే కార్మికమంత్రి పదవినుంచి రాజీనామా యిచ్చి వచ్చిన బసవరాజు గారు ...

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపై కేసులు

బిందూగారి వివరణ

హైదరాబాదు, మార్చి 14: ...

...

సెనేట్ సభ్యులుగా శ్రీ మురారి శ్రీరాములుగారి ఎన్నిక

...

రాయలసీమ క్షామనివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన చిన్న పనులు

కేంద్రప్రభుత్వ ఋణసహాయంతో చెరువుల మరమ్మతు వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 13: రాయలసీమలో క్షామనివారణకోసం అవలంబించాల్సిన కార్యక్రమాలను సూచించడానికై శ్రీ పి సి భట్టాచార్య నాయకత్వంక్రింద ఒక కేంద్ర ఉద్యోగబృందం ఈమధ్య రాయలసీమలో పర్యటించిన సంగతి పాఠకులకు విదితమే. ఈ ఉద్యోగబృందం సూచించిన పథక కార్యక్రమాలు అన్నీ ఇప్పుడు ప్రారంభించటానికి మదరాసు రాష్ట్రవిభజన అతంగం అడ్డువస్తున్నట్లు తెలుస్తున్నది.

కొత్త తుంగభద్ర మెట్టకాలవ, గండికోట మొదలైనవి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానంతరమే ఆలోచనలోకి రావటానికి వీలు అని విదితమవుతున్నది.

పంచవర్ష ప్రణాళికలో క్షామనివారణకు కేటాయించిన మొత్తం, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడిలో కలుపుకొని మాత్రమే ఖర్చు చేయాల్సినట్టిది. అందువల్ల ప్రస్తుతం చిన్న చిన్న పనులే మదరాసు ప్రభుత్వపు ఒప్పందాలను పొందినవి. తుంగభద్ర నిర్మాణం పూర్తికావటానికి కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలిస్తుంది. ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వానికూడా అంగీకారయోగ్యమైనవి ఈ క్రిందివి మాత్రమేనని తెలుస్తోంది.

అ. కేంద్ర ప్రభుత్వం అప్పుగా ఇచ్చే ధనంతో జరిగే పనులు.

తాలూకా	నిర్మాణం పేరు	ఖర్చు అంచనా	లాభాన్ని పొందే అదనపు భూమి ఎకరాలు
1. కదిరి	ఉప్పలపాడు పెద్ద చెరువు మరమ్మతు	69 000	100
2. కళ్యాణదుర్గం	సల్లాం చెరువు మరమ్మతు	91,000	90
3. ,,	తెకెకల్లు చెరువు	78,000	100
4. పెనుగొండ	రెడ్డిపల్లి కబ్బా చెరువు మరమ్మతు	66,000	74
5. [illegible]	జోనికల్ చెరువు	8,14,000	800
6. ప్రొద్దుటూరు	గోరిదాక చెరువు మరమ్మతు	1,87 000	250
7. మార్కాపురం	కొత్తగట్టు చెరువు	1,41,000	525
8. ,,	తీగలేరు కాలవ	60,000	180
9. నంద్యాల	అంకిరెడ్డి చెరువు మరమ్మతు	1,62,000	820
10. డోన్	గారదిన్నె ఆనకట్ట మరమ్మతు	80,000	150
11. చిత్తూరు జిల్లా	కొత్తపల్లి చెరువు-కాలవ మరమ్మతు	8,566	89
12. ,,	[illegible] పెద్ద చెరువు, ఎదుళ్ళ చెరువు, కాలవ మరమ్మతు	12 979	98
13. ,,	భూమికుంట చెరువు మరమ్మతు	1276	8 5
14. ,,	తోలకుంట చెరువు మరమ్మతు	1480	7 5
15. ,,	కలికాల చిన్న చెరువు	1950	10
16. ,,	శ్రీవాడ కొసం కాలవ	8486	85 71
17. ,,	అవివరం చెరువు	9860	70
18. ,,	అగ్రహారం పెద్ద చెరువుతో సంబంధ ఆనకట్ట మరమ్మతు	1,50,000	180
19. ,,	మహాసముద్రం చెరువు	21,000	76
20. ,,	పంటూరు చెరువు	22,000	56
21. ,,	ఎదుళ్ళ చెరువు, కట్టతోమ్మ కాలవ ప్రత్యేక మరమ్మతు	55,000	838
22. ,,	అగారంపల్లె చెరువు అగారం కాలవ	6600	80 75
23. ,,	ఆనూరు పెద్దచెరువు	12,170	125
24. ,,	అగ్రహారం తుమ్మల చెరువు	27,000	116
25. ,,	[illegible] చెరువు	27 800	264
26. ,,	[illegible] చెరువు	22,300	209
27. ,,	[illegible] రాజుపల్లె చెరువు	6200	188
28. ,,	[illegible] చెరువు, [illegible] కాలవ	6900	101
29. ,,	[illegible] చెరువు, [illegible] కాలవ	46,500	115 75
30. ,,	[illegible] చెరువు	2400	28.35
31. ,,	[illegible] చెరువు	750	7 34
32. ,,	[illegible] చెరువు ([illegible])	15800	96 4
33. ,,	[illegible] చెరువు	7800	10 58
34. ,,	[illegible] చెరువు	2800	50
35. ,,	([illegible]) [illegible] కాలవ	8000	72
36. ,,	[illegible] కాలవ	6000	18 24
37. ,,	[illegible]	10 000	40 51
38. ,,	[illegible] చెరువు, [illegible] కాలవ	75,000	121 98
39. ఈ తాలూకా	ఎడపల్లి చెరువు	45,500	80
	మొత్తం	రూ. 18,47,317	4482 61 ఎకరాలు

ఆ. [illegible] కేంద్రం ఇచ్చే అప్పుతో సగ్రాంటుతో సగ చేయాలనుకున్న పనులు; మొత్తం ఖర్చులో సగం అప్పు మిగతా సగం గ్రాంటు:-

తాలూకా	నిర్మాణం పేరు	ఖర్చు అంచనా రు.	లాభాన్ని పొందే భూమి ఎకరాలు
1. ధర్మవరం	[illegible] మరమ్మతు	2,86,000	200
2 కదిరి	[illegible] చెరువు	8,80,000	800
3. రాయచోటి	కందాలమ్మ చెరువు	3,94,000	224
4. పత్తికొండ	[illegible]	1,04,000	80
5. మార్కాపురం	[illegible] చెరువు	2,91,000	340
	మొత్తం	రూ. 14,55,000	1044 ఎకరాలు

ఖర్చు అంచనాలన్నీ మద్రాసు ప్రభుత్వంవారు వేసిన లెక్కల ప్రకారం వేసినవి.

నైతిక దృక్పథం అలవరచుకోవాలి

శ్రీకాకుళం సభలో పలువురి ప్రసంగాలు

శ్రీకాకుళం, మార్చి 10: ఆంధ్ర కళాశాల విజ్ఞాన ప్రచారసభవారి ఆధ్వర్యాన ఉర్లాం గ్రామంలో యీ నెల 8వ తేదీన తాతూరు రామకృష్ణా రావుగారి అధ్యక్షతన నైతిక మహాసభ జరిగింది. అధ్యక్షులు రామకృష్ణారావు గారు ప్రసంగిస్తూ ప్రస్తుతం ప్రపంచంలో కనిపిస్తున్నంతటి అవినీతి మున్నెన్నడూ కనీ వినీ ఎరుగమన్నారు. దురాశ ప్రబలిపోయిందనీ, గాంధీజీ బోధించిన పద్ధతిలో పంచాయతీ రాజ్యం నెలకొల్పడమే నేటి సమస్యలను పరిష్కారమార్గమనీ వివరించారు.

అఖిలభారత చరఖాసంఘం మేనేజరు వరహాలు పంతులుగారు ప్రసంగిస్తూ ప్రజలు తమ బాధ్యతలను గుర్తెరిగి సక్రమంగా ప్రవర్తిస్తే నేటి సమస్యలు పరిష్కారమవుతవన్నారు. జిల్లా పత్రికా రచయితల సంఘం కార్యదర్శి జె. వి. సుబ్బారావుగారు ప్రసంగిస్తూ అవినీతిపరులను శిక్షించటంకన్నా నీతిమంతులను గౌరవించడమే ఉత్తమమార్గమన్నారు. ఈసంఘం ఆశయాలను వివరిస్తూ ఇతరులను విమర్శించడం తమ పనికాదనీ, ఆత్మప్రబోధం చేసుకొంటూ ఎవరికివారు నీతిని అలవరచుకొనేట్లు చూడడమే తమసంఘంయొక్క ఆశయమన్నారు.

వీమ్నటి 72 సంవత్సరాల వయస్సుగల రైతు బోగి దుపల్లయ్యగారు కమ్యూనిటి ప్రాజెక్టులవంటి వాటిపట్ల చూపుతున్న శ్రద్ధాశక్తులను ప్రశంసిస్తూ, జీవితంలో ఆయనెన్నడు అసత్యము పలుకనందుకుగాను అధ్యక్షులు ఆయనను ఖద్దరుశాలువ బహూకరించి సత్కరించారు. (స్వ. వి.)

చిలకనేరి గ్రామంలో కల్లుగీత : 35 మంది అరెస్టు

మదనపల్లి, మార్చి 13 : ఇక్కడికి సమీపమున వున్న చిలకనేరి సమను గ్రామములో ఈతచెట్లవనములో కల్లు తియ్యారు చేస్తుండగా పెద్దతిప్పసముద్రం పోలీసుసబ్ ఇన్స్పెక్టర్ శ్రీవెంకటస్వామిగారు తమ సిబ్బందితో కలిసి దాడిజరిపి, 35 మందిని అరెస్టు చేసి, రిమాండులో వుంచారు. ముద్దాయిలలో యిద్దరు స్త్రీలుకూడ కలరు. ముద్దాయిల వద్ద 150 గాలనుల కల్లుకూడ పోలీసులు స్వాధీనపరచుకొని మద్యపాన నిషేధ చట్టం క్రింద కేసు పెట్టారు.

పశుప్రదర్శన జరుపనున్నాహాలు

నరసన్నపేట మార్చి 10: ఈనెల 29న యిక్కడ పశుప్రదర్శన జరుప నిశ్చయించబడిందనీ, జిల్లాకలెక్టరు శ్రీ భగవాన్‌దాసుగారు ప్రారంభిస్తారనీ, రైతులంతా సహకరించాలనీ, తాలూకా పశుప్రదర్శన ప్రచారక కార్యదర్శి శ్రీ జె ఎల్. నాయుడుగారు ప్రకటిస్తున్నారు.

కెన్యా ప్రభుత్వ పక్షపాత హత్య

నైరోబీ, మార్చి 13: గతరాత్రి సెకలలో దాదాపు 32 ఆయుధపాణులు మావ్‌మావ్‌లు ఎంబూజాతి నాయకుడైన తోమసు చంపివేశారు.

ఈ రెండు కెన్యాప్రభుత్వ పక్షపాతి ఒక కటెర నిర్మాణమును తిరిగి చేసినను వుండగా చొరబడిన మావ్‌మావ్‌లు అతనిపైబడి తుపాకి పేల్చి చంపారు. అతని అంగరక్షకులిద్దరిలో ఒకనికి పొట్టలో తుపాకి గుండుదెబ్బ తగిలింది.

కెన్యాగవర్నరు విశ్వాసము

మాసాను పాతిదార్చే కృషిలో కెన్యాప్రభుత్వం జయిస్తుందని నేడు కెన్యాగవర్నరు సర్ ఎవెలిన్ బేరింగు ప్రకటించారు. (ఈ కృషి ఇంటి జేకలించక పోయినా సాగుతూనే వుంటుంది. బ్రిటిష్ పాలన సంపత్తితో కెన్యాలో శాంతి యేర్పడేవరకు అది సాగుతుంది' అని ఆయన వ్రాతి ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ గవర్నరు అన్నారు. ఈజాతి వారి రాజభక్తిని ఆయన శ్లాఘించారు.

కికుయూజాతివారి ఉరి

ఒక పోలీసుదానిని హత్య చేసిన నేరానికి గాను 11 మంది కికుయూజాతి [illegible] నైరోబీ జైలులో ఉరి తీరాలని కెన్యాప్రభుత్వం ప్రకటించింది.

కెన్యాసైనికులు పోలీసులు ఎజెక్టర్ కొండప్రాంతంపై దాడిచేసి ౧౧ మంది మావ్‌మావ్‌లను చంపారు. మరొకరిని గాయపరిచారు.

పోలీసులపై తుపాకీకాల్పులు

నైరోబీలో ఆఫ్రికన్లు నివసించే ప్రాంతంలో గతరాత్రి ఆయుధులు ఆఫ్రికనుపోలీసులపై తుపాకీలు కాల్చినం జరిగింది. కోపలాపనులకు నావు [illegible] పోలీసుస్టేషనునుంచి బయలుదేరిన కొన్ని [illegible] వారు తుపాకీకాల్పులకు గురియైనారు. గాయపడిన ఆసుపత్రిలో చేర్చారు. వారిలో ఒకడు మరణించాడు.

విజయవాడలో విజయ [illegible] విజయవాడవారి [illegible] నూతన భవనం [illegible] సంజీవయ్యగారు.

జూన్ నెలనుంచి విమాన సంస్థలన్నీ కేంద్ర అధీనం

తంతితపాలాశాఖామంత్రి జగ్జీవన్‌రావ్ వివరణ

కలకత్తా, మార్చి 15: "1953 సం॥ జూన్ 1కి వైమానికరవాణాను జాతీయం చేయడం జరుగుతుంది. ఆ నాటి నుంచి విమానాల నన్నిటిని ప్రభుత్వం వారే నడుపుతారు" అని తపాలా తంతిశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రాం నేడు ఇక్కడ ప్రకటించారు.

పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ మంత్రి ఇంకా యిలా అన్నారు:

ప్రభుత్వ వైమానిక సర్వీసులను నడపడానికి ఒక సంస్థ (కార్పొరేషను) యేర్పడుతుంది. ఈసంస్థలో 5 గురికి తగ్గకుండా 9కి మించకుండా సభ్యులువుంటారు. వీరా కన్గతిలను బట్టి ఈ సంస్థలో ప్రభుత్వంవారు సభ్యులను నియమిస్తారు.'

వైమానిక సర్వీసులు ప్రభుత్వం చేతులలోనికి వచ్చిన తర్వాత వాటిని విస్తరించడం జరుగుతుందని మంత్రి అన్నారు. అవసరమైతే రాత్రి విమానటపాను హెచ్చించడం జరుగుతుంది. టెలిఫోను సౌకర్యాలను గూడా విస్తరిస్తాము.

గ్రామపోస్టాఫీసులు

2 వేల జనాభాగల అన్ని గ్రామాల్లోను పోస్టాఫీసు ఏర్పడుతుంది. ఇదిగాక 2 వేల జనాభాగల కొన్ని గ్రామాలను కలిపి ఒకపోస్టాఫీసు ఏర్పరచడంగూడా జరుగుతుంది. పోస్టాఫీసును చేరడానికి యెవ్వరూ 3 మైళ్ళకంటె ఎక్కువ దూరం నడవక్కరలేదు. గత మూడు సంవత్సరాల్లో మనదేశంలో పోస్టాఫీసుల సంఖ్య యిబ్బడియయింది. యిప్పుడు దేశంలో 38 వేల పోస్టాఫీసులు వున్నాయి అని మంత్రి జగజీవన రామ్ అన్నారు.

విమానకంపెనీలపై ప్రభుత్వాధ్వర్యం

తంతి తపాలాశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 14: తపాలా తంతి శాఖవారు 1952-53 సం॥ములో తమ శాఖ సాగించిన కార్యకలాపాల నివేదికను పార్లమెంటుకు సమర్పించారు.

దేశాంతర్గత విమాన రవాణాలను అంతర్జాతీయ విమాన రవాణ పరిశ్రమను జాతీయంచేసే నిర్ణయము, రేడియో సర్వీసులను క్రమబద్ధం చేయడానికి తీసుకొన్న చర్యలు, సివిల్ వైమానిక యానంలో సాధించిన అభివృద్ధి ఈ నివేదికలో ప్రధానమైన విషయాలు.

విమాన రవాణాను జాతీయంచేసే నిర్ణయానికి కారణాలు వివరిస్తూ నివేదిక యీ క్రింది విషయాలు తెలుపుతున్నది. "ప్రభుత్వంవారు ద్రవ్యసహాయం చేసినా అనేక రవాణాసంస్థల కంపెనీలు స్వయంపోషకత్వము అవకాశం కనపడలేదు. డకోటా విమానాలు పాతబడిపోయినవి. కొత్తరకపు విమానాలు వాడుకలోనికి వస్తూవుండడంవల్ల ఇతర విమానాలుగూడా పోటీలో నిలవజాలకుండావున్నాయి. కొత్తరకం విమానాలు తెప్పించేశక్తి భారత వైమానిక కంపెనీలకు లేదు. ఈ ద్రవ్యాన్ని ప్రభుత్వంవారే పెట్టుబడి పెట్టాలి. ప్రభుత్వంవారు పెట్టుబడి పెట్టేటట్లయితే పరిశ్రమ నిర్వహణము, యాజమాన్యము ప్రభుత్వం చేతుల్లో వుంచడం ప్రజలకు శ్రేయస్కరము. ఈ పరిశ్రమ ప్రభుత్వంవారి క్రింద వుంటే సర్వీసులను సమన్వయం చేయడానికి, వీలుంటుంది. తద్వారా ఖర్చులు తగ్గుతాయి. ఈ కారణంవల్లే పెద్దూళ్ళు వైమానిక రవాణా సర్వీసులన్నిటిని ప్రభుత్వంవారు స్వీకరించ నిశ్చయించారు.

దేశీయరవాణాకు ఒక సంస్థను, విదేశీయ రవాణాకు మరొక సంస్థను యేర్పరిచే బిల్లును పార్లమెంటు బడ్జెటు సమావేశంలో ప్రవేశ పెట్ట ప్రభుత్వంవారు సంకల్పిస్తున్నారు. వైమానిక రవాణాను జాతీయం చేయడానికి ప్లానింగ్ కమిషనువారు పంచవర్ష ప్రణాళికలో 9 కోట్ల 50 లక్షల రు. ప్రత్యేకించారు. దీనిలోనుంచి 1కోటి 25 లక్షల రు. 1953-54 బడ్జెటులో కేటాయిస్తున్నారు.

నివేదిక సంవత్సరములో భారత ప్రభుత్వంవారు తమ రేడియో ప్రసారాలను క్రమబద్ధం చేయడానికి సమర్థమైన చర్యలు తీసుకున్నారు. ఇలా చేయకపోతే అతిముఖ్యమైన సర్వీసులకు హానికలుగుతుందని, భవిష్యత్తులో రేడియో సర్వీసులను అభివృద్ధి చేయడం అసాధ్యమవుతుందని ప్రభుత్వం వారు తలిచారు.

ప్రస్తుత సర్వీసులను రక్షించుకోవడమూ, హానికరమైన అంతర్జాతీయ జోక్యమునుండి వాటిని రక్షించడమూ, భవిష్యత్ విస్తరణకు యేర్పాట్లు చేయడము అతిముఖ్యము. వివిధ రేడియో కార్యకలాపాల జాతీయ ప్రాముఖ్యమునుగూర్చి ప్రధానసర్వీసుల సమన్వయమునుగూర్చి బాగా తెలిసివుంటేనే గాని యిది నెరవేరదు. ఇందుకు సాంకేతికజ్ఞానము అత్యవసరము. ఈ కారణంచేత ఈశాఖవారు 'వైర్ లెస్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ బ్రాంచి' అనే ఒక ప్రత్యేకశాఖను ఏర్పరిచారు. ఈశాఖ యిదివరకే అనేక సర్వీసులను ముఖ్యంగా మీడియమ్‌వేవ్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసును అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణమైనవిగా చేశారు. ఈసర్వీసులను క్రమబద్ధం చేయడానికి వీరు అనేక యితరచర్యలుగూడా తీసుకుంటున్నారు.

నివేదిక సంవత్సరంలో సివిల్ వైమానికయానం ఎలా అభివృద్ధి అయిందీ నివేదిక వివరిస్తున్నది. ఈ సంవత్సరంలో మూడు కొత్త విమాన శ్రేణులు స్థాపితమైనవి. తాయిలాండు ఇరాన్, ఈజిప్టులతో ద్విపాక్షిక వైమానిక రవాణా ఒప్పందాలు చేసుకోడమైంది.

హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్టుకంపెనీ వారు కొత్తరకపు విమానాలను నమూనా తయారుచేసి, వాటిని నిర్మించారు. వైమానిక కంపెనీలు బర్మాకు, సింహళానికి, నేపాలుకు, పాకిస్తానుకు విమానాలు నడుపుతున్నవి. 16 కంపెనీలు విమానాలు నడుపుతున్నవి.

బెంగుళూరులోని ప్రభుత్వ టెలిఫోను ఫ్యాక్టరీ సర్వతోముఖంగా అభివృద్ధి అయింది. ఈ ఫ్యాక్టరీ టెలిఫోను భాగాలను సమకూర్చడంతో పని ప్రారంభించి యిప్పుడు టెలిఫోను భాగాలను తయారుచేస్తున్నది. డయల్సును, కండెన్సర్లను మాత్రం ఫ్యాక్టరీ తయారుచేయడంలేదు. ఈ సంవత్సరాంతంలోపుగా ఈ భాగాలనుగూడా కంపెనీ తయారుచేస్తుంది.

మంత్రులకు స్వాగత పత్రాలు

సమర్పించాలని విజయవాడ పురపాలకసంఘం నిర్ణయం

విజయవాడ, మార్చి 13: విజయవాడ పురపాలకసంఘం సమావేశం యీ వేళ సాయంకాలం జరిగింది. మద్రాసు సమాచారశాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్య, గ్రామాభ్యుదయ శాఖ మంత్రి శ్రీ పట్టాభి రామా రావు, కేంద్ర కార్మికశాఖామాత్యులు శ్రీ వి. వి. గిరిగారలు ఈ పట్టణమునకు వచ్చే సందర్భంలో వారికి పౌరసన్మానము చేయడానికి కౌన్సిల్‌వారు ఆ సమావేశంలో తీర్మానించారు.

శ్రీ గిరిగారు ఈ నెల 24వ తేదీన విజయవాడ రానున్నారు. స్వ. వి.

లంకకు అక్రమ వలస

మదరాసు, మార్చి 14: నాటు పడవలద్వారా లంకకు అక్రమ వలసను ఆరికట్టేందుకుగాను కేంద్ర ప్రభుత్వపు వలసశాఖ, పోలీసుల సహాయంతో, రామేశ్వరం, సంగుమాల్ (రామేశ్వరం), ధనుష్కోడి, తిరుపైపులం, వేదలాండు, పంబన్ రైల్వే స్టేషన్, ఉచ్చిపులి, తంగచిమడం, గిడపాలపాడి, కప్పకులం ప్రాంతాల్లో అనేక దాడులు జరిపింది. ఈ దాడుల ఫలితంగా 44 మంది అక్రమ వలసదారులూ, 7 గురు దళారులు పట్టుబడ్డారు.

జులైలో ఆంధ్రరాష్ట్రం బిల్లు

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థికస్థితి సమీక్షలో ఆర్థిక కార్యదర్శి ఇల్లా వ్రాశారు: "ఈ సంవత్సరం తెలుగుజిల్లాలు, ఇతరజిల్లాలకు ఆదాయ వ్యయములు పంచి విడిగ స్టేటుమెంటు ఒకటి ఇవ్వబడింది. ఈ స్టేటుమెంటు తయారుచేయుటలో 11 జిల్లాలు శ్రీకాకుళము, విశాఖపట్నం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలను మాత్రం తెలుగుప్రాంతముగ పరిగణించబడింది. కొన్ని పద్దులలో తప్ప సంపిణీ డిపార్టుమెంటు అధికార్లు సప్లయి చేసిన వివరాల ఆధారంగానే చేయబడింది. ప్రత్యేక సాయుధ పోలీసు మీద సాలీనా ఖర్చు అవుతున్న రు 48 లక్షలను తెలుగు జిల్లాలు, ఇతరజిల్లాల మధ్య 2 : 1 దామాషాను పంచుట జరిగింది. మలబారు పోలీసు క్రింద సాలీనా ఖర్చు అవుతున్న 28 లక్షలను పూర్తిగ ఆంధ్రేతర జిల్లాలకు కేటాయించబడింది. సెటిల్‌మెంటు 'రైగ'కైరుకు సంబంధించిన ఖర్చుయూ, జమీందారీల విధికివ్వవలసిన నష్టపరిహారం ఇక్కడ తెలుగుప్రాంతములో చివరికి జమీందార్లకు చెల్లించవలసిన పరిహారములో మొత్తమును బట్టి తెలుగు జిల్లాలకు 62%, ఇతర జిల్లాలకు 38% చొప్పున కేటాయించబడింది. అజాయిషున్న, యూనియన్ ఎక్సైజ్ పన్నులనుండి వచ్చేవాటా మొత్తములను, కేంద్రకార్యాలయముల క్రింద అయ్యేఖర్చు, గ్రాంటుసామగ్రి, అచ్చు పింఛనులులాంటి సమష్టిఖర్చులను 1951 జనాభా లెక్కలప్రకారం తెలుగు జిల్లాలు, ఇతరజిల్లాల మధ్య 35%, 65% దామాషాను పంచబడింది. తెలుగు జిల్లాలు, ఇతరజిల్లాలమధ్య లోగాపున్న ఆదాయము 41.59 దామాషాను పంచుట జరిగింది. ఈ ప్రకారంగ 1952-53 తగుగు అంచనాలు ఈవిధంగ తేలితాయి:

	తెలుగు జిల్లాలు	ఇతర జిల్లాలు	మొత్తం
	లక్షలు	లక్షలు	లక్షలు
ఎ. వ్యయం	2460	4415	6875
బి. ఆదాయం	1954	4381	6335
సి. లోటు	506	34	540

పెట్టుబడివ్యయం రు 21 కోట్లలో తెలుగుజిల్లాలలో 46% లేదా రు 971 లక్షలు ఇతరజిల్లాలలో 54% లేక రు 1129 లక్షలు వ్యయమవుతుంది.

తెలుగుజిల్లాలలో ముఖ్యమైన పద్దులు వివరాలు : తుంగభద్ర ఇరిగేషన్ (ప్రాజెక్టు (రు 417 లక్షలు) తటాక పునరుద్ధరణస్కీములు (రు 45 లక్షలు) మచ్‌కుండ్ జలవిద్యుచ్ఛక్తి స్కీము (రు 216 లక్షలు) తుంగభద్ర జలవిద్యుచ్ఛక్తి స్కీము (రు 30 లక్షలు) భవనాలు (రు 41 లక్షలు-ఎక్కువ భాగం విశాఖపట్నంలోని భవనాలు) పారిశ్రామికాభివృద్ధి-ఆంధ్ర పేపరు మిల్సు, పోలీపెక్నిక్ (రు 7 లక్షలు) జమీందార్లకు పరిహారం (రు 56 లక్షలు).

ఈ సంవత్సరంలో ఇవ్వబడే అప్పులు అడ్వాన్సుల మొత్తం రు 283 లక్షలు కాగా అందులో తెలుగుజిల్లాలకు రు 159 లక్షలు ఇతరజిల్లాలకు 124 లక్షలు కేటాయించబడింది.

బడ్జెటులో ప్రతిపాదించిన కొత్తస్కీములు

1953-54 బడ్జెటులో కడప జిల్లాలో సాంఘికశాఖ బోర్డింగు హోమ్ ఏర్పాటు చేయుటకు రు 7 వేలు కేటాయించారు.

నెల్లూరులో సౌత్ సాధారణ సబ్ జడ్జిని నియమించుటకు రు. 8900 ను ఏలూరులో అడిషనల్ సబ్ జడ్జి అడిషనల్ జిల్లా మునసబు నియామకమునకు రు 15 100 లు, పార్వతీపురంలో అడిషనల్ జిల్లా మునసబు నియామకమునకు రు 5800 లు, నర్సారావు పేటలో అడిషనల్ జిల్లా మునసబ్ ను నియమించుటకు రు 8600 లు కూడ బడ్జెటులో కేటాయించారు.

కేడీ సెటిల్మెంట్ ట్రయినింగ్ కాలేజీలో వి. టి. తరగతిలో తెలుగులో బోధనా తరగతులను ఏర్పాటుచేయుటకు రు 2100 లు ప్రత్యేకించారు.

'గవర్నర్ జనరల్‌ను తొలగించాలి'

సూడాన్ రాజకీయ పక్షాల సమావేశానికి విజ్ఞప్తి

ఖార్టూమ్, మార్చి 14 : సూడాన్ రాజకీయ కమిటీ జాయింటు కమిటీని ఉమ్మడి సమావేశ పరచాలని సోషలిస్ట్ యూనియనిస్ట్ పార్టీ నేడు రాత్రి నిర్ణయించింది. గవర్నర్ జనరల్‌ సర్ రాబర్ట్ హౌ ఏఏకీతీన సూడాన్‌లోని ట్రేడిషనల్ ఉద్యోగులను ఉద్యోగభ్రష్టులను చేసినట్లు [illegible] ఆ కమిటీ సమావేశంలో [illegible] ఈ పార్టీ [illegible] తీర్మానించింది. [illegible] కమిటీకి వీరు సూచించదలచారు.

ట్యునీషియాలో ఫ్రాన్సు విధానం

భద్రతామండలికి ఆసియా ఆఫ్రికా ప్రదేశాల ఫిర్యాదు

ఐక్యరాజ్యకార్యాలయం, మార్చి 14: ట్యునీషియా మొరాకోలలో ఫ్రాన్సు అనుసరిస్తున్న అభివృద్ధి నిరోధక విధానాలను గూర్చి భద్రతా మండలికి మళ్లీ ఫిర్యాదు చేయాలని, ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ఉద్దేశిస్తున్నాయి. ఆసియా ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు క్రిందటి వారి జరిగిన సమావేశంలో, ఈప్రతిపాదనను గూర్చి తమ తమ ప్రభుత్వాలను వ్రాసి వారి అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలని నిర్ణయించారు.

ట్యునీషియా మొరాకోలలో ఫ్రాన్సు అనుసరిస్తున్న విధానాన్ని గురించి భద్రతామండలి ఎదుట మార్చి 31 తేదీలోపల ఫిర్యాదు దాఖలు చేయబడగలదని అనుకుంటున్నారు. ఫ్రెంచి ప్రభుత్వం ఉరితీయమన్న ట్యునీషియా నాయకుల్ని 13 మంది ఎలాగైనా సంరక్షించవలసిందని కోరుతూనూ, మొరాకోలో ఫ్రెంచివారు సాగిస్తున్న అరెస్టులపట్ల ఆందోళన తెలుపుతూనూ, ఆసియా ఆరబ్ రాజ్యాల ప్రతినిధులు అసెంబ్లీ అధ్యక్షునికి ఈ తీర్మానాలు వ్రాశారు.

పర్షియా జలసంధిలో బ్రిటన్ దౌర్జన్యాలు

సౌదీ అరేబియా ప్రభుత్వ ఆరోపణ

పారిస్, మార్చి 14 : పర్షియా జలసంధి ప్రాంతంలోని బ్రిటిష్ అధికారులు బురైమీ జలాశయం ప్రాంతంలో దౌర్జన్యాలుజరుపుతున్నారని సౌదీ అరేబియా ప్రభుత్వం ఇవ్వాళ ఒక ప్రకటనచేసింది. ఆ ప్రాంతంలో కొంత తనకు చెందాలనే మస్కాట్ సుల్తానుకు బ్రిటిష్‌వారు మద్దతు చేస్తున్నారట.

రెండంతస్తుల బస్సుల సమస్య

రవాణా మంత్రి వివరణ

మదరాసు, మార్చి 15 : మదరాసు కౌన్సిలులో యీవారం ప్రశ్నోత్తరాల సందర్భంలో ట్రాన్సుపోర్టు మంత్రి డాక్టర్ యు. కృష్ణరావుగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రెండంతస్తుల బస్సులను [illegible] ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదని అన్నారు. [illegible] చెప్పారు. [illegible]

లంచగొండి ఉద్యోగులకు శిక్షలు

మదరాసు, మార్చి 14 : 1952వ సంవత్సరంలో ఒక తాసిల్దారు, ఒక సిండికేట్ కండక్టర్, న్యాయవాదులకు చెందిన ఒక మునసబు, ఆర్థికశాఖకు చెందిన ఒక టెలిగ్రాఫు, వ్యవసాయశాఖకు చెందిన ఒక [illegible] ఇద్దరు ప్రొహిబిషను గార్డులు, ఇద్దరు పోలీసు జవానులు ఉద్యోగాలనుంచి [illegible] రెవెన్యూశాఖకు చెందిన ఒక అర్జంటు గుమాస్తా, ఒక రికార్డు క్లర్కు, మొత్తం 9 మంది శిక్షలకు విధింపబడినారు.

ఆసియాలో కమ్యూనిజం ప్రతిఘటన

వాషింగ్టన్, మార్చి 14: "కమ్యూనిస్టులపై సైనిక చర్య ప్రబలం చేసేందుకుగాను దూరప్రాచ్యంలోని మిత్రరాజ్యాల బలగాలను బలవర్ధనం చేయడంకుకు అమెరికా అధికారులు ఒక కొత్త దీర్ఘకాలికప్రణాళిక వున్నట్టు అధికారికంగా తెలిసింది.

దీనికి ప్రాతిపదిక ఇక ముందు కొరియాయుద్ధాన్ని విడిగా పరిగణించరాదనీ, ఆసియాలో కమ్యూనిస్టు వ్యతిరేక సంగరంలో అంతర్భాగంగా దానిని నిర్వహించాలనీ ఐసెన్‌హోవర్ చేసిన నిర్ణయమట. దీని ననుసరించి ఈ క్రింది కార్యక్రమం నిర్ణయించారట. ఇందులో కొంత అప్పుడే అమలు జరుగుతున్నది. 1. కొరియా, ఇండోచైనా, మలయాలలో కమ్యూనిస్టు ప్రతిఘటనలో పాల్గొనే వివిధశక్తుల సమన్వయం. 2 దక్షిణ కొరియాకు 20 డివిజన్ల సైన్యం ఏర్పడిదానిని రక్షించగలిగేటట్లుగా మరి 6 డివిజన్లు ఏర్పాటుచేసి, వాటికి శిక్షణ ఇవ్వడం. 3. కావలసినప్పుడు అమాంతంగా గట్టిదెబ్బ కొట్టడానికి నిలవలో వుంచేందుకు వీలుగా కొరియా యుద్ధరంగంలోని అమెరికన్ దళాలను క్రమంగా ఉపసంహరించడం 4. ఇండోచైనాలో మరి రెండు డివిజన్లు సాందర్భాలకు ఏర్పాటుచేసి, గెరిల్లా యుద్ధపద్ధతులు నేర్పటంకుకు ఫ్రెంచి యూనియన్ సేనలకు మరింతసహాయము సత్వరంచేయటం. 5 ఫార్మోజాలో జాతీయచైనా బలగాలను బలవత్తరం చేయడం.

ప్రకటన

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర పత్రిక, భారతి, పత్రికా ఏజంటులు తమ ఏజన్సీలను రద్దుచేసుకొనినందున కొత్త ఏజంటులు కావలెను.

ఊరు	జిల్లా	తేదీ	కొత్త ఏజంటుల పేరు
ఒంగోలు	(గుంటూరు)	1-3-53	శ్రీ [illegible]
ఆదోని	కర్నూలు	15-2-53 నుండి	శ్రీ [illegible]
		15-3-53	శ్రీ [illegible]

మేనేజరు, ఆంధ్రపత్రిక

నెహ్రూ-సేనానాయకే సమావేశం

కొలంబో పత్రిక ఆశాభావం

కొలంబో, మార్చి 13: సింహళ భారత ప్రధానుల సమావేశం జరిగే అవకాశమున్నదని సేనానాయకే మొదట చెప్పినప్పటికంటె యిప్పుడు ఈ యిరువురి సమావేశం జరిగే అవకాశం యెక్కువగా వున్నదని సింహళ స్వతంత్రపత్రిక 'టైమ్సు' వ్రాస్తున్నది. "ఈ రెండు దేశాలు యిరుగు పొరుగు దేశాలు, నైసర్గికంగాను ప్రజానీకంగాను రెండుదేశాలు అత్యంత సన్నిహితమైనవిగా వున్నాయి. ఉభయులు సమావేశమైనటయితే విభేదాలు తొలగడానికి అవకాశం వుంటుంది. ఇట్టి సమావేశం త్వరలో జరుగుతుందని ఆశిస్తున్నాము. ఉభయ దేశాల ప్రతినిధులమూలకంగా ఈ సంభాషణలకు ప్రాతిపదిక యేర్పడింది" అని పత్రిక వ్రాస్తున్నది.

సింహళ వలసచట్టం సవరణ

ప్రజాప్రతినిధిసభ ఆమోదం

కొలంబో, మార్చి 13: వలస చట్టానికి (ఇమ్మిగ్రేషను, ఎమిగ్రేషను చట్టము) ప్రధాని సేనానాయకే ప్రతిపాదించిన సవరణబిల్లును సింహళ ప్రజాప్రతినిధిసభవారు నేడు ఆమోదించారు. [illegible]

ఆంధ్ర కమాండలి

[illegible]

న్యాయసాధనకు శాంతిసైన్యం

విశాఖపట్టణం బహిరంగసభలో ప్రకాశంపంతులుగారి హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, మార్చి 13: ఆంధ్ర రాష్ట్ర అవతరణంలో ఆంధ్రుల హక్కులూ-న్యాయసమ్మతమైన వారి వాంఛలూ-సంతృప్తికరంగా-నెరవేరకపోతే ఆ కోర్కెలు సంపూర్ణంగా నెరవేరేవరకూ - ప్రజలు శాంతి సమరం జరపాలని నిన్న సాయంత్రమిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు హెచ్చరిక చేశారు. సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అధ్యక్షత వహించారు.

ప్రకాశం పంతులుగారు తమ ఉపన్యాసంలో "పండిత నెహ్రూ ఇప్పటికే ఆంధ్రులకు న్యాయమే చేస్తాడని నాకు నమ్మకమున్నది. అన్యాయమే జరిగితే మహాత్ముడు ప్రసాదించిన ఆయుధములు సత్యాగ్రహమూ శాంతి సమరమూ వున్నాయి" అని అన్నారు.

"ప్రస్తుతము పదివేలమంది శాంతి సైనికులు కావాలి. ధైర్యవంతులైన యువకులు దీనికి ముందంజ వేయాలి [illegible]

ఒగులుకోమనడం- మనం ఒదులుకోవడమూనా? ప్రస్తుత మద్రాసురాష్ట్రము పరమే మారాలి.

అటు నిష్పాక్షికమైన "ధార్" కమిటీ రిపోర్టువుంది. ఇటు వాంచూ నివేదిక వుంది, వాంచూ నిజమమ్మతమైన న్యాయసమ్మతమైన సూచనలు చేశారు.

ఈ నిర్ణయములుండగా శ్రీ రాజగోపాలాచారిగారి పలుకు ఎందుకు? [illegible]

అన్యాయం చేస్తే

[illegible]

ఆంధ్రులలో నూత్న చైతన్యం

రావాలి

[illegible]

రాజధాని డిల్లీలో 35 మంది అరెస్టు

ప్రజాసభలో వాయిదా తీర్మానాల నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 12: జనసంఘ ప్రభృతి సంస్థల సత్యాగ్రహం సందర్భంలో నేడు పోలీసులు నగరం వివిధభాగాలలో 35 మందిని అరెస్టు చేశారు. అయితే క్రితం వారంలో వలె నేడు ఉద్రిక్త పరిస్థితి ఏమీ లేదు. 144వ సెక్షను ఉల్లంఘించడం ఎక్కడా జరగలేదు. జిల్లా మేజస్ట్రేటు పరిస్థితి అదుపులో వుందనీ ఇవ్వాళ అరెస్టుచేసిన వారి నెవరినీ ఇదివరకు వలెవిడుదల చేయనుని చెప్పారు.

ప్రజాసభలో నేడు, స్వామి కరపాత్రజీతో సహా ముగ్గురు హిందూ మహాసభ నాయకులను అగత్యంగా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద అరెస్టు చేసిన దానినిగురించి చర్చించాలని వచ్చిన రెండు వాయిదా తీర్మానాలను డిప్యూటీ స్పీకరు త్రోసివేశారు.

హోంమంత్రి కట్జూ ఈ తీర్మానాలను ప్రతిఘటిస్తూ శాంతి భద్రతలకు విఘ్నంగానూ భంగం కలిగించకుండా నివారించేందుకే వారిని అరెస్టు చేయడమయిందని తెలిపి, డిటెన్షను చట్టం ప్రకారం జరిగే చర్యలను వివరించారు.

ముఖర్జీ ప్రభృతులపై కేసు

[illegible]

మద్రాసు మంత్రుల ప్రకటనలు

విజయవాడ ప్రజాసోషలిస్టుపార్టీ ఖండన

[illegible]

కేసరపల్లి సారాబట్టి

స్వాధీనం: ముగ్గురి అరెస్టు

[illegible]

కార్యాలయం మార్పు

[illegible]

కీ॥ శే॥ సంబూరి వీరాంజనేయులుగారు

[illegible]

రష్యా విదేశాంగ విధానం

శాంతి రక్షణేనని 'ప్రావ్దా' ఇజ్వెస్తియాల ప్రకటన

పారిస్, మార్చి 13: ప్రావ్దా, ఇజ్వెస్తియా, ఈ రెండు పత్రికలు నేడు మొదటి పేజీలో సోవియట్ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ సంపాదకీయాలు వ్రాసి, ప్రకటించాయి.

సోవియట్ రష్యా లక్ష్యం ప్రపంచంలో శాంతిని రక్షించడమే. అందుకోసం అది ప్రజాస్వామ్య వర్గాలను, శాంతి కాముకవర్గాలను బలపరుస్తుంది. దీనితో పాటు తన సైనిక శక్తిని గూడా పెంపొందించుకుంటూ వుంటుంది. సోవియట్ వ్యవహారాలలో ఇతరుల జోక్యాన్ని సహించదు అని ఈ రెండు పత్రికలు వ్రాశాయి.

ప్రావ్దా ప్రకటన

ప్రావ్దా తన సంపాదకీయంలో సోవియట్ రష్యా ప్రభుత్వం, కమ్యూనిస్టుపార్టీలు ఏ మనుకుంటున్నాయో వ్యక్తం చేసింది. యుద్ధ నేరస్థులు అనేక విధాలుగా ముమ్మర్లి రెచ్చగొడుతున్నారు. అయితే ప్రజలందరికీ రష్యా శాంతి కాముకమైన దేశమని శాంతిపట్ల అచంచల విశ్వాసం కల్గిన దేశం అని తెలుసు. ప్రపంచంలో రక్తపాతాన్ని అరికట్టడానికి, శాంతికి బలం చేకూర్చడానికి పాటుపడుతున్నది తెలుసుకుని అనుకుంటున్నట్లు [illegible]

స్టాలిన్ ను గురించి ప్రశంసలు

ఎం. ఆర్. మసానీ ప్రకటన

[illegible]

దక్షిణాఫ్రికాలో భారత వ్యతిరేకత

ఎన్నికల ప్రచారంతో తిరిగి ఉద్యమం

[illegible]

ఆంధ్రరాష్ట్రం ఎవ్వరికీ కష్టంలేకుండా ఏర్పడాలి

స్వామిసీతారాం అభిప్రాయం

[illegible]

ఉద్యోగాలకై ఆందోళన

ప. బెంగాల్ అసెంబ్లీ యెదుట ప్రదర్శనాలు

కలకత్తా, మార్చి 13: నిరుద్యోగులైన యువకులూ, యువతులు 10 వేల మందికిపైగా నేడు పెద్ద ఊరేగింపుతో అసెంబ్లీ భవనంవద్దకు వచ్చి తమకు ఉద్యోగాలు చూపాలని కోరుతూ ప్రదర్శనలు చేశారు.

అసెంబ్లీలో ఒక కమ్యూనిస్టు సభ్యుడు, ఈ ప్రదర్శన విషయం ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చాడు. బయటికి వెళ్ళి వారితో మాట్లాడాల్సిందని కోరాడు.

తన్ను కలుసుకోడానికి వస్తున్నామని వర్తకసంఘ ప్రతినిధుల సంఘంవారు నిన్న తెలిపిన తరుణం వ్రాసినట్లు సెక్రటేరియటులో రేపు తన్ను కలుసుకోవాల్సిందని తాను సమాధానం యిచ్చినట్లు డా॥ బి. సి. రాయ్ సభవారికి తెలిపారు.

ఈ నిరుద్యోగులు వెల్లింగ్టన్ స్క్వేరులో గొప్ప సభచేసి కార్యాలయాలలోను, మిల్లులలోను, ఫ్యాక్టరీలలోను మనుష్యులను తీసి వేయడం ఆపాలని ఉపన్యాసాలు చేశారు.

అసెంబ్లీలో వాకౌటు

బయటికి వెళ్ళి ప్రదర్శన చేస్తున్నవారితో మాట్లాడాల్సిందని మంత్రిని ఆజ్ఞాపించ నేను అశక్తుడను అని స్పీకర్ [illegible]

శ్రీ జగజీవనరామ్ ఉద్బోధ

[illegible]

కాశ్మీర్ ముస్లింసభ వార్షిక సమావేశం

[illegible]

జరుపుతామంటూ కొంతకాలం క్రితం పరస్పరం బెదిరింపులు హెచ్చరికలు చేసుకోటం చేసుకున్నారుగాని యిప్పుడు ఆ పరస్పర వైషమ్యాల తీవ్రత కొంత వరకు ఉపశమించింది. ముస్లిం కాన్ఫరెన్సు నాయకత్వానికి ముఖ్యంగా పెనగులాడు తున్నవారు ఇరువురు. వారు సర్దార్ ఇబ్రహీం [illegible] న్నిలు బాధ్యతలై వుంటాయనీ, తెలియవచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వ కాశ్మీరు వ్యవహార శాఖామంత్రి, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వంలో ఆయా వర్గాలకు యివ్వవలసిన ప్రాతినిధ్యం విషయమై నాయకులతో సంప్రతింపులు జరిపి వారి మధ్య రాజీ కుదిర్చినట్లు తెలుస్తున్నది.

కర్నూలు జిల్లాలో క్షామ పరిస్థితులు

ముఖ్యమంత్రికి జిల్లాప్రముఖుల రాయబారం

మద్రాసు, మార్చి 14: కె. వెంకటశెట్టిగారి అధ్వర్యాన, ఎం. సుబ్బారెడ్డి, పిడతల రంగారెడ్డి, ఎం. వెంకటసుబ్బారెడ్డి, ఎన్. వెంకటయ్య, గోపవరం వెంకటరెడ్డి, కె. శేషాచారి, దండిపల్లె వెంకటసుబ్బశాస్త్రి, బి. పి. నాగిరెడ్డి, కె. ప్రతాప్ రెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డిగారలు మద్రాసు ముఖ్యమంత్రికి 12వ తేదీన కర్నూలు జిల్లాలోని క్షామపరిస్థితులను గూర్చి ఒక విజ్ఞప్తిని సమర్పిస్తూ ఆంధ్రరాష్ట్రనిర్మాణం పేరిట తమకు చేయవలసిన మామూలు సహాయం వాయిదా పడరాదని అర్థించారు. [illegible] చెరువు (పుల్లల చెరువు) నాయనికుంట చెరువు (బొల్లుపల్లి), [illegible] రాయదు (సంజీవరావుపేట) కృష్ణారెడ్డిచెరువు (ముటుకుల) రామభద్రపల్లి గిద్దలూరు [illegible] పాలేరుపై రిజర్వాయరు, కొలుకుల చెరువు, వెంకటరెడ్డి కుంట (ఎపిపల్లి) మరమ్మతులు పనులు చేయించాలని కోరారు. మార్కాపురం కంభం కోయలకుంట్ల, బనగానిపల్లి తాలూకాల్లో క్షామనివారణ కార్యాలు చేయకపోతే మళ్లీ క్షామం రాగలదన్నారు. అవసరమైనచోట్ల చవకధర దుకాణాలు తెరవాలనీ 20 లక్షల రూ॥లైనా కరవు పనులకు ప్రత్యే[illegible]

కన్నడ రాష్ట్రం కోసం ప్రాయోపవేశం

[illegible]

ఓబుళరెడ్డి, యం. వి. ముందన్నగారు ప్రాసిక్యూషను తరఫునను హాజరైనారు.

యం. వి. దీవదయాళు పోలీసు అసిస్టెంటు కమీషనరు, ఇన్ స్పెక్టరు రామనాథయ్యర్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసరు ప్రాసిక్యూషనుకు సహాయపడ్డారు.

ఆళవందార్ హత్యా కేసు

హైకోర్టు తీర్పు వివరాలు

మదరాసు, మార్చి 14: మదరాసు హైకోర్టు సెషన్సు న్యాయంగు ఆళవందార్ కేసులో న్యా॥ ఎ. ఎస్. పి. అయ్యర్ గారు జారీచేసిన ముద్దాయిలు నిందుతులని ఏకగ్రీవముగా తొసగిన తీర్పులో ఏకీభవిస్తూ 1 వ ముద్దాయి పి. ప్రభాకరమీనన్ కు ఇండియన్ పీనలుకోడు సెక్షను 304 (1) (హత్య నేరంగా పరిగణింపబడని హాని) క్రింద 7 సంవత్సరముల కఠిన శిక్ష విధించారు.

సాక్ష్యాధారములు మరుగుపరచిన నేరమునకై అతనికి మరొక సంవత్సరం కఠినశిక్ష యివ్వబడింది. ఈ రెండు శిక్షలు ఒకేసారి అనుభవించవలసిందిగా న్యాయమూర్తి తీర్పు తెలిపారు.

2 వ ముద్దాయి దేవకికి కూడా (1) సెక్షను 114 సెక్షను (నేరంలో సహాయం చేయటం) క్రింద నిందితురాలుగా జూరీవారు తీర్పు యివ్వగా న్యాయమూర్తి వారి తీర్పుతో ఏకీభవిస్తూ దేవకికి పైసెక్షన్ క్రింద 3 యేండ్లు కఠినశిక్షను విధించారు. సాక్ష్యాధారములను మరుగుపరచిన నేరమునకై 201 క్రింద యీమెకు సయితం ఒక సంవత్సరం కఠినశిక్ష విధింపబడింది. రెండుశిక్షలూ ఒకే సమయంలో అనుభవించవలెనని [illegible]

బొబ్బిలి పంచాయతీ.

బొబ్బిలి పంచాయతీలో 1-4-1953 తేది నుండి ప్రారంభము చేయబోవు ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో పని చేయుటకు తగిన అర్హతలు కలిగి యల్. ఐ. యం. పరీక్షలో ఉత్తీర్ణులైన వారినుండి దరఖాస్తులు దిగువ సంతకముదారుచే 25-3-1953 తేది వరకు కోరబడుచున్నవి. జీతము స్కేలు రు. 30-5-150 లున్ను, కరువు బత్తెమున్ను యివ్వబడును. తెలుగు తెలిసి, అనుభవము కలిగియున్న వారికి ప్రాధాన్య మివ్వబడును.

బొబ్బిలి 11-3-53 (ప్రెసిడెంటు, పంచాయతీ బోర్డు.

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు.
మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టం జనరేషన్ సర్కిల్.

సీల్డు చేసిన కవర్లపై, "కాంచీపురం సబ్ స్టేషన్-ఆయిల్ హౌస్ కట్టుటకు" అనియూ, టెండరు పేరున్నూ, నోటు చేయబడిన టెండర్లను, సూపరింటెండింగు ఇంజనీరు (జనరేషన్) యం. ఇ. ఎస్. గారు, మద్రాసు-12, బేసిన్ బ్రిడ్జి, యం.ఇ.ఎస్. పవర్ స్టేషన్ వద్దనున్న తమ ఆఫీసునందు 27-3-1953 తేది సాయంత్రము 3 గంటలవరకు, కాంచీపురం సబ్ స్టేషన్లో ఆయిల్ హౌస్ కట్టుటకు, టెండర్లు దాఖలు చేసికొందురు.

టెండర్లు డిపార్టుమెంటువారి ఫారములో నుండవలెను. స్పెసిఫికేషనుతో నున్న సదరు టెండరు ఫారాలు ఆఫీసు పని చేయు దినములలో ఉ॥ 11 గంటల నుండి సా॥ 3 గంటలలో డ్రాయింగ్సు స్పెసిఫికేషన్ పూర్తిగా నున్న టెండరు సెట్టు ఒకటికి రు. 5/- లు అంతున సేల్సు టాక్సుతో కూడా చెల్లించి, దరఖాస్తు చేసి, సూపరింటెండింగు ఇంజనీరు (జనరేషన్) యం. ఇ. ఎస్. పవర్ స్టేషన్, బేసిన్ బ్రిడ్జి, మద్రాసు-12, వారి ఆఫీసువద్ద పొందవచ్చును.

టెండరు కోటేసు, కట్టడము పనికి సంబంధించిన పరిమాణముల బిల్లున్నూ సెట్టు ఒకటికి రు. 1/- యున్నూ సేల్సు టాక్సున్నూ చెల్లించి పొందవచ్చును.

సూపరింటెండింగు ఇంజనీరు (జనరేషన్) యం. ఇ. యస్. యేదైన టెండరు గాని, లేక అన్ని టెండర్లను గాని యెట్టి కారణములు చూపకయే నిరాకరించు అధికారము కలిగియున్నారు.

ఎ. ఆర్. నారాయణ రావు,
సూపరింటెండింగు ఇంజనీరు (జనరేషన్)
యం. ఇ. ఎస్. పవర్ స్టేషన్, బేసిన్ బ్రిడ్జి, మద్రాసు-12.

కనబడుటలేదు

నా పెద్దకుమారుడు రమణయ్య అను పిల్లవాడు తేది 12-3-53 మధ్యాహ్నం 3 గంటలకు ఇంటినుంచి ఏదియు చెప్పకుండా ఎక్కడికో తప్పి పోయినాడు. ఈ టౌనులో వెదకినను ఎక్కడను దొరకలేదు. అందు మీదట పోలీసులకు రిపోర్టు చేసియున్నాను. దిగువ తెల్పిన గుర్తులుగల ఈ పిల్లవాడు ఎవరికైనా దొరికినయెడల మాకు పట్టి యిచ్చినయెడల బహుమానం ఇచ్చుటయే గాక రు. 25/-లు బహుమానం ఇవ్వగలవాడను. దగ్గరి పోలీసు స్టేషనులో వొప్పచెప్పి మాకు తెలియపరచవలసినది. ఈ నోటీసు చదువుకొన్న ప్రతివారు మీ పిల్లవానిగా భావించుకొని చూచి కనిపించిన పట్టించి మాకు వర్తమానం పంపవలసినదిగా కోరినాను. పోలీసులుగూడా యీ విషయం శ్రద్ధ వహించవలసినది.

పిల్లవాని గుర్తులు:

వయసు 13 సంవత్సరములు. చామనఛాయ. 4 లేక 4½ అడుగుల ఎత్తు. మాటలు తెలుగు. కాలి వ్రేళ్ళు వెడల్పుగా యుండును. నల్ల గీరల చొక్కా, చెడ్డీ వేసుకొనియున్నాడు. ఇంటిపేరు అడిగిన చెప్పడు. పేరు అడిగితే 'రమణయ్య' అని, వేరొకటి అడిగితే 'సూమాలని' అని చెప్పును.

[illegible] 14-3-53.

సంవత్సరాదిపండుగ వేడుకలు

ఆంధ్ర విజ్ఞానసమితి (రాయపేట) యాజమాన్యమున రేపు 16 వ తేదీ యీ క్రింది కార్యక్రమమును పురస్కరించి ఉగాది పండుగ ఉత్సవములు జరుపబడుతుంది.

ఉదయ 9 గం. పంచాంగ శ్రవణము. అఖండం సీతారామశాస్త్రి గారు.

* * *

సాయం. 6 గం. కార్యదర్శి నివేదిక అధ్యక్షులు శ్రీ యం. వి. కృష్ణారావుగారు విద్యార్థుల సభ్యులచే నాటకం ప్రదర్శింపబడును.

* * *

యం. ఇ. టి. ఆంధ్ర విజ్ఞానసమితి యాజమాన్యమున రేపు 16 వ తేదీ సాయం 4 గం. క్రోంపేటలో విద్యాలయమునందు సమితి ప్రారంభోత్సవం జరుగుతుంది. విద్యామంత్రి డా॥ యం. వి. కృష్ణారావుగారు ప్రారంభోపన్యాసం చేస్తారు. శ్రీ వేదులపల్లి కృష్ణశాస్త్రి గారు అధ్యక్షత వహిస్తారు.

* * *

విల్లివాక్కం ఆంధ్రసంఘం యాజమాన్యమున రేపు సా. 5-30 గం. విల్లివాక్కంలోని శ్రీ కనకదుర్గ తెలుగు ఎలిమెంటరీ పాఠశాల ఆవరణయందు "విజయ" ఉగాది జరుపబడుతుంది. బ్రహ్మశ్రీ పాటూరి సుబ్బరాయశాస్త్రి గారు పంచాంగశ్రవణము చేయుదురు. సంఘసభ్యులచే పద్యపఠనము "దీపిక" లిఖిత మాసపత్రిక ఉగాది సంచిక విడుదల ఉపన్యాసములు జరుగును. శ్రీ విద్వాన్ పునుగు శంకరశాస్త్రి గారు అధ్యక్షత వహించుదురు.

* * *

ఆంధ్ర బాలానందసంఘం ఉగాది ఉత్సవము రేపు సా 5 గం. మైలాపూరు కేసరి హైస్కూలులో శ్రీ యం. రాధాకృష్ణపిళ్ల గారి అధ్యక్షతను జరుగును.

* * *

ఆంధ్ర కళాసంఘం యాజమాన్యమున రేపు సా 4-45 గం. వై. యం. సి. ఏ. ఆడిటోరియంలో ఉగాది ఉత్సవములు జరుపబడుతవి. మోపర్రు దాసు జాతీయగీతములు అధ్యక్షులు డా॥ గోవిందరాజులు సుబ్బారావుగారు ప్రసంగిస్తారు. శ్రీ ద్వివేది లింగరాజు గారు అధ్యక్షత వహిస్తారు.

* * *

తెలుగు భాషాసమితి (మద్రాసు) యాజమాన్యమున రేపు విజయ ఉగాది పండుగనాడు ఉత్సవములు త్యాగరాయనగరములోని హిందీ ప్రచారసభ ఆవరణములో జరుగును. పంచాంగశ్రవణము పురాణ పఠనము, గానము, మున్నగు కార్యక్రమం జరుగుతుంది. శ్రీ సోమశేఖరశర్మగారు సౌరమాన చంద్రమానములుగూర్చి ఉపన్యసిస్తారు.

* * *

సర్ యం. సి. టి. ముత్తయ్యచెట్టి ఉన్నతపాఠశాల తెలుగు సంఘం (పరసు వాక్కం) యొక్క వార్షికోత్సవం రేపు 16 వ తేదీ ఉ. 8 గం. పాఠశాల భవనంలో జరుగుతుంది. శ్రీ గిడుగు వెంకట సీతాపతి పంతులు గారు అధ్యక్షత అంగీకరించి యున్నారు. శ్రీ వేదం వెంకటరాయ శాస్త్రి గారు "నేటి ఆంధ్రవాఙ్మయము" అను విషయమును గూర్చి యుపన్యసింతురు.

* * *

హైకోర్టు తెలుగు ఉద్యోగులు ఉగాదిపండుగ ఉత్సవములు ఎల్లుండి మంగళవారం 17 వ తేదీ సాయంత్రం 5-30 గం. గోవిందప్పనాయుని వీధి యందలి సౌందర్యమహలులో జరుపుతారు. శ్రీ గంటి గోపాలం శ్రీమతి ఎం. హనుమాయమ్మగారు నూతన సంవత్సర ప్రాముఖ్యతనుగూర్చి ఉపన్యసిస్తారు. అనంతరం వినోద ప్రదర్శనం జరుగుతుంది.

* * *

కన్నడ అమెచూర్సువారు రేపు 16 వ తేదీ ఉగాదినాడు సాయం 5-30 గం. మైలాపూరు రసికరంజని సభా హాలులో "షాజహాన్" నాటకం కన్నడంలో ప్రదర్శిస్తారు.

ఆంధ్రభారతి యువజన మండలి యాజమాన్యమున రేపు 16 వ తేదీ సా 7 గం. ఉగాది ఉత్సవముల సందర్భమున శ్రీ కె. శివరావుగారి సమక్షమున పెరుమాళ్లు గుడి వీధియందు పై మండలి యువకులు పడవులపాట్లు అను హాస్యనాటకము, చిత్రవిచిత్రమైన ప్రదర్శనములు జరుపబడుతుంది.

* * *

మద్రాసు సోషల్ కల్చరల్ క్లబ్బు ఆవరణలో రేపు ఉగాది ఉత్సవం సందర్భంలో యీ క్రింది కార్యక్రమం జరుగుతుంది. సా 5 గం. పంచాంగశ్రవణం శ్రీ అఖండం సీతారామశాస్త్రి గారు సా 6-30 గం. శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు గారిచే హరికథా కాలక్షేపం.

మేజరు పంచాయతీలు
మరికొన్ని ఎన్నికల ఫలితాలు

ఈడుపుగల్లు (కృష్ణాజిల్లా)

ఈడుపుగల్లు పంచాయతీకి అధ్యక్షులుగా వీరమాచనేని బసవయ్యగారు, సభ్యులుగా శ్రీ యుతులు వెల్లంకి వెంకటసుబ్బారావు, చలసాని పిచ్చయ్య, సూర్యదేవర కోటేశ్వరరావు, మారుపూడి చొక్కనాధప్రకాశరావు, ఎన్. కోటయ్య, కొల్లూరు శ్రీనివాసరావు, జనాబ్ మహమ్మద్ ఖాసిం గారలు ఎన్నికయినారు.

గుడ్లవల్లేరు

బందరు, మార్చి 10: గ్రామపంచాయతీకోర్డు అధ్యక్షులుగా శ్రీ అడుసుమిల్లి వెంకటసుబ్బారావుగారు సభ్యులుగా శ్రీయుతులు అడుసుమిల్లి అశ్వద్ధనారాయణమూర్తి, ఛాపరాల రామకేశవనారాయణ, దోమకోటి రోశయ్య, పోలవరపు వెంకటరత్నం, రెంటచింతల నరసింహశాస్త్రి, విస్సుభొట్ల సుబ్రహ్మణ్యం, వల్లభనేని సీతారామబ్రహ్మం, అన్నం వెంకట నాగభూషణం గార్లు ఎన్నికైనారు.

గూడూరు (బందరు తాలూకా)

శ్రీ అనుమోలు వెంకటసుబ్బయ్య గారు అధ్యక్షులుగాను, శ్రీయుతులు ఆకునూరి పిచ్చయ్య, వెంకట్రామయ్య, వాగంటి సోమయ్య, నూర్య నారాయణ, నగసయ్య, ఇత్తిన చౌదరి వినుకొండ వెంకటరత్నంగార్లు సభ్యులుగను ఎన్నికైనారు.

వేంపల్లె

అధ్యక్షులు-ఎస్. సుబ్బిరెడ్డి. సభ్యులు-బి. ఎల్లె వెంకటరమణ, రామయ్య, రామప్ప, నాగప్ప, వి. రామప్ప, యం. కదిరప్పగార్లు.

రావు, ఈ లక్ష్మయ్య, ఈ నరసింహారావు, చిన్నం శేషయ్య, అబ్బులేఖయ్యాం, మనికొండ అంజయ్యగార్లు.

కొత్తగల్లు

అధ్యక్షుడు: సి. శివరామిరెడ్డి, మెంబర్లు: ఇ. రాఘవాచార్లు, ఎన్. వెంకట్రామప్ప, పి. వెంకటప్ప, డి. గంగులురెడ్డి, ఎం.సి. మారప్ప, జే. పాపన్న గార్లు.

రాచవేటివారిపల్లి

అధ్యక్షుడు: కె. వీరమరెడ్డి, మెంబర్లు: ఎ. వెంకటరెడ్డి, యం. వీరమరెడ్డి, డి. జగ్గయ్య, బి. మల్లయ్య, యస్. వెంకటప్ప, ఎస్. పాలేటయ్యగార్లు.

తెట్టు

అధ్యక్షుడు: కె. రామమూర్తి, మెంబర్లు: వి. చిన్న నారాయణ, ఇమామ్ సాహెబు, మహబూబు సాహెబు, వి. కొండప్ప, టి. వెంకట్రామయ్య, యం. మునెప్ప, యస్. రామయ్యగార్లు.

కన్యమడుగు

అధ్యక్షుడు: కె. ఆర్. ఎల్లారెడ్డి, సభ్యులు: బి. రామస్వామిరెడ్డి, కె. రామకృష్ణారెడ్డి, యస్. మాచిరెడ్డి, ఆర్. రెడ్డప్ప, ఆర్. వెంకటరమణారెడ్డి, యం. గంగన్నగార్లు.

మేడూరు

అధ్యక్షులు:-శ్రీ ఎలమంచి రామమోహనరావుగారు సభ్యులు:-సూర్యదేవర వెంకటకృష్ణరావు, సర్దార్ ఖాన్ కొండవీటి షేనియాల్, నాగభూషణం, అంజయ్య, రత్తయ్యగార్లు.

రేడియో

బుధవారం, మార్చి 18 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు వలె, 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 పి. ఎస్. వెంకటచలం (గాత్రం), 5-50 టి. కేశవులు: వయొలిన్, 6-10 స్థానిక ప్రకటనలు; కార్యక్రమ వివరణం, 6-15 సంగీతశిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కల్పలత: క్రోతలు కోరిన పాటలు (రి), 7-45 స్వీయకవితా: మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, 8 పెళ్లి కొడుకు నాటిక (మద్రాసునుండి రిలే) 8-30 పంచవర్షప్రణాళిక (ఆంగ్ల ప్రసంగం) 9 ఆంగ్లమున వార్తలు, 9-15 పి. యస్. వెంకటచలం (గాత్రం).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వార్తలు, 7-30 కె. శాంత వీణ, 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గీతమాలిక (రి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతం.

సా॥ 5-30 ఎస్. హనుమంతరావు, ఎ[illegible], 6 ఆంగ్లమున వా॥ స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-15 కే. వి. [illegible] (గాత్రం) 7 తిరుచ్చూరల్ నుండి పాటలు ఎస్. రాజం 7-15 తమిళమున వా॥ 7-30 ఖంద్ర సమ్మేళనం 7-45 తిరుచ్చిరలె 8 ముత్తుస్వామి దీక్షితార్ కృతులు, 8-30 పంచవర్ష ప్రణాళిక [illegible]

మద్రాసు (బి)

ఉ. 7. తెలుగున వా. 7-15 అనంత లక్ష్మి కీర్తనలు (రి) 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యం నిలయ విద్వాంసుడు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు బడి పువ్వులరాణి (నాటిక), 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె. 6-30 ఈరోడ్ విశ్వనాథ అయ్యర్: వయొలిన్ (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, రుక్మిణీ కల్యాణము (భాగవతకథ) పురాణ కాలక్షేపము, 7-30 మద్రాసు (ఎ) వలె, 7-45 విజయవాడ వలె. పెళ్లికొడుకు (నాటిక) వి. నాగరాజు, 8-30 వి. చూడామణి, 9 మద్రాసు (ఎ) వలె, 9-45 ఎమ్. గోవిందస్వామి నాయుడు, వేణువు, 10 శాస్త్రీయ సంగీతము (రి).

హైదరాబాదు


ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 జీ. ప్రెస్ప. దీక్షితర్ కృతులు, 7-45 వస్తాదు బుపర్ : ఖయాల్ పరజ్, 8 ఆంగ్లమున వా॥, 8-15 హిందీలో వా॥ 8-30 సింధూ కాఫీ బార్: భజన్, 8-45 ఎమ్, ప్రకాశ్: సితార్, ఘూర్జరీ తోడి, 8-55 వస్తాదు బాబూ [illegible] ఖయాల్ బిల్వల్.

మ॥ 12-30 ఘజల్ గీత్, 12-50 మరాఠీలో వా॥, 1 సాజ్ సంగీత్ (రి) 1-10 రామనామ సంకీర్తనం (రి) 1-20 నాదస్వరం (రి) 1-30 యమ్. యస్. రామారావు (రి) 1-40 టిక్ సూర్యకుమారి (రి) 1-50 తెలుగున వార్తలు.


సా 5-30 పిల్లల కార్యక్రమం; 6 యం. ప్రకాశ్: సితార్; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 శాస్త్రము లా దండకం; 6-30 [illegible]; 6-45 గ్రామసీమ; 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ (స్త్రీల కార్యక్రమం) 7-45 [illegible]




ఇటీవలనే జరిగిన [illegible] వార్షికోత్సవానికి మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు ఎ. లక్ష్మణస్వామి మొదలియారుగారు అధ్యక్షత వహించారు. వారికి ఇటూ అటూ కూర్చున్నవారు కళాశాల కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్‌ఖాన్, ప్రిన్సిపాలు మౌల్వీ మహమ్మద్‌గార్లు.




టర్కీ పార్లమెంటరీ ప్రతినిధులు ఈ నెల 9 వ తేదీనాడు న్యూఢిల్లీలో రాజఘాటుకు వెళ్లి గాంధీజీ పవిత్ర సమాధిపై పుష్పగుచ్ఛాలు సమర్పించివచ్చారు.



టర్కీ పార్లమెంటరీ ప్రతినిధులు ఇటీవల వంగాల్ ప్రాజెక్టు స్థలానికి చూడవెళ్లినప్పుడు అక్కడ కట్టబోయే డాము నమూనాను ఆసక్తితో చూస్తున్న దృశ్యము.




[illegible] రైల్వేల శతవార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైన ప్రదర్శనంలో పెరంబూరు కోచ్ ఫ్యాక్టరీ నమూనా.



* * *

ప్రక్కనున్న చిత్రం: రైల్వేల శతవార్షికోత్సవ ప్రదర్శనంలోని ఏనుగు పుర్రె. దీనితోపాటు అసలు ఏనుగు 1894 సెప్టెంబరు 18 వ తేదీనాడు హౌరా—నాగపూరు మార్గంలోని కారిందా అడవుల్లో బొంబాయి మెయిలును ఎదుర్కొని ఢీకొట్టి ఇంజనునూ, 7 పెట్టెలనూ పట్టాలు తప్పింపచేసింది.

* * *






[illegible] హరిజనవాడలో వాల్మీకి శ్రీరాముల[illegible] [illegible] సంస్థాపనచేయు [illegible], మదరాసు హరిజనోద్ధరణ [illegible] ఎల్. ఎస్. కులయప్పగారికి సుస్వాగతం.



మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలులో 1953–54 బడ్జెటును ప్రతిపాదిస్తూ ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులవారు



ఇటీవలం తేపల్లెలో జరిగిన పశుప్రదర్శనం నిర్వహించిన సభ్యులు. కూర్చున్నవారు: (ఎడమనుండి కుడికి) టి. రవీంద్రరావు, రావు బాలయ్య చౌదరి, డాక్టరు యస్. వి. కృష్ణారావు, డాక్టరు జి. సి. శ్రీహరినాయుడు, సభ్యాది వెంకటనరసయ్యగార్లు; నిలుచున్నవారు: పి. వెంకటేశ్వర్లు, కె. నాగరాజారావు, డాక్టరు వి. కృష్ణారెడ్డి, డాక్టరు కె. గోపాలకృష్ణమూర్తి, బుచ్చయ్యగార్లు



విజయవాడ తాలూకా ఈడుపుగల్లు పంచాయతీబోర్డు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ వీరమాచనేని బసవయ్యగారు (కాంగ్రెసు).

ఉన్నవ లక్ష్మీనారాయణగారి ప్రకటన

గుంటూరు రాజకీయబాధితుల సమావేశం అధ్యక్షులు ఉన్నవ లక్ష్మీనారాయణగారు ఇటీవల ఇలా ప్రకటించారు:—

"రాజకీయ బాధితులకు భూములిచ్చే విషయంలో పోరంబోకు బంజరుకు చెందని ఇతర భూములలో యిప్పటికి విచారణ పూర్తయిన వాటిని రాజకీయ బాధితుల కిచ్చేటందుకు చర్యలు తీసుకొనబడుతున్నవని జనవరి 21 వ తేదీన గుంటూరు రాజకీయ బాధితుల సమావేశంవారు చేసిన తీర్మానం దృష్ట్యా గుంటూరు జిల్లా కలెక్టరు తెలియచేశారు.

"పోరంబోకు బంజరుభూముల విషయంలో కూడా ఇదేవిధంగా వీలయినంత త్వరలో ఏర్పాటు చేసినట్లయితే ఆయా భూములకు సంబంధించిన అవసర వివాదాలు తప్పిపోగలవని రాజకీయ బాధితుల తరఫున జిల్లా కలెక్టరుకు నేను సూచిస్తున్నాను. పోరంబోకు బంజరుభూములలో విచారణ పూర్తయినవాటికి రాజకీయ బాధితులకు పట్టాలిచ్చినట్లయితే తగాదాలు కొట్లాటలు తప్పిపోగలవు. ఏవైనా శాశ్వతిక పరిణామాలు కొందరికి అవసరమని భావించబడితే పట్టాలిచ్చే టప్పుడే ఆ షరతులు ఏర్పాటు చేయవచ్చు. అవిధంగా పట్టాలిచ్చినందువల్ల ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమై ఆ భూములలో వ్యవసాయం త్వరగా జరిగే అవకాశమేర్పడగలదు."



మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఈ 4–వ తేదీన ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు 1953–54 బడ్జెటును ప్రతిపాదిస్తూ ప్రసంగిస్తున్న దృశ్యము.



అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరు ప్రప్రథమంగా పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తున్న దృశ్యము.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press. No. 7, Thambu Chetty Street Madras.